
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

23-7-82
150 పైసలు




"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
Glaxo
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
Glaxo
nycil
PRICKLY HEAT POWDER
నైసిల్ తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ప్రత్యేకమైన ఔషధ యుక్త
నైసిల్ చెమటకాయలను ప్రతి
స్థితిలోనూ ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను
నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే
సూక్ష్మజీవులను
నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి
గొల్పుతుంది.
ASGLN-4-203 TEL


టాప్ స్టార్ ఉన్న
కప్పు ఏది ?
చూడండి, ఇక్కడ
చిక్కని, కమ్మని టీ ఉన్నది
చూడగానే తెలుసుకుంటారు దాని గొప్పదనం
రుచిచూడగానే గ్రహిస్తారు దాని కమ్మదనం
చిక్కదనపు పరీక్ష...వేసి చూడండి...టాప్‌స్టార్ అన్నిటికన్నా మెరుగు...మరే ఇతర టీకన్నా చిక్కనిది—చిక్కదనంలో టాప్, కమ్మదనంలో టాప్.
ఎందుకంటే, ప్రత్యేకమైన భారతీయ తేయాకుల తాలూకు ఘాటైన (స్ట్రాంగ్) సమ్మేళనం నుంచి తయారైంది లిప్టన్ టాప్‌స్టార్... సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ కోరుకునే వారి కోసం!
500 గ్రా.,
250 గ్రా., 100 గ్రా.ల్లో
దొరుకుతుంది.
LIPTON
TOP STAR
FINEST EXPORT QUALITY DUST TEA
LIPTON
లిప్టన్
టాప్ స్టార్ టీ
చిక్కదనంలో టాప్, కమ్మదనంలో టాప్



ఆకర్షణీయం

ప్రముఖ హిందీ నటి హేమమాలిని రంగుల చిత్రం ముగ్ధమనోహరంగా, ఎంతో ఆకర్షణీయంగా ఉన్నది.

పి. ఎస్. మురళీకృష్ణ (నాయుడుపేట, నెల్లూరు)

కల్తీ కథ

ఈవారం కథలలో కల్తీ కథ నచ్చింది

బెహరా నాగభూషణం పట్నాయక్ (సీతానగరము)

నవ్వు వస్తుంది

ఆంధ్రసచిత్ర వారపత్రికలో 'ఢిల్లీ వెళ్ళాలి' కథలో పాపం రామారావ్‌ని తలచుకుంటుంటే నవ్వు వస్తుంది కథ చిన్నదైనా బాగుంది.

పి. నరేంద్ర, ప్రసాద్, వర్సన్, కామేష్, రావ్, నవీన్, శ్రీదేవి (ఖర్గపూర్)

అన్యాయం

"కాలం కరిచాక" సీరియల్‌లో మీనాక్షి పాత్రకు చాలా అన్యాయం కలిగిన దాకు బాధ కలిగింది.

ఎస్. అన్వర్‌హుస్సేన్ (గిరింపేట)

నచ్చింది

భీశెట్టి శారదా లక్ష్మణరావ్ గారి ప్రేమ దేవత సీరియల్ ప్రారంభంలోనే చాల బాగా వచ్చింది. ఇంకా ముందు ముందు ఇంకా బావుంటుందని ఆశిస్తాము.

వై. శివచంద్రబాబు (రాజమండ్రి)

చూపు

అలపర్తి రామకృష్ణగారి కథ 'చూపు' చాలా బాగుంది. ఎదుటివాడికి అపకారం తలపెట్టాలనే దుర్బుద్ధితో తానొకపని చేస్తే అది తనకే ముప్పుగా పరిణమిస్తుందని ఆశించలేదు రాజయ్య. ఈ కథ చదివిన తరువాత చెరపకురా చెడేవు సామెత గుర్తుకు వచ్చింది.

తనుగుల రాజేష్ (బెల్లంపల్లి)

వర్ణనా వైచిత్రి

"ప్రేమ దేవత" సీరియల్ ప్రారంభంలోనే ఎంతో బాగుంది— ముందు ముందు ఇంకెంత బాగుంటుందో? అని కంటి రెప్పలు రాబోయే సంచిక కొరకు గుటకలు వేస్తున్నాయి. వర్ణనా వైచిత్రి ప్రశంసనీయంగా ఉన్నది. "శివ—బాల"ల ప్రేమ "రాధా—కృష్ణ"ల ప్రేమను తలపించుచున్నది రచయిత్రికి, మీకు మా అందరి ధన్యవాదములు.

చామర్తి శ్రీమ (చింతలూరు)

వర్ణనాతీతం

"లోటు" కథ వర్ణనాతీతం. ప్రతి భార్యకు భర్తే ముఖ్యం కానీ డబ్బు, పిల్లలు కాదు అని రచయిత బాగా విశదపరిచారు. క్రొత్త సీరియల్ "ప్రేమ దేవత" కథ అంత సీరియస్‌గా నడవ లేదు. ఈనాటి అమ్మాయిలు అబ్బాయిల వలలో పడి వాళ్ళు చేసే మోసాలనుండి బయటపడే అమ్మాయిలు చాలా అరుదు.—'లవ్స్ లేబర్స్ లాస్ట్' కథ మంచి ఇంటరెస్టింగ్‌గా ఉంది. "ప్రొఫెసర్" సీవానికి నివాళి కథలు బాగున్నాయి.

ఎ. రాధాపతి (పాలకొల్లు)

మధురాతి మధురం

నటి హేమమాలిని ముఖచిత్రం చాలా బాగా ఉంది.

సీరియల్ 'మనసు కథ' మధురాతి మధురంగా ఉంది. రచయిత్రికి నా ధన్యవాదాలు.

చిందం భీమయ్య (గర్మకుర్తి)

సీవానికి నివాళి

హేమమాలిని ముఖచిత్రంతో వెడిన 2.7.82 నాటి వారపత్రికలోని సిరపల్లి వీణావాణి గారి 'సీవానికి నివాళి' కథ వాస్తవానికి దగ్గరగా ఉంది. కలభాషిణి వంటి అమ్మాయిలకు ఈ కథ కను విప్పులాంటిది.

ఎ. సి. పుల్లారెడ్డి (గుత్తి)

మూత్రపిండాల మార్పిడి

2.7.82 హైదరాబాదు నోట్ బుక్‌లో డా. గోపాల కిషన్, డా. రంగనాథరావుగార్ల మూత్ర పిండాల మార్పిడి చాలా గర్వించదగ్గ విషయం. ఈ విషయంలో ఒక ఆస్తిపరులే లక్ష రూపాయలు పెట్టి చేయించుకోగల్గుతారు అని అన్నారు. సామాన్యుడు ఈ మార్పిడికి అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వం 40 లక్షల సామాగ్రే కాదు 40 కోట్లయినా ఖర్చు చేయాలి అప్పుడే వారు చేసిన కృషికి గౌరవం. లేకపోతే ఆ డాక్టర్లు నిరుత్సాహ పడగలరు.

ఆర్. ఆర్.జి. (కరీంనగర్)

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవిగారి సీరియల్ మనసు కథ వూహకు అందని మలుపులతో ముగింపు ఏ విధంగా ఉంటుందో ఏమాత్రం తెలియనీయకుంది. చక్కటి పంథాలో సాగుతోంది. శరత్‌బాబు, ప్రసాద్, సుజాత ఈ ముగ్గురిలో పిచ్చి ఎవరికో పాటకునికి తెలియని విధంగా రచన సాగించిన సీతాదేవి గారు ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు సూక్ష్మంగా ఆలోచిస్తే సుజాత ఏదో మానసిక రోగంతో బాధపడుతున్నట్లుగా ఉంది. అయితే ఈ సీరియల్ ముగింపు ఎలా ఉంటుందో ఏ పాటకుడూ వూహించ లేడేమో?

వల్లభనేని హనుమయ్యచౌదరి (చేవూరు)

ఏడడుగులు

25.6.82 సంచికతో ముగిసిన విశాఖ గారి సీరియల్ ఏడడుగులు నాకెంతో నచ్చింది.

దేవకీదేవి, వేమూరి సాయిప్రసాద్ (చీరాల)

లోటు

"లోటు" కథ చాల బాగుంది. అష్ట సంపద లున్నప్పటికీ ఆడదానికి సౌభాగ్యం లేని లోటు ఎవ్వరూ భర్తీ చేయులేరు. రచనలోని విషాద ఘట్టాలు విషాదాన్ని కల్గిస్తున్నాయి.

మరువాడ సూర్యప్రకాశం (కాశీబుగ్గ)

డ్రీమ్ గరల్

డ్రీమ్ గర్ల్ హేమమాలిని ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాల ఆకర్ష ణీయంగా ఉంది.

పి. వి. రామనాథరావు, విజయశ్రీ (మధిర)

కళ్ళకి కట్టిన వాస్తవం

ప్రొఫెసర్ కథ చాలా బాగుంది. వాస్తవాన్ని కళ్ళకు కట్టినట్లుగా రచించిన రచయిత్రి ఆదూరి సావిత్రిగారికి ధన్యవాదాలు.

సి. రవీంద్రకుమార్ (విజయవాడ)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 23-7-82
దుందుభినామ సం. శ్రావణ శు. తదియ
సంపుటము 75 : సంచిక 46
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్ట్‌లో ఏడాది చందా రు. 85-80
ఆరు మాసాల చందా రు. 42-90
విడి ప్రతి వెల రు 1-50
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి రాజీ
(ఫోటో : టి. జె. నవనీతన్)

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

సకాలంలో అందని కారణంగా ఈ వారం ఉమెన్ కార్టూన్ వేయలేకపోతున్నాము. సం॥

సీరియల్

ప్రేమదేవత

భీశెట్టి శారదాలక్ష్మీరావ్

(గత సంచిక తరువాయి)

బెడ్‌మీదున్న శివను చూడ్డంతో 'బాల'కు ఒక్కసారి దుఃఖం పొంగు కొచ్చింది.

తైల సంస్కారం లేని తల, మాసిన గడ్డం, కళ్లకుబ్యాండేజీతో దీనంగా వుందతని ముఖం.

"బావా!" అంటూ గభాలున ముందుకి రాబోయి— తక్కున ఆగిపోయింది.

"ఎవరది? డాక్టరుగారా!" శివ జడ కుచ్చులున్న పెట్టెన్నుగుండెలమీదకు లాక్కుని ఆత్రుతగా అడిగాడు.

—గాజులు గలగల లాడాయ్. వచ్చింది తనకు అదివరలో సపర్యలు చేసే నర్స్ సరోజ అనుకున్నాడు శివ.

"నువ్వామ్మా సరోజా! గొంతు తడారి పోతోంది. కాస్త మంచినీళ్లు ఇవ్వమ్మా!" అర్థించాడు శివ.

బాల మంచినీళ్లు యిచ్చింది.

ఆమె చేయి అప్రయత్నంగా శివ గుండెల మీదున్న పెట్టెమీదకు జరిగింది.

"వద్దమ్మా! ఈ పెట్టెను మాత్రం పట్టుకోవద్దు. నా ప్రాణం అంతా ఇందులోనే వుంది. నా బాల నా కంట బడాలి. ఇందులో వున్న బంగారు జడ కుచ్చులు ఆమెకు కానుకగా యివ్వాలి. పచ్చని పావడాతో, జడ కుచ్చుల పూల జడతో నా బాల..."

బాలకు దుఃఖం ఆగక "శివా" అంది బావురుమంటూ.

అదిరి పడ్డాడు— శివ.

"శి... వ...! శి... వ...! ఎవరిదా గొంతు... సందేహం లేదు..." శివ కలవర పాటుతో అంటుండగానే—బాల అమాంతంగా పైకి లేచింది.

"సరోజా...! అమ్మా... సరోజా...! నా బాల వచ్చిందమ్మా...! బాలా...! ఎక్కడ? నువ్వెక్కడ...? రా బాలా...! దగ్గరకురా...! ఒక్కసారి 'శివా' అని నోరారా పిలు..." శివ రెండు చేతులు ముందుకు చాచి, వెదుకు తోంటే... శివ దగ్గరకు చేరుకోలేక, అతనితో నిజం చెప్పలేక— బాల తనలో తాను ద్రిగ్గల్లిపోయింది.

ఒక్క క్షణం కూడా అక్కడ వుండలేక చప్పున వెనుదిరిగింది.

కాని—

అలా తిరగడంలో—

కాకతాళీయంగా బాల చీరె చెంగు శివ చేతికి చిక్కింది.

బాల కెవ్వుమంది. కింద పడబోయింది. అలా జరక్కుండా చీర చెంగుతోపాటు బాలను కూడా పొదివి పట్టుకున్నాడు శివ.

జరిగిన కథ 3– మేనత్త మేనమామ బిడ్డలు శివ – బాలలు. శివ చక్కటి చిత్రకారుడు. బాల నాట్య మయూరి. ఒకరంటే మరొకరికి ఎనలేని ప్రేమ. ఆ కొండల్లో, కోనల్లో ఆడుతూ, పాడుతూ ఏ అదుపూ అడ్డూ లేకుండా సంచరిస్తుంటారు ఆ ప్రేమికులు. బాల అన్న సత్యం కొనితెచ్చిన జడకుచ్చుల్ని వదిన కనకం మంటల్లోకి విసురుతుంది. అది చూచిన శివ యిల్లువదలి పట్నంలో సుధా పబ్లిసిటీలో చేరి కష్టపడి బంగారు జడ కుచ్చులు కొంటాడు. ఇంతలో నిచ్చెనమీద నుండి జారి పడిన శివ డా. కరుణాకర్ ఆస్పత్రిలో చేరతాడు. తుఫాను భీబత్సంలో పడి మరణించిందనుకొన్న బాల డాక్టర్ కరుణాకర్ భార్యగా కన్పిస్తుంది శివకి.

"వదులు శివా! నన్ను తాకకు..." గింజా కుంది బాల.

"బాలా!"

"అవును, నేనిప్పుడు పెళ్లయిన దాన్ని. పరాధీనను. వదులు..."

నెత్తిమీద పిడుగు పడ్డట్టు అదిరి పడ్డాడు శివ. చప్పున బాల రెండు చేతులూ విడిచిపెట్టాడు. నేలమీద కొరిగిపోయాడు.

"లేదు... నేను నమ్మను. నాబాల నన్ను మోసం చేయలేదు." కంపించిపోతూ అన్నాడు శివ.

"అవును బావా! నేను చెప్పేదంతా నిజం. కావాలంటే నా మెడలో ఉరితాడులా వున్న యీ పసుపుతాడు చూడు..." పమిట చాటునున్న సూత్రాల్ని బయటకు తీసింది బాల.

శివ కళ్లకు ఏమీ కనిపించలేదు.

ఒక్కూపున బ్యాండేజీ లాగెయ్యబోయాడు "బావా!" అంటూ వారించింది బాల.

"అది తియ్యొద్దు. తీస్తే కళ్లకు ప్రమాదం."

"ఫర్వాలేదు. నువ్వే నాకు కాకుండా పోయి నప్పుడు యీ కళ్లు ఉండెందుకు?"

బావను ఆపడం బాల వశం కాలేదు.

"నీ కాళ్లు పట్టుకుంటాను. జరిగింది వింటే నువ్వు నన్ను అపార్థం చేసుకోవు. నా మాట విని ఆ బ్యాండేజీ తియ్యకు బావా! తియ్యకు!" బావురుమంటూ శివ కాళ్లమీద కొరిగిపోయింది బాల.

అప్రయత్నంగా శివ చేతులు బ్యాండేజీ మీద నుండి తప్పుకున్నాయ్.

"జరిగింది చెప్తాను. మనసు రాయి చేసుకొని విను బావా! ఆ తర్వాత నాది తప్పో, ఇలా జరిపించిన ఆ విధిది తప్పో

నువ్వే నిర్ణయించు..." అంటూ శివ చేతిని తన చేతిలోకి తీసుకొని నెమ్మదిగా మంచం మీద కూర్చో బెట్టింది బాల.

శివ మరబొమ్మలా కూర్చున్నాడు.

బాల చెప్పడం మొదలెట్టింది

*　　　*　　　*

సంధ్య చీకట్లు ముసురుకుంటున్నాయ్.

'శివ పార్వతుల' దేవాలయం అరుగుమీద బాల ఒంటరిగా — మౌనంగా కూర్చొని వుంది.

తనంటే ప్రాణం పెట్టే బావ— తన జడ కుచ్చుల కోసం పట్నం వెళ్లాడు.

ఎన్ని కష్టాలు పడుతున్నాడో...?

బావకు అసలు పట్నమే తెలీదు!

ఉద్యోగం ఎవరిస్తారు? ఎవరింట వుంటాడు? అన్నం తింటున్నాడో... లేదో? పాపిష్టిదాన్ని. జడ కుచ్చులు కోరకపోయినా బావ ఈ వూరు విడిచి, నన్ను విడిచి, వెళ్లి వుండకపోను.

"బాలమ్మా! బాధ పడకమ్మా! శివ తొందరలోనే వస్తాడు. నీకు బంగారు జడ కుచ్చులు తెస్తాడు. రేపో... మాపో తప్పక వచ్చేస్తాడు. పదమ్మా చీకటి పడుతోంది" అంటూ బయట 'ఆకాశదీపం' వెలిగిస్తూ అన్నాడు పూజారి.

బాల నెమ్మదిగా పైకి లేచింది.

*　　　*　　　*

ఒంటరిగా వస్తోన్న బాల ఎదురుగా కనిపించిన ఆకారాన్ని చూసి ఒక్కసారి ఆగిపోయింది.

బలరామ్ !

చప్పున ముఖం తిప్పుకొని నడక వేగాన్ని హెచ్చించింది.

"ఆగు బాలా ! ఎందుకలా కంగారు పడతావు ? నేనేగా... !" అంటూ ముందు కొచ్చి, బాల చేయి పట్టుకున్నాడు.

అంతే !

బలరామ్ చెంప ఛెళ్లుమంది. గిరున వక్కకి తిరిగింది. జగ్గు దారి కడ్డంగా నిలబడి వున్నాడు.

"దారి వదులుతావా ! ప్రాణం తియ్యమంటావా ?"

భద్రకాళిలా గర్జించింది బాల.

అమాంతంగా జగ్గు బాల మీదికి దూకబోయాడు.

"జగ్గా !" బలరామ్ కంఠం ఖంగుమంది. బలరామ్ కనుసైగ చేశాడు. జగ్గా ఆగిపోయాడు.

బలరామ్ చిర్నవ్వుతో బాల వేపు తిరిగాడు.

"సెహబాష్ బాలా ! చిన్న పరీక్ష పెట్టాలని దారి కాచాను. నిప్పులాంటి దానివని నిరూపించుకున్నావ్ ! వెళ్లు ... " అంటూ దారి వదిలాడు బలరామ్.

ఛీత్కారంగా ఒక్కసారి వారివేపు చూసి చక చక కదిలింది బాల.

"ఏం టి బా స్ ! అరిచేతికి చిక్కిన అవకాశాన్ని అనవసరంగా వదిలేశావ్ ?" బాల వెళ్లిన తరువాత నెమ్మదిగా అడిగాడు జగ్గు.

"కావాలనే ఆ పని చేశాను. నమ్మకంగా మెళ్లో తాళిగట్టి తీసుకుపోదాం పట్నం..." అంటూ ఓ విషపు నవ్వు నవ్వాడు బలరామ్.

అదేసమయంలో —

కోతల నుంచొస్తూన్న ఓ కోమలాంగి వారి కంట బడింది. ఆమె మెడలో నగలున్నాయ్.

దారి కాచారు ఇద్దరూ !

ఆ కోమలాంగి నోరు నొక్కి గుబురుగా వున్న చెట్ల చాటుకు లాక్కుపోయారు.

ఎదిరించిందామె !

అంతే !

నోరునొక్కి తనివితీరా అనుభవించి —



తర్వాత ఆమెను దారుణంగా చంపేశారు. శవం మూడో కంటికి కనబడకుండా చెట్ల మధ్య గొయ్యితీసి పూడ్చేశారు.

చిర్నవుతో యిద్దరూ ఆమె ఒంటిమీదున్న నగలతో బయటపడ్డారు.

బలరావ్, జగ్గూలు యిద్దరూ పాపభీతి గాని, దయాదాక్షిణ్యాలు గాని లేని పరమ కిరాతకులు. ఎన్నో హత్యలు, దోపిడీలు చేసి జైలు నుండి తప్పించుకున్న నరరూప రాక్షసులు. ఆ పల్లెలో తిష్టవేసి — ఎంత మంది అమాయకురాళ్ల మాన, ప్రాణాలను బలిగొన్నారో ఎవరికీ అంతుచిక్కలేదు.

* * *

బాలను దక్కించుకోడానికి బలరావ్ జగ్గూలు ప్లాన్ చేశారు.

ఆ ప్లాన్ ప్రకారం...

సత్యం చీపురు పుల్లలు ఏరుతున్నచోటికి వచ్చారు.

"వ్యాపార నిమిత్తం పట్నం వెళ్తున్నాం. రేపు వస్తాం. ఈ డబ్బు యింటిదగ్గర వుంచు బావా ... !" అని ఐదువేల రూపాయలు సత్యం చేతికి యిచ్చారు.

సత్యం ఆ డబ్బును బొడ్లో దాచి యాంత్రికంగా యింటి ముఖం పట్టాడు.

సరిగ్గా సగందూరం రాబోయేసరికి ఓ నిర్జన ప్రదేశంలో రెండు ముసుగు ఆకారాలు (జగ్గూ — బలరావ్‌లు) వచ్చి సత్యాన్ని కత్తితో బెదిరించి ఐదువేలు కాజేసి పరారయ్యారు. సత్యం ప్రతిఘటించినా లాభం లేకపోయింది.

* * *

ఇంటి కొచ్చిన సత్యం ఆందోళనగా కనకానికి యీ విషయం చెప్పాడు.

మహమ్మారిలా విరుచుకుపడింది కనకం.

బాల నిర్ఘాంత పోయింది.

"బలరావ్‌కి ఏం సమాధానం చెప్పాలో తెలీడంలేదు" గాబరాగా చెల్లెలితో అన్నాడు సత్యం.

ఆ రాత్రి అన్నా — చెల్లెలు యిద్దరూ అన్నం ముట్టుకోలేదు. చెరోవేపు దీనంగా, దిగులుగా కూర్చొని వుండి పోయారు.

* * *

మర్నాడు —

బలరావ్—జగ్గూలు వచ్చారు.

జరిగింది సత్యం చెప్పాడు.

బలరావ్— జగ్గూలు ఆలోచనల్లో పడ్డట్టు నటించారు. "అది వ్యాపారం డబ్బు. వెంటనే బ్యాంకుకు కట్టాలి. లేకపోతే పోలీసులు చర్య తీసికుంటారు" బలరావ్ కపట నాటకం మొదలెట్టాడు. పోలీసుల మాటెత్తడంతో గతుక్కుమన్నాడు సత్యం.

బాల అవాక్కయ్యింది.

"పోనీ, ఒకలాచేస్తే..." జగ్గూ కల్పించుకున్నాడు.

అందరూ ఆశగా అటు చూశారు.

"ఏంలేదు. బలరావ్ — బాలల పెళ్లి ఖర్చు గురించి వాడుకుంటున్నట్టు శుభలేఖలు వేయించి బ్యాంకుకి చూపిస్తే బలరావ్ మాట మీద హామీ మీద బ్యాంకు వారు చర్య తీసికోకపోవచ్చు" అన్నాడు జగ్గూ.

"ఆఁ!" సత్యం తలెత్తాడు ఆశ్చర్యంగా.

"ఇంకేం !" అని కనకం గబగబా భర్త దగ్గరకు వచ్చింది— "చూడండి మీరెలాగూ ఐదువేలు తేలేరు. గనుక ఈ గండం గట్టెక్కాలంటే యీ పెళ్లికి ఒప్పుకోక తప్పదు. ఊఁ! అనండి!" అంటూ రెట్టించింది !

సత్యం రివ్వున పైకి లేచాడు.

"నా కంఠంలో ప్రాణ ముండగా యిందుకు అంగీకరించను. బాల—శివకి పెళ్లి ఎప్పుడో నిర్ణయమైంది. ఆ డబ్బుకోసం నేను జైలుకయినా వెళ్తాను కాని బాలను నీ తమ్ముడికి మాత్రం యివ్వను"అని ఖచ్చితంగా చెప్పాడు సత్యం.

* * *

"అమ్మా ! బాలా ! నా పసుపు కుంకుమల్ని కాపాడవలసిన బాధ్యత నీ మీద వుంది. నా తమ్ముడు నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తాడు. ఈ పెళ్లికి ఒప్పుకో తల్లీ ! బిడ్డా, పాపా లేనేలేరు. కట్టుకున్న భర్త కూడా దూరమైతే నేను బ్రతకలేను. మీ అన్నయ్య జైలు కెళ్తే... ఆ పోలీసు వచ్చి నోళ్లు బ్రతకనియ్యరమ్మా ... !" అంటూ మొసలి కన్నీరు కారుస్తూ కనకం బాల దగ్గర శోకాలు పెట్టింది.

"భగవంతుడా ! ఏమిటి నాకీ పరీక్ష ?"

బాల పార్వతీ పరమేశ్వరుల ఆలయం దగ్గరకు పరుగెత్తుకొచ్చింది. ఆ దంపతుల పాదాల ముందు మోకరిల్లింది.

బావ జాడ తెలీలేదు.

అన్నయ్య !

—తల్లీ తండ్రీ తెలియక పోయినా, అన్నీ తనే అయి పెంచాడు. కష్టమన్నది గాని, కన్నీరన్నది గాని తెలియనివ్వలేదు. అలాంటి అన్నయ్య జీవితం జైలు పాలు కాబోతోంది.

తనిప్పుడేం చేయాలి ?

పెళ్లికి ఒప్పుకోవాలా ?

తెలిస్తే శివ ఏమౌతాడు ? ?

ఒప్పుకోకపోతే ?

అన్నయ్య జైలు పాలవుతాడు. వదినె ఏకాకి అవుతుంది. తనకు దిక్కెవరు ? ...

బాల ఆలోచనలు పరిపరి విధాల పరిభ్రమించాయ్ !

ఏం చేయాలి ?

ఏది దారి ?

పూజారి ఆకాశ దీపం వెలిగించి ఎప్పుడో వెళ్లిపోయాడు.

సరిగ్గా అదే సమయంలో — తుంపర్లతో ప్రారంభమైన వాన... చిలికి ... చిలికి గాలి వానగా మారింది.

బాల గర్భగుడిలోనికి పరుగెత్తింది.

ఉన్నట్టుండి ఆకాశంలో ఉరుములు, మెరుపులతో కుండపోత వర్షం ప్రారంభమైంది. పూనకం వచ్చిన మనిషిలా చెట్లు ఊగిపోయి ఒకదాని చిగుర్లు ఇంకొక దానికి తాకుతున్నాయ్.

ఆకాశం చిల్లు పడినట్టు భోరున పడ్తోంది వర్షం.

ఆకాశదీపం ఆరిపోయింది.

ప్రకృతికాంత నల్లని గొంగళి కప్పుకున్నట్టుంది వాతావరణమంతా— కటికచీకటితో. కొండలు పగులుతున్నట్టున్నాయ్ ఉరుములకు.

"అమ్మా! లోకమాతా! చిన్నప్పట్నుంచీ నిన్నే నమ్ముకున్నాను. బావ ఎక్కడున్నా కాపాడు. ఈ ఆపద సమయంలో నాకు దారి చూపించు... తల్లీ...దారి చూపించు...!"

బాల రోదన అరణ్య రోదన అయ్యింది.

ఫెళఫెళార్భాటాలతో ఉరుములు... పిడుగుల మోతతో ప్రకృతి విలయతాండవం మొదలెట్టింది.

అంతలో—

బాల కాళ్లకు ఏదో తడిగా తగిలింది.

తడిమి చూసింది.

నీరు!

వరద...!!

బాలకు ఒళ్లు జలదరించింది.


శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యంవిందే గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోము కోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని
ఎదుర్కోండి!
Colgate
DENTAL CREAM
STOPS BAD BRE
పరిపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ట్రైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి
1
2
3
చిగుళ్ళకు రక్షణ
DC.G.74 TL

అంతా జలమయం...

చెవులు చిల్లులు పడేలా... హోరున గాలి...

సరిగ్గా అదే సమయంలో—

"అమ్మా బాలా...! ఎక్కడున్నావమ్మా! ఉప్పెన వస్తుందమ్మా... ఉప్పెన..." సత్యం గొంతు లీలగా బాల చెవులకి తాకింది.

ఆకాశంలో పెద్ద మెరుపు— ఆ వెంటనే మరో పెద్ద పిడుగు...

"ఉప్పెన..." బాల కంపించి పోయింది. అన్నయ్యను పిలుద్దామనుకున్నా వీలు పడని హోరు... ప్రభంజన వేగంతో గాలి...!

అంతే!

అమాంతంగా జేగంటను పట్టుకుంది బాల.

అది పెద్ద జేగంట.

క్షణక్షణానికీ నీరు ఎక్కువై పోతోంది.

బయటపడే మార్గం లేదు.

"శివా...! నాయనా శివా...! ఉప్పెన వచ్చి ఇల్లు కూలిపోయిందిరా...! వరదలో కొట్టుకు పోతున్నానురా...! రా... రా... నాయనా! శివా...!"

—జేగంట పట్టుకొని వ్రేలాడుతోన్న బాలకు— కోటమ్మ ఆర్తనాదం హృదయ విదారకంగా విన్పించింది.

పరుగెత్తాలనుకుంది.

కాని... అంతా జలమయం.

కిందికి దిగింది— నెమ్మదిగా.

మనిషి మునిగిపోయేంత నీరు— గుడిలో కూడా ప్రవేశించింది.

ఊపిరి బిగపట్టి కళ్లు మూసి, ఒకసారి దండం పెట్టి, 'నంది'మీద కాలుమోపి... గంటమీద కెక్కింది— తాడు ఆధారంతో.

భయం...

ఆందోళన...

ఇలా ఎంత వరకూ ఉండగలదు?

చలి ఎముకలు కొరికేస్తోంది. గాలి 'ఊళ' వేస్తోంటే... చెవులు చిల్లులు పడుతున్నాయ్.

కేకలు... ఏడ్పులు...

చెట్లు పడిపోతున్నాయ్.

కనీ, వినీ ఎరుగని ఉప్పెన...

తాడి ప్రమాణంలో లేస్తోన్న కెరటాలు, ఆ కెరటాల్ని వెన్నంటి సముద్ర జ్వాలలు...

'ముక్కోటి దేవతలు పగబట్టారా?' అన్నట్టు భూనభోంతరాలు ఏకమయ్యేట్టు ఆకాశం దద్దరిల్లి పోతోంది.

ప్రేమ దేవత

ఇద్దరు రాజులు తలపడి... పోరాడుతూంటే... మధ్య నలిగి, నేల కొరిగిపోయే సైనికుల్లా... వాయుదేవునికీ, సాగరునికీ మధ్య జరుగుతూన్న సంఘర్షణలో ప్రకృతిలోని చెట్లూ, ఇళ్లూ... జంతువులూ... మనుష్యులూ చెల్లా చెదురై పోతున్నారు.

నిమిషాలు...

గంటలు...

ఉప్పెన నీరు జేగంటలను కూడా దాటేసింది. దేవతా మూర్తులు మునిగిపోయారు.

'బాల' ప్రాణం పోయేలా, కంఠం పగిలేలా అరుస్తోంది; విలపిస్తోంది. విలపించి, విలపించి అలాగే జేగంటను పట్టుకొని స్పృహ కోల్పోయింది.

* * *

బాల కళ్లు తెరిచింది.

మంచం లాంటి ఒక బల్లమీద పడుకొని వుంది. తనిప్పుడు ఎక్కడున్నట్టు? ఉప్పెన తగ్గిందా?

గాలి ఊళలు లేవు.

సముద్రపు హోరు వినిపించలేదు.

ఉప్పెన వచ్చినప్పుడు దేవాలయం జేగంటను పట్టుకొని వ్రేలాడ్డం మాత్రం గుర్తుంది. అంతే!

తను బ్రతికుందా!

భయాందోళనలతో పైకి లేవబోయింది బాల.

"లేవద్దు...అలాగే పడుకోండి!" డాక్టర్ కరుణాకర్ వస్తూ వారించాడు.

"నే నిప్పుడెక్కడున్నాను? అన్నయ్య ... వదిన..." అంటూ యింకా ఏమిటేమిటో అడగబోతోంటే మాట్లాడ వద్దన్నట్టు డాక్టర్ కరుణాకర్ సంజ్ఞ చేశాడు.

"మీరు గొప్ప అదృష్టవంతులు. దేవాలయంలో ఆ ... జేగంటే మిమ్మల్ని బ్రతికించింది. లేకపోతే..."

"ఆఁ! లేకపోతే..."

"చరిత్రలో ఎన్నడూ రాని భయంకర ఉప్పెన వచ్చింది. వేలాది మంది చనిపోయారు. ఊళ్లు నామరూపాల్లేకుండా తుడ్చిపెట్టుకు పోయాయ్..."

గతుక్కుమంది బాల.

"మరి ... అన్నయ్య ... వదిన ... నాయనమ్మ..."

"బ్రతికుంటారనే నమ్మకం లేదు." అన్నాడు బాధగా డాక్టర్ కరుణాకర్.

బాల సొమ్మసిల్లి పోయింది.

* * *

ఒకవేపు —

ఆప్తులను ఆస్తులను కోల్పోయి, చావగా మిగిలిన అభాగ్యులు అలమటిస్తోంటే—

మరోవేపు గుట్టలు గుట్టలుగా శవాలు దహనమై పోతున్నాయ్!

ఇంకోవేపు, బలరామ్, జగ్గూలు తమ ముఠాతో పెద్దమనుష్యుల్లా, సంఘసేవకులా అక్కడికి చేరారు తల్లిదండ్రులను, అన్నదమ్ములను కోల్పోయి, బ్రతికి బయటపడ్డ అందమైన అమ్మాయిలను వంచించడం మొదలెట్టారు. పట్టణంలోవున్న సేవాసదనం ద్వారా పునరావాసం కల్పిస్తామని ఒదార్చి మోసగించి—పడుపువృత్తి లాడ్జిలకు అమ్మివేయడం భారీ వ్యాపారమైంది.

డాక్టర్ కరుణాకర్‌కి ఆ విషయం చెవిన పడి ఓసారి బలరామ్ ముఠాను ఎదిరించాడు. ఫలితం లేకపోయింది.

* * *

కొన్నాళ్లకు డాక్టర్ కరుణాకర్ వైద్య సదుపాయం వల్ల పూర్తి స్వస్థత చేకూరింది బాలకు.

అమాయకమైన ముఖం...

ఆహ్లాదకరమైన లావణ్యం...

బాల అంటే ప్రత్యేకశ్రద్ధ ఏర్పడింది— డాక్టర్ కరుణాకర్‌కి.

మంచి మాటలతో ఊరట కల్గించి ధైర్యం నూరిపోసి ఆమెకు అనతి కాలంలోనే ప్రాణదానం చేశాడు.

మామూలు మనిషయ్యింది బాల.

అలాంటి దశలో—

బలరామ్ జగ్గూల కంట బడింది బాల.

ఒక్కసారే డేగను చూసిన పావురంలా కంపించిపోయింది.

బలరామ్ విషపు నవ్వు నవ్వాడు.

"పద! నా కూడా తీసుకువెళ్తాను" అన్నాడు అధికారంగా.

బాల భయ విహ్వలయ్యింది.

డాక్టర్ కరుణాకర్ వచ్చాడు. బాలను తనకు అప్పగించమన్నాడు బలరామ్. "బాల నా కాబోయే భార్య. మీ ఫీజు మీరు తీసికొని బాలను నా కప్పగించండి" అన్నాడు డాక్టర్‌తో.

"ఇప్పటికే ఎంతోమంది అమాయక స్త్రీలను సేవాసదనం పేరుతో అపహరించావని నీ మీద రిపోర్ట్సు వున్నాయ్. బాల నా పేషెంట్. నీ కప్పగించను" దృఢంగా అన్నాడు డాక్టర్ కరుణాకర్.

బలరామ్ మనుషులు అప్పగించాలనే పట్టు బట్టారు.

లోని గదిలో బాల కుమిలిపోతూ ఏడుస్తోంది. తనను పుట్టించిన భగవంతుణ్ని నిందిస్తోంది. తన నుదుటి గీసిన వక్ర గీతను తలంచుకొని విధాతను శపిస్తోంది. డాక్టర్ కరుణాకర్ గబగబా ఆమె దగ్గరకు వచ్చాడు. "నన్ను పంపకండి డాక్టర్ !" కరుణాకర్ కాళ్లమీద పడి, ప్రాధేయపడింది బాల.

నిస్సహాయురాలు ...

నిర్భాగ్యురాలు... !

ఆదుకోవాలి... !!

తప్పదు... !!!

ఎలా ... ?

మెరుపులాంటి ఆలోచన తళుక్కుమంది డాక్టర్ కరుణాకర్ మస్తిష్కంలో.

బాల దగ్గరకు వచ్చాడు.

"బాలా ! నేను చెప్పేది శ్రద్ధగా విను. బలరామ్ యిప్పటికి ఎంతోమంది అమాయక వనితల్ని వంచించాడు. ఈ పరిస్థితులలో నిన్ను వాళ్లు తీసుకువెళ్తే నీ జీవితం సర్వనాశనం కాక తప్పదు. అందుకోసం నీకు జీవితం యివ్వాలని ఓ దృఢ నిర్ణయం తీసికున్నాను. వెంటనే నీ మెడలో తాళి గట్టి నిన్ను నా దానిగా చేసుకుంటేతప్ప బలరామ్ మనుష్యులు వదిలిపెట్టేట్టు లేరు. ఆలోచించడానికి వ్యవధి లేదు. వెంటనే నీ నిర్ణయం కావాలి ! చెప్పు" అన్నాడు డాక్టర్ కరుణాకర్.

బాల కళ్లచుట్టూ శివపార్వతులు గిర్రుమన్నారు.

వెనుక నాగుపాములు తరుముకొస్తున్నాయ్ !

ముందుకు పరుగెత్తి తప్పించుకుందామంటే...పెద్ద అగాధం...

ఏలా ? ఏం చేయడం ?

శివ ఏమయ్యాడు ...?

తన కెందుకీ పరీక్షలు... ?

బయట బలరామ్ బయటకు రమ్మని గోలపెట్టడం బాల చెవులకు సోకింది.

డాక్టర్ కరుణాకర్ ముఖంలోకి ఒక్కసారి చూసింది.

మనసులో ముక్కోటి దేవతల్ని ప్రార్థించుకుంది.

అంతే !

మెడలు వంచింది...

డాక్టర్ తాళి కట్టేశాడు.

* * *

"ఈ బాలాత్రిపుర సుందరి నా భార్య. తాళికట్టి, సాంప్రదాయ బద్ధంగా నా యిల్లాలిని చేసుకున్నాను" అన్నాడు ధైర్యంగా బాలను తన సరసను నిలబెట్టుకొని డాక్టర్ కరుణాకర్.

బలరామ్– జగ్గూల ముఖాలు వివర్ణమయ్యాయ్.

వెంటనే డాక్టర్ మీదికి తిరగబడబోయేంతలో "ఆగండి" అన్న పోలీసుల గద్దింపుతో ఒక్కసారి బలరామ్–జగ్గూలు ఆగిపోయారు– కళ్లెం వేసినట్టు.

పోలీసు ఇనస్పెక్టర్– తన పరివారంతో వచ్చి– బలరామ్– జగ్గూలు పారిపోకుండా అరెస్ట్ చేశారు.

"డాక్టరుగారూ! వీళ్ళు జైలు నుండి తప్పించుకున్న మాజీ నేరస్థులు. అందమైన ఆడపిల్ల కంట బడితే వాళ్ల జీవితం నాశనం చేయడం– ఒప్పుకోకపోతే హత్య చేయడం వీళ్ల వృత్తి. మీ రిపోర్ట్ వల్ల ఎంత కాలంగానో, గాలిస్తున్న యీ దుర్మార్గులు దొరికారు. చాలా థేంక్స్" అంటూ పోలీసు ఇనస్పెక్టర్ కరుణాకర్‌కి కృతజ్ఞతలు చెప్పారు.

ఆ తర్వాత–

బలరామ్– జగ్గూ– అతని ముఠాను పోలీసులు జీపెక్కించి– తీసుకుపోయారు.

* * *

భారతీదేవి బంగళా–

వరంధామయ్య–భారతీదేవి ఎదురెదురుగ్గా కూర్చొని వున్నారు.

పక్కనే సుధ వుంది.

"చూడమ్మా! నా కున్నది ఒక్కగానొక్క కూతురు. సుధ మీ యింటి కోడలు కావాలన్నదే నా కోరిక. అదీగాక, సుధ– కరుణాకర్‌లు ఒకరి కొకరు యిష్టపడుతున్నారు కూడా" అన్నాడు వరంధామయ్య.

భారతీదేవి నవ్వింది.

"మీ మాట కాదన్నానా అన్నయ్యగారూ! కరుణాకర్ దివిసీమ వెళ్లి రెండు నెలలు దాటింది. వచ్చిన వెంటనే అబ్బాయితో ఒక మాట చెప్పి, తాంబూలాలు పుచ్చుకుందాం" అంది భారతీదేవి.

మాట యిచ్చి పుచ్చుకోవడం పూర్తయింది.


వరంధామయ్య సంతృప్తిగా లేచి– కూతురితో కారెక్కాడు.

* * *

ఒంటరిగా కూర్చొని–

రామాయణం పారాయణం

ఓటూంఫ్ థాంక్స్ అంటే ఓట్లేసినందుకు థాంక్స్ చెప్పమని కాదండీ. సభకు వందన సమర్పణ చెయ్యాలి..



చేస్తున్న తల్లి దగ్గరకు వచ్చాడు కరుణాకర్.

"అమ్మా!" అని నెమ్మదిగా పిలిచాడు.

భారతీదేవి తిరిగి చూసింది ఆనందంతో ఆమె కళ్లు విప్పారాయి.

"వచ్చావా బాబూ! నువ్వు రాత్రీ, పగలూ దివిసీమలో తుఫాను బాధితులకు చేసిన సేవ గురించి- పత్రికలు ఎంతో ప్రశంసించి రాశాయి. నీలాంటి కొడుకును కన్నందుకు యీ తల్లి జన్మ ధన్యమైంది బాబూ! జగదభిరాముని గన్న కౌసల్యనేమోననిపిస్తోంది" అంటూ ఆనందబాష్పాలు రాల్చింది భారతీదేవి.

కరుణాకర్ తల్లి పాదాలకు నమస్కరించి "ఇదంతా నీ చలవేనమ్మా!" అన్నాడు. కొడుకును లేవనెత్తి దగ్గరకు తీసుకొంది భారతీదేవి.

"అమ్మా! నీతో ఒక ముఖ్య విషయం చెప్పాలనుకుంటున్నాను,"

ఆశ్చర్యంగా చూసింది- తల్లి.

"అవునమ్మా! ఆపదలో వున్న ఒక అమ్మాయికి ఆశ్రయమిచ్చాను. అనుకోని

ప్రేమదేవత

పరిస్థితిలో ఆ అమ్మాయికి తాళికట్టక తప్పలేదు..."

అవాక్కయింది భారతీదేవి.

"జరిగింది వింటే- నీ కొడుకు చేసింది తప్పు కాదని, నీ నిండు మనస్సుతో తప్ప కుండా ఆశీర్వదిస్తావు" అని బాలను తను కాపాడటం- ఆ తర్వాత- బలరామ్ బారి పడకుండా తాళి కట్టడం అంతా వివరించాడు.

జవాబు చెప్పలేక పోయింది- తల్లి.

"ఆ అమ్మాయి ఎక్కడ?" ఆత్రతగా అడిగింది- భారతీదేవి.

అంత వరకూ తన గదిలో వుండిన బాల దగ్గరకు తల్లిని తీసుకొచ్చాడు- కరుణాకర్.

బాలను తేరిపార చూసింది- భారతీదేవి.

లక్ష్మీకళతో వున్న బాలను చూసి, 'అబ్బాయికి తగిన జోడి' అనుకుంది మనసులో.

మరి- సుధ !?.

ఏం సమాధానం చెప్పాలి?

తల్లిని బాలకు పరిచయం చేశాడు- కరుణాకర్ బాల భారతీదేవి పాదాలకు నమస్కరించింది.

"దీర్ఘసుమంగళిగా చిరకాలం వర్ధిల్లు తల్లీ!" అని ఆశీర్వదించి-"నీపేరేమిటమ్మా" అని అడిగింది.

"బాలా త్రిపుర సుందరి!" నెమ్మదిగా జవాబిచ్చింది- బాల.

"అందమైన పేరు!" మనసులో అనుకుంది- భారతీదేవి

"జరిగిందంతా బాబు చెప్పాడు. నా కన్న బిడ్డలా నిన్ను చూసుకుంటాను. నీకిక ఏలాంటి దిగులూ, భయం అక్కర్లేదు. ఆయినవారు లేరని బాధ పడకమ్మా!" అంటూ బాలను హృదయానికి హత్తుకుంది భారతీదేవి.

ఆమె హృదయంలో తల దాచుకొని బావురుమంది బాల.

(ఇంకా వుంది)

ఘాటాక్షుని డైరీ

బొద్దింక డాలర్ !

హవాయి మన దేశం నుంచి బొద్దింకలను విప రీతంగా ఎగబడి కొంటోందట. ఒక్కో బొద్దిం కకూ ఒక్కో రూపాయిధర యిస్తున్నారట. ఈ బొద్దింకలమీద బంగారం కవరింగ్ వేసి, ఆడవారి మెడలోని గొలుసులకుడాలర్లుగా అమ్ముతున్నారట. ఈ బొద్దింక డాలర్లకు హవాయేగాక, యావత్ అమెరికాలోని ఆడవారు గంగ వెర్రులెత్తిపోతున్నారట. బంగారు మలామా చేయించిన బొద్దింకలను మెడలో వేసుకు తిరగడం చాలా గర్వంగా, గర్వ కారణంగా తలుస్తున్నారట అమెరికా ఆడవారు. వెర్రి వేయి విధాలానాడు—శతకోటి విధాలీనాడు.

పొట్టలో జుట్టు !

పాండిచ్చేరి ప్రభుత్వ ఆసుపత్రిలో వో తొమ్మిదేళ్ల అమ్మాయికి ఆపరేషను చేసి, ఆమె పొట్టలో నుంచి మూడు వందలగ్రాముల వెంట్రుకలు తీశారట. ఆ పిల్ల ఎప్పుడూ విరేచనాల కంప్లెయింటుతో బాధ పడ్తూ వుండేదట. 'తల దువ్వాక, ఆ జుట్టు మింగేస్తుంది మా పాప'అందటా పాప తల్లి ఆనంద పారవశ్యంతో. . . .

అత్తపోరు భ[illegible]నేక ఆత్మహత్య !

మేక్డొనాల్డ్ చవుచ్ఛేరీ అనే వూరికి చెందిన సామియణ్ణన అనె [illegible] భార్య 25 ఏళ్ల అమ్మణిని ఆమె అత్తగారు అహర్నిశలూ, సూరుకు తాగుతూండేదట. మొగుడు ఎప్పుడు చూసినా, వ్యాపారంతో వూరూరు తిరుగుతునే వుండేవాడట. దీనితో ఆ అమ్మణికి జీవితం మీద విరక్తి పుట్టి 5 ఏళ్ళ కొడుకు పెరియసామిని , 2 ఏళ్ళ కొడుకు పళనియప్పన్‌ను తీసుకుని గుడికి వెళ్లివస్తానని చెప్పి వెళ్ళి, వో నూతిలో వాళ్లను పడేసి, తానూ దూకి ఆత్మహత్య చేసుకున్నదట.

అంతుచిక్కని రహస్యం !

విజ్ఞానజ్ఞాన మింతభివృద్ధయినా కొన్ని విషయాలు విజ్ఞానాన్నీ ఆశ్చర్యపరచేవి వుంటూంటాయి. పక్షులు నేల మీదవున్నప్పుడు పాడవట (పాడే పక్షులు). ఎగురుతూన్నప్పుడు గానీ, లేక చెట్టు కొమ్మ మీదున్నపుడు గానీ పాడతాయట. ఈ పక్షులు నేలమీదున్నపుడు ఎందుకు పాడవో విజ్ఞానజ్ఞాన జ్ఞానాని క్కూడా అంతుచిక్కలేదట. అంతులేకాదు— అంతుచిక్కలేదు.

దారి దోపిడి చేస్తున్న అందమైన అమ్మాయిలు !

బెంగుళూరు నుంచి సేలం వెళ్లే దారిలో తొప్పూరు అనేవూరు వద్ద రోడ్డు కొండ మార్గం గుండా పోతుంది. ఆ దారిలో అర్ధరాత్రి వేళ వో ముగ్గురు సుందరీమణులు రోడ్డు వారగా నిలబడి, లారీల నాపి, సరసశృంగార కేళికి రారా నవమన్మధా అని పిలిచి, బాటకు తీసుకుపోయి, అక్కడ తమ బలగంతో చావ కొట్టించి, చెవులు మూసి, జేబులూ, ఆభరణాలు వొలుచుకు పంపిస్తున్నారట.ఇంతకూ ఆ అమ్మాయీ మణులకు పద్దెనిమిదేళ్ళట. వీరు తమ కర్తవ్యంలో కాస్త ఎక్కువ చురుగ్గా వుండడంతో పోలీసులు పట్టేశారట.

బ్యాంకు దోపిడి!

క్రిష్ణానగరుకు 50 కిలోమీటర్ల దూరంలో వున్న కల్యాణి అనే వూరులోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద జూన్ 19వ తేదీన కొంతమంది దుండగులు రైఫిళ్ళతోనూ, పిస్టళ్ళతోనూ విరుచుకుపడి తొంభైనాలుగు వేల మూడొందుల డెబ్భయ్యేడు రూపాయ లెత్తుకుపోయారట.

ప్రాణంతీసిన దొంగతనం !


తిరుచ్చిలో 3? ఏళ్ళ జయరాజు మొన్న మే ఫదో తేదీన తంగిలియానందపురంలోని వో ఇంటిలో అర్ధరాత్రి దొంగతనానికి దొంగతనంగా జొరబడి, దురదృష్టవశాత్తూ దొరికిపోయాడట. దాంతో ఆ యింటివారు, పక్కింటి వారూ, చూపరులూ, వుత్సాహవంతులూ అంతా చేరి అతన్ని చితక పొడిచి, అంతతో వారి వుత్సాహావేశాలుతగ్గక వేడివేడి నీళ్లు తెచ్చి తల మీద గుమ్మరించారట. దాంతో ఆ జయరాజు చచ్చూరుకున్నాడట. పాపం !!

భార్య ప్రసవాన్ని చూసిన బ్రిటిష్ యువరాజు !

బ్రిటను యువరాజు చార్లెస్ భార్య లేడీ డయానా జూన్ 22 వ తేదీన మగ బిడ్డను కన్నదట. ప్రిన్స్ చార్లెస్ ఆమె సుఖ ప్రసవ మయ్యే వరకూ ఆమె పక్కనే వున్నారట. ఈ ప్రసవానికి హాజరవడాని కాయన కొన్ని క్లాసులు కూడా హాజరయి ప్రసూతిని గురించి తెలుసుకున్నారట. రాయల్ ఫ్యామిలీలో తన భార్య ప్రసవాన్ని చూసిన మొట్ట మొదటి వ్యక్తి యీాయనేనని బకింగ్ హామ్ ప్యాలెస్ ప్రకటించిందట—సొడబ్బెం.

బాలసుబ్రహ్మణ్యం—పల్లవి— చరణ్‌ల పాట !

నేపధ్య గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పది సంవత్సరాల కొడుకు చరన్, పదకొండేళ్ళ కూతురు పల్లవీ కూడా ఆయనతో కలిసి, డార్లింగ్ డార్లింగ్ అనే తమిళ సినిమా కొరకు వో పాట పాడారట. ఈ సినిమా నిర్మాత, దర్శకుడు, కధకుడు, వచనకర్త, కధానాయకుడు భాగ్యరాజా అట. ఈయన తమిళ సినిమా ప్రపంచంలో యీనాడు ప్రప్రధముడు.



నేటికథ రేపటిముగింపు

'పరిగిత్'



హాల్లో గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. నా ఆలోచనలకుఅంతరాయం ఏర్పడింది.

అదే సమయంలో—

బేబి నిద్రలో "మమ్మీ!" అంటూ పలవరించింది.

బాబు ఎంతో దిగులుగా ముఖం పెట్టి, "డాడీ, మమ్మీ ఇంకా రాలేదే?" అని ప్రశ్నించాడు.

నా కళ్లలో అప్రయత్నంగా నీళ్ళు తిరిగాయి. "వస్తుంది బాబూ! మమ్మీ ఫ్రెండుకు ఇంకా జ్వరం తగ్గలేదేమో, జ్వరం తగ్గాక వస్తుంది. మరి రాత్రిపూట పిల్లలు ఎక్కువసేపు మేలుకోకూడదని మమ్మీ చెప్పలే! ఇక నువ్వు నిద్ర పోవాలి.' పసివాడికి ఆ పరిస్థితిలో అంతకంటే చెప్పలేక చిన్నగా బుజ్జగించాను.

"సరే, నేను నిద్రపోతా డాడీ! తెల్లవారి లేచి మమ్మీకి 'గుడ్ మార్నింగ్' చెప్తాను. గుడ్ నైట్ డాడీ!" బాబు బుద్ధిగా పడుకున్నాడు.

"గుడ్ నైట్ మై సన్!" పిల్లాడి నుదుటిమీద గాఢంగా ముద్దు పెట్టుకుని అలాగే ఈజీ—ఛేర్‌లో నేనూ వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాను. నా బుర్రలో మళ్లీ ఆలోచనలు స్థావరం యేర్పరచుకున్నాయి.

లక్ష్మి నాకు అన్ని విధాల అనుకూలవతియైన నా యింటి యిల్లాలు. ఆరేండ్ల మా సంసార జీవితంలో నేను ఆమె కారణంగా ఏ రోజూ కష్టంగా ఫీలవలేదు. నేనూ ఆమెకు వ్యక్తిగతమైన సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చాను.

సాధారణంగా తను పగలు ఏ పనిమీద ఎక్కడకు వెళ్లినా రాత్రి ఎనిమిదిలోగా ఇల్లు చేరుకునేది ఒకవేళ అంతకు మించి ఆలస్యం అయ్యేట్లయితే ఇంటికి ఫోనుచేసి మరీ ఫలానా టైముకు వస్తానని చెప్పేది.

కాని నిన్న సాయంకాలం నాలుగు గంటలకు ఇంటి నుంచి వెళ్లిన మనిషి ఈ వేళ వరకూ తిరిగి రాలేదు. కారణం ఏమైనది, తానెక్కడ వున్నదీ ఫోను కూడ చేసి చెప్పలేదు.

నగర్‌లో రోజు రోజుకూ స్త్రీల మీద అత్యాచారాలు పెరిగి పోతూన్నట్లు పేపర్లలో వార్తలు చెబుతూనే వున్నాయి.

నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్— విజయ్ నా బాల్య మిత్రుడు.

అనుమానంతో ఉదయం విజయ్‌ని కలిసి విషయం చెప్పాను.

బాబు, బేబీలకు, 'మీ మమ్మీ వాళ్ల ఫ్రెండ్ ఆవిడకు జ్వరంగా వుంటే చూసి రావటానికని వెళ్లిం'దని చెప్పాను.

లక్ష్మికి ఏమయిందో ఇప్పటి వరకూ తెలియదు. విజయ్ మాత్రం రెండుసార్లు ఫోన్ చేసి నాకు ధైర్యం చెప్పాడు.

నా లక్ష్మి ఎక్కడ వున్నా ఆమె క్షేమంగా వుండాలని నా కోరిక

టేబుల్ మీది ఫోన్ గణగణ మ్రోగింది. దిగ్గున లేచి రిసీవర్ అందుకున్నాను. ఆదుర్దాగా "కృష్ణ స్పీకింగ్" అన్నాను.

"కృష్ణా! నేను విజయ్‌ని నువ్వు వెంటనే బయలుదేరి జనరల్ హాస్పిటల్‌కు రా! కాని గాబరా పడకు" అని చెప్పి విజయ్ ఫోన్ పెట్టేశాడు.

మరుక్షణం నుంచి నా గుండె వేగంగా కొట్టుకోవటం ప్రారంభించింది. మరి ఆలస్యం చేయకుండా క్రిందికి దిగి వచ్చి, "ధనమ్మా!" అంటూ హాల్లో పడుకున్న పని మనిషిని లేపి, "నేను అర్జంటుగా బయటికి వెళుతున్నాను. పైన పిల్లల గదిలోకి వెళ్లి పడుకో" అని చెప్పి, ఆ మరు నిముషం బుల్లెట్‌మీద హాస్పిటల్‌కేసి అమిత వేగంగా బయలు దేరాను.

లక్ష్మికేదో ప్రమాదం సంభవించిందని,

అందుకే విజయ్ నాకలా ఫోన్‌చేసి చెప్పాడన్న ఆలోచనతో దారంతా నాకు నిజంగా గుండె దడగానే వుంది.

అయిదు నిముషాల్లో హాస్పిటల్ చేరుకున్నాను. విజయ్ నాకు ఎదురు వచ్చాడు.

"విజయ్! లక్ష్మికేమయింది? నన్నెందుకు ఇక్కడికి రమ్మన్నావ్ ?" దగ్గర చేరీచేరగానే ధైర్యం కోల్పోయి అడిగాను.

విజయ్ వెంటనే జవాబు చెప్పలేదు. కాసేపు నా కళ్లలోకి బాధగా చూశాడు. తర్వాత, "సారీ కృష్ణా! లక్ష్మి ఆత్మహత్య చేసుకుంది" అన్నాడు మెల్లగా.

"నో" నేను అరిచాను. "ఐ కాంట్ బిలీవ్. ఎక్కడ ? నా లక్ష్మిని చూడాలి" అన్నాను.

వేగిరం విజయ్ ముందుకు కదిలాడు. నేను అనుసరించాను. ఇద్దరం కలిసి ఆ గదిలో అడుగు పెట్టాం. అక్కడ నా లక్ష్మి...

"లక్ష్మి !"అంటూ ఏడుస్తూ మీద పడబోయాను.

"కృష్ణా!" అని వెంటనే విజయ్ నా భుజం పట్టుకు ఆపాడు.

"విజయ్!" నేను చిన్నపిల్లవాడిలా ఏడ్చాను.

కొన్ని క్షణాల తర్వాత, "కృష్ణా! ప్లీజ్, కం ట్రో ల్ యు వ ర్ సె ల్ఫ్, ముందీ ఉత్తరాన్ని చదువు"విజయ్ నన్నుఓదారుస్తూ నాకో మడచిన చిన్న కాగితాన్ని అందించాడు.

తేరుకున్నాను. కాగితం విప్పి చూశాను.

అది నా లక్ష్మి నాకు వ్రాసిన ఉత్తరం. అందులో—

"నన్ను మన్నించండి. చాల రోజుల మంచి మీకీ విషయం చెప్పాలనుకుంటూ చెప్పలేకపోయాను. ఇప్పుడు నా కడుపులో పెరుగుతూన్నది మీ పాప కాదు. బలహీనతకు లోనై తప్పు చేశాను. అందుకే మీతో కలిసి వుండలేక శాశ్వతంగా వెళ్లిపోతున్నాను—లక్ష్మి" అని వుంది.

"విజయ్! ఇదంతా అబద్ధం. లక్ష్మి వింత ఉత్తమురాలో నాకు తెలుసు. ఇందులో ఏదో మోసం వుంది" అన్నాను దృఢంగా.

"అఫ్‌కోర్స్!" విజయ్ ఆలోచిస్తూ అన్నాడు. "ఇప్పుడు ఆ విషయమే నిరూపణ కావలసి వుంది. అందుకు ముఖ్యంగా నీ సహకారం కావాలి..." అనాడు.

సందేహాస్పదంగా వి జ య్ ముఖంలోకి చూశాను.

* * *

గురువారం : 30 జూలై, 1981.

లక్ష్మి నాకు దూరమై అప్పుడే వలభై ఎనిమిది గంటలు దాటిందంటే అంతా నాకింకా కలలాగే వుంది.

ఉదయం బాబును, బేబీని విజయ్ మిసెస్ —ప్రతిభ వచ్చి తమ ఇంటికి తీసుకెళ్లింది.

పోస్టుమార్టంలో లక్ష్మి చనిపోవటానికి ముందు రేప్ చేయబడిందనే విషయం బయట పడింది. ఈ విషయం తలచుకుంటూంటేనే నాలోంచి ఎక్కడలేని ఆవేశం పొంగుకొస్తూంది.

నాకు అబద్ధపు ఉత్తరం వ్రాసిపెట్టటానికి కూడ లక్ష్మి మరెంతగా హింసింపబడి వుంటుందో ఊహించుకుంటూంటే నా ఒంట్లో నరాలన్నీ నిజంగా తెగిపోయినంత బాధ కలుగుతూంది.

లక్ష్మి స్వచ్ఛమైన మనసును, ఆమె ప్రత్యేక వ్యక్తిత్వాన్ని నేను మా పెళ్లిచూపుల నాడే చూశాను.

ఆ నాడు, మా పెళ్లి చూపుల తతంగం ముగిసి, ఆమెను చేసుకోటానికి నేను నా ఇష్టం తెలుపగానే, అకస్మాత్తుగా అందరి పెద్దల ముందు బిడియం లేకుండా తను నాతో ఏకాంతంగా మాట్లాడాలని కోరింది. మా పెద్దలు నిర్ఘాంత పోయారు. ఆమె పెద్దలు అందుకు అంగీకరించలేదు. కాని నేనే ఇరుప్రక్కలా సర్దిచెప్పాను.

మా ఇద్దరికీ ఏకాంతం లభించగానే, "కృష్ణగారూ! మా వాళ్లు మిమ్మల్ని మోసం చేయాలని చూస్తున్నారు. కాని అది నాకు ఇష్టంలేదు. నాకిదివరకే 'ప్రకాశ్' అనే అతనితో పరిచయం ఉంది. ఇద్దరం ప్రేమించుకున్నాం. కాని అనుకోకుండా మా పెళ్లికి ఒక అవాంతరం యేర్పడింది. ప్రకాశ్ చెల్లెలు ఒక దుర్మార్గుడి వల్ల మోసపోయి చనిపోయింది. దాంతో ప్రకాశ్ మనసు వికలమైంది. ఇక తనకు పెళ్లి మీద ఆశ లేదంటూ ఆ దుర్మార్గుడిని వెతికి పట్టుకుని చంపటమే తన ధ్యేయమని చెప్పి తనను మరచి పొమ్మన్నాడు. నేను ఏడ్చాను. అయినా అతను చలించక ఎటో వెళ్లిపోయాడు. నేను చేసేది లేక చివరకు నన్ను కన్నవాళ్ల సంతోషం కోసం ఈ పెళ్లిచూపులకు ఇష్టపడ్డాను. ఇదీ విషయం. ఇప్పుడు కూడా నన్ను మీరు చేసుకోటానికి ఇష్టపడితే నాకు అభ్యంతరం లేదు. కాని నేను పూర్తిగా మీ స్వంతం కావటానికి నాకు కొంత టైం అ వ స ర ం కావచ్చు. ఏమంటారు" అని అడిగింది సూటిగా.

"ఇప్పుడు మీరు నా కింకా బాగా నచ్చారు లక్ష్మిగారూ!" అన్నాను నేను సంతృప్తిగా.

ఆ నాటి సంఘటనను నే నెప్పటికీ మరచిపోలేను.

మధ్యాహ్నం విజయ్ సలహా మీద లక్ష్మి పర్సనల్ వస్తువులు అన్నింటినీ తనిఖీ చేశాను.

ఒక సూట్‌కేసులో రెండు 'రసమయి' పత్రికలు, చిన్న ఉత్తరాల కట్ట కనిపించాయి. వాటిని పైకి తీసి చూశాను.

ఉత్తరాలన్నీ 'ప్రియతమరావు' అనే రచయిత మంచి లక్ష్మికి వచ్చినవి. పత్రికల్లో ఒకదానిలో ఆ ప్రియతమరావు ఫోటో స్హన్ పరిచయం, రెండవదానిలో అతని అడ్రసు ప్రచురింపబడి వున్నాయి.

లక్ష్మికి కథలన్నా, కథలు వ్రాసేవారన్నా ఒక పిచ్చి.

ఉత్తరాలు ఒక్కొక్కటీ తీసి నేనూ విజయ్ చదివాం.

ఆ ఉత్తరాలు చదవటం వల్ల జరిగిందేమిటో నాకు కొంతవరకు బోధపడింది. ప్రియతమరావు ఎంత నీచుడో బాగా అర్థమైంది. కాని అతను లక్ష్మిని మాత్రం చాల తెలివిగా మోసం చేశాడు. లక్ష్మి తనకున్న పిచ్చితో ఈ విషయాన్ని గ్రహించలేకపోయింది.

ఉత్తరాల్లో ఒక రచయితగా మొదలైన అతని వ్యవహారం క్రమంగా లక్ష్మి వ్యక్తిగత విషయాల మీదికి మళ్లింది.

తొలి ఉత్తరంలో "శ్రీమతి లక్ష్మి కృష్ణగారికి" అని ప్రారంభించి 'ఇట్లు—ప్రియతము రావు' అంటూ ముగించిన మనిషి చివరి ఉత్తరం వ్రాసేనాటికి 'డియర్ లక్ష్మీ' మంచి 'యువర్స్ ప్రియతమ్' వరకు వచ్చాడు.

తనను అంతగా అభిమానించే ఆమెను ఒకసారి చూడాలని వుందని వ్రాసి, అభ్యంతరం లేకపోతే లక్ష్మిని ఒక ఫోటో పంపమన్నాడు. లక్ష్మి ఫోటో చేరిన పిమ్మట అపార్థం చేసుకోవద్దని వ్రాస్తూనే మీ భర్త నిజంగా

అదృష్టవంతుడని— మీరు చాల అందంగా ఉన్నారన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. తరువాత లక్ష్మికి ఇద్దరు పిల్లలున్నారని తెలిసి అది తను నమ్మలేక పోతున్నానంటూ, ఆమెతో తన పరిచయం ముందే జరుగనందుకు మరెంతో బాధ పడుతున్నట్లు వ్రాశాడు.

ఆమె నుంచి ఉత్తరం వచ్చిన రోజు కథల పోటీలో తన కథకు మొదటి బహుమతి వచ్చినంత ఆనందంగా వుంటుందని, రాని రోజు తనకు పిచ్చెక్కిపోతుందంటే నమ్మమని వ్రాశాడు.

తెలిసినవారి పెళ్ళికోసం వచ్చి తిరుపతిలో అనుకోకుండా ఇద్దరం కలిసిన ఘడియను తను క్షణ క్షణం జ్ఞాపకం చేసుకుంటున్నానని వ్రాశాడు.

చివరి ఉత్తరంలో ఈ నెల ఇరవై ఎనిమిదవ తారీఖున తను ఒక పనిమీద నగర్ మీదుగా వెళ్లవలసి వుందని, పనిలో పనిగా లక్ష్మిని కలవటానికి వీలుగా ఆ తారీఖున నగర్ టూరిస్టు లాడ్జిలో రూము రిజర్వు చేశానని, కనుక తప్పకుండా ఆ రోజు సాయంకాలం ఆరుగంటలలోగా ఆమె ముప్పై ఆరో నెంబరు రూములో తనను కలుసుకోవలసిందిగా వ్రాశాడు.

చివరి ఉత్తరం ఆధారంగా విజయ్ వెంటనే ఎంక్వైరీ ప్రారంభించాడు.

ఆ ఉత్తరంలో వ్రాసిన విధంగానే టూరిస్టులో ఇరవై ఎనిమిదన ముప్పై ఆరో నెంబరు రూము ప్రియతమరావు పేరిట

నేటికథ - రేపటిముగింపు

రిజిస్టరయి వుంది. పైగా ఆ రూము వారం క్రితమే స్థానిక 'త్రివేణి' పత్రికాసంపాదకుడు రావూజీ అతని కోసం రిజర్వు చేయించాడని కూడ తెలిసింది.

ఇంకా, ఇరవై ఎనిమిది మధ్యాహ్నం రెండు గంటలకు ప్రియతమరావు తనరూములోదిగాడని తర్వాతఆమె(లక్ష్మిఫొటో చూపగా గుర్తించి) అదేరోజు సాయంకాలం అయిదు గంటల ప్రాంతంలో అతనికోసం అక్కడికి వచ్చిందని లాడ్జి మేనేజరు చెప్పాడు. రూం — బాయ్ 'వీరన్న' ఆమెను తనే ప్రియతమరావు గదిలోకి తీసుకు వెళ్లానని, తర్వాత ఆరు గంటలకి వారికి కాఫీలు—తొమ్మిదిగంటలకు భోజనాలతో పాటు ప్రియతమరావు డబ్బిస్తే మందుకూడ సప్లై చేశానని చెప్పాడు.

ఆ తర్వాత పన్నెండు గంటల వేళలో రావూజీ అక్కడికి కారులో వచ్చాడనీ, హడావుడిగా స్పృహలో లేని లక్ష్మిని కారెక్కిస్తూండగా చూసి కారణం అడిగితే ఆమె ఎక్కువగా త్రాగినట్లు—ఇంటిదగ్గర దిగబెట్టడానికి తీసుకెళుతూన్నట్లు చెప్పాడని కూడ పై ఇద్దరూ తెలిపారు.

మరువాడు (నిన్న) తెల్లవారు జామున అయిదున్నరకంతా ప్రియతమరావు రూము ఖాళీచేసి వెళ్లిపోయాడన్నారు.

ఈ సాక్ష్యాధారాలతో నిమిషాలమీద విజయ్ రావూజీ ఇంటికి వెళ్లి అతన్ని అరెస్టు చేశాడు. అయితే మామూలుగానే రావూజీ 'నేరం' ఒప్పుకోలేదు. అసలు ఆ టైములో తాను లాడ్జికే వెళ్లలేదన్నాడు కూడ.

పోతే ప్రియతమరావుకు సంబంధించి కూడ అవసరమైన సమాచారం సిటీ పోలీసు అధికార్లకు అప్పటికప్పుడే తెలుపబడింది.

సిటీ ఇన్‌స్పెక్టర్ — శ్రీ దాస్జి దగ్గర క్రొత్తలో విజయ్ కొంతకాలం పని చేశాడట. స్పెషల్ ఇంటరెస్టు తీసుకుని రేపు ఉదయమే సిటీకి వెళ్లేందుకు విజయ్ తన అధికార్ల నుంచి కావలసిన ఆర్డర్స్ కూడ ఈ రాత్రే తీసుకున్నాడు.

రేపు నేనూ విజయ్‌తో వెళ్లాలి.

డైరీ పూర్తిచేసేసరికి చేతి గడియారం మూడు గంటలు చూపుతూంది.

* * *

శ్రీ దాస్జి విజయ్ అందించిన ఫైలును సీరియస్‌గా స్టడీ చేస్తున్నాడు. అంతలో ప్రక్కనున్న ఫోను మ్రోగింది. ఫైలు నుంచి దృష్టి మరల్చకుండానే ఫోను అందుకుని "ఇన్‌స్పెక్టర్—శ్రీ దాస్జి హియర్"అన్నాడు అంతే! అవతల నుంచి జవాబు యేంవచ్చిందో వెంటనే "వ్వాట్ !" అని కుర్చీలోనే ఉలిక్కిపడి చూస్తూన్న మా ఫైలును ప్రక్కకు నెట్టేసి, "అలాగా !" అంటూ రిసీవర్ మరింత గట్టిగా పట్టుకుంటూ మాకేసి విచిత్రంగా చూశాడు.


మేమూ విషయమేమిటో అర్థం గాక ఆయనకేసి అలాగే చూశాం.

మరో అయిదు క్షణాల తర్వాత "అలాగే ఇప్పుడే బయలుదేరుతున్నాం" అని ఫోను పెట్టేసి వెంటనే, "ఒన్ థర్టీ సిక్స్! ఒన్ సిక్స్‌టీ ఫోర్ !" అని కేకేసి మాతో "మిస్టర్ విజయ్ ! ఎన్‌స్ట్రైకింగ్ న్యూస్ ఫర్ యూ. రాత్రి ప్రియతమరావు ఆత్మహత్య చేసుకున్నాడట" అన్నాడు.

మేము నిజంగానే షాక్ తిన్నాం. అదే సమయంలో ఇద్దరు కానిస్టేబుల్లు లోనికి వచ్చారు. వాళ్లను చూస్తూనే "వెంటనే జీపు రెడీ చేయండి" అంటూ కుర్చీలోంచి లేచాడు. మేమూ లేచాం.

మరి పది క్షణాల్లో శ్రీ దాస్జి రెడీయైపోయి, "కమాన్ విజయ్ ! కృష్ణగారూ ! మీరు కూడ" అంటూ ముందుకు కదిలాడు. ఆయన్ని అనుసరించాం.

అంతా జీపులో కూర్చున్నాం. వెంటనే జీపు బయలుదేరింది.



ఆ క్షణంలో నా మనసు ఎందుకో హంతుని చూడాలని జీపు కంటే వేగంగా ఆతురత పడుతూంది.

పదినిమిషాల తర్వాత జీపు ఓ పెద్ద బిల్డింగు ముందు ఆగింది. అక్కడ అప్పటికే జనం తండోపతండాలుగా వున్నారు.

ముందుగా కానిస్టేబుల్లు జీపు దిగి జనాన్ని దూరంగా నెట్టారు.

మొదట శ్రీ దాస్జె, తర్వాత విజయ్‌తో నేనూ క్రిందికి దిగి లోపలికి నడిచాం.

ప్రియతమరావు మృతదేహాన్ని చూసిన నా ఒళ్లు జలదరించింది.

మృతదేహం రక్తపు మడుగులో అర్ధ నగ్నంగా పడివుంది. దేహం నుంచి కుడిచేయి వేరు చేయబడి వుంది. రొమ్ము ఎడమ భాగంలో పిడివరకు దిగబడిపోయిన కత్తి కన్పిస్తూంది. పైన రెండు కళ్లు పొడవబడి వున్నాయి. క్రింద పబ్లిగ్గా కన్పిస్తూన్న మర్మావయవం చితికిపోయినట్లుంది.

ఎవరో పెద్ద మనిషి శ్రీ దాస్జెదగ్గరకు వచ్చి ఒక కాగితం అందించాడు. శ్రీ దాస్జె దాన్ని చదివి ప్రక్కనున్న విజయ్‌కు ఇచ్చాడు. ఆతృతగా నేనూ ఆ కాగితంలోకి చూశాను.

ప్రియతమరావు తాను ఆత్మహత్య చేసుకోబోతూ, ఆ ఆత్మహత్య ఎందుకు ఎలా చేసుకుంటున్నదీ వివరంగా వ్రాసి పెట్టిన ఉత్తరం. అందులో సారాంశం...

'ఇది నేను ఇంత వరకు చేసిన ఎన్నో పాపాలకు పశ్చాత్తాప పడి చేసుకుంటున్న ఆత్మహత్య. ముందుగా నాచేత పాఠకుల్ని తప్పు దారి పట్టించే రచనలు చేయించిన ఈ కుడి చేయిది క్షమించరాని నేరం. అందుకే దీన్ని నరికేస్తున్నాను. తరువాత అభిమానంతో దగ్గరకు వచ్చిన అమాయక పాఠకురాండ్రమీద అనేక ఘాతుకాలు జరిపాను. అందుకు కారణమైన కామంతో మూసుకుపోయిన నా రెండు కళ్లను, పొగరెక్కి ప్రవర్తించిన వయసు మదాన్ని నిజంగా చితకపొడవాలి. స్వయంగా ఈ పనే చేస్తూ, నా లాంటి నీచుడు ఇక ఈ భూమ్మీద ఒక్క క్షణం కూడ బ్రతికుండ కూడదని, పదునైన కత్తిని నా గుండె అడుగు దాకా దింపుకుని నన్ను నేనే శిక్షించుకుంటున్నాను.'

నాకు వెంటనే బిగ్గరగా నవ్వాలనిపించింది. కాని నవ్వలేదు.

శ్రీ దాస్జె విజయ్‌ని మాత్రం తనతో రెండు రోజులు ఉండమన్నాడు! నేను ఇద్దరి వద్ద సెలవు తీసుకుని సిటీ నుంచి నగర్‌కు బయలుదేరాను.

నగర్ చేరుకునే సరికి రాత్రి సుమారు పదకొండు గంటలైంది. స్టేషన్ నుంచి ఇంటికి వెళ్లకుండా శ్మశానానికేసి నడక సాగించాను.

పున్నమి వెన్నెల చుట్టూ విరియ కాస్తూంది. తేలిక పడిన మనసు వల్ల హుషారుగా అడుగులు పడుతున్నాయి.

శ్మశానం వచ్చింది.

ఆశ్చర్యం! ఆ వేళలో లక్ష్మిని పాతిపెట్టిన స్థలంలో ఎవరో ఒకతను నిల్చుని వున్నాడు.

అనుమానంగా ఓ ప్రక్కగా దాక్కుని అతని చేష్టల్ని గమనించాను.

అతను తన రెండు పిడికిళ్లు బిగించి పట్టి సమాధిలో వున్న లక్ష్మికి చెబుతూన్నట్లుగా ఏదో అంటున్నాడు. మాటలు వినిపించటం లేదు.

మధ్య మధ్య బిగ్గరగా నవ్వుతూన్నాడు.



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

యజ్ఞాల తత్త్వం

మన వేద పురాణాలలో అనేక గూఢార్థాలు ఇమిడి వున్నవి. కేవలం లౌకికార్థాలనే తీసుకొని కొందరు విపరీతాభిప్రాయాలను వెల్లడిచేస్తూ వాని విలువను తగ్గిస్తున్నారు. వేదాలకు ఆధిభౌతిక, ఆధిదైవిక, ఆధ్మాత్మి కార్థాలు మూడు ఉన్నవని యాస్కాచార్యులవా రెన్నడోచెప్పారు. కర్మనిరతులు కర్మపరమైన అర్థాలు చెప్పారు. తత్త్వవేత్తలు అధ్యాత్మ పరంగా అర్థం చెప్తారు. పరిశీలన దృష్టితో చూస్తేనే గాని తత్త్వం గ్రహించడం సాధ్యం కాదు.

ఏ మతమైనా సరే, హింసనుబోధించదు. భారతీయులకు అహింసయే ప్రధానం. భారతంలో అజగర ప్రశ్నకు ధర్మరాజు చెప్పిన సమాధానం దీనికి తార్కాణం.

అతి ప్రాచీన కాలం నుంచీ వైదిక సంప్రదాయాన్నిబట్టి యజ్ఞాలు చెయ్యడం ఉన్నది. ఆ యజ్ఞాలే అధ్వరాలనీ, క్రీతువులనీ, యాగాలనీ కూడా చెప్పబడుతూ ఉన్నవి యజ్ఞం అంటే—అందులో తప్పకుండా పశువిశసనం (మేక మున్నగువాని వధ) వుంటుందనే అభిప్రాయం అనాది మంచీ వస్తూ వున్నది. వాస్తవానికి పశువధను వేదం విధించలేదు. యాగాలు భూతతృప్తికి ఏర్పడినవే! అధ్వరం యజ్ఞం గదా! అధ్వరశబ్దానికి హింసా రహితమైనదనే అర్థం. సత్రయాగాలు మున్నగునవి దేశక్షేమానికి, లోక శాంతికీ ఆచరింపబడేవి. యజ్ఞంలో పశుహింస వ్యాప్తికి వచ్చిన తర్వాతనే బౌద్ధమతం తలయెత్తిందని చాలా మంది అభిప్రాయం.

యజ్ఞంలో ముఖ్యమైనది దీక్ష. పశు విశసనం కాదు. తదేకదీక్షతో భగవద్గీతా పారాయణ, ఉపన్యాసాలు జరిగితే గీతాయజ్ఞం అని చెప్పబడుతున్నది. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజియ్యర్‌స్వామి వారు శ్రీరామ క్రతువులను ఎన్నింటినో ఆచరించారు. గాంధీ మహాత్ముడు మరణించిన సర్వోదయ దినమున తేదేక దీక్షతో నిర్విరామంగా నూలు వడకడం సూత్ర యజ్ఞంగా ప్రఖ్యాతి పొందినది. పై వానిలో వేటికీ పశు హింసతో సంబంధం లేదు గదా! అలాగే మొదట్లో యజ్ఞాలు ఈ విధంగానే జరుగుతూ ఉండి వుండాలి. క్రమంగా యాగాలలో పశు హింస చోటు చేసికొని వుండొచ్చును. కాగా, దేశ క్షేమానికై హింసారహితంగా దీక్షతో జరిపేదే యజ్ఞమని మనం ఊహించడానికి ఎంతో అవకాశం ఉన్నది.

నేటికథ–రేపటిముగింపు

కాని అతను పిచ్చివాడు కాదు. గడ్డం, జుట్టు పెరిగి లేవు. డ్రస్సుతో సహా మనిషి మొత్తం ఎంతో నీటుగా వున్నాడు.

వయసులో నా కంటే చిన్నవాడే కావచ్చు.

అంతలోనే అతను చేతులు కట్టుకు కొన్ని క్షణాలపాటు మౌనంగా నిలబడ్డాడు. పిమ్మట రెండు కళ్లను ఒక వ్రేలితో తుడుచుకుని అక్కడ్నుంచి కదిలాడు.

దాంతో విషయం నాకు పూర్తిగా అవగాహన అయింది. నా మనసు ఆనందంతో ఉప్పొంగింది. నా రెండు కళ్లనిండా కూడా కన్నీళ్లు.

అతను నన్ను దాటి వెళ్లిపోతున్నాడు. చటుక్కున వెలుపలకు వచ్చి "ప్రకాశ్!" అంటూ ఆప్యాయంగా పిలిచాను.

ప్రకాశ్ ఆగి వెనుదిరిగాడు. నన్ను చూసి "కృష్ణగారూ! మీరా!" అన్నాడు ఆశ్చర్యంగా.

ప్రకాశ్ నన్ను పోల్చుకున్నందుకు నేను ఆశ్చర్యపోలేదు. అతని మొహమైనా అంత వరకు చూడని నేనే అతన్ని సులభంగా గుర్తించినప్పుడు, లక్ష్మికి ఆరేళ్ల క్రితం దూరమైనా ఆమెను మరువక ఎప్పటికప్పుడు ఆమె బాగోగులు తెలుసుకుంటూ ఆమె చావుకు కారణమైన వాడినే పోలీసులు వెళ్లటానికి ముందే వెళ్లి అంతం చేసిన మనిషి, ఆమె భర్తగా నన్ను మాత్రం తెలియకుండా వుంటాడా?

"ప్రకాశ్! నేను చేయలేని పనిని నువ్వు చేశావు. లక్ష్మికి జరిగిన అన్యాయానికి తగిన న్యాయం చేశావు. ఇక నువ్వెక్కడికీ వెళ్లవలసిన పని లేదు. నా తమ్ముడిగా నాతోనే వుండిపో. లక్ష్మి తన గుర్తులుగా మిగిల్చిపోయిన ఇద్దరు పిల్లలతో మన జీవితాలు గడిపేద్దాం. ఏం?" అడిగాను మనస్ఫూర్తిగా.

"కృష్ణగారూ! ఈ జీవితం ఇప్పుడు నాది కాదు. అదేనాడో ఒక ఆశయ సిద్ధికి అంకితమైంది" అని ఓ క్షణం ఆగి మళ్లీ "ఒకప్పుడు మనుషుల మధ్య తప్పు చేసిన వాన్ని కూడ మన్నించే మహనీయ న్యాయం ఉండేది. దానివల్ల నేరస్థుల్లో పరివర్తన కలిగి చివరకు మంచే జరిగేది. కాని ఇప్పుడు అబలల్ని– పసిపిల్లల్నీ, అమాయకుల్ని– బలహీనుల్ని హింసించి చంపే దానవ న్యాయం విచ్చలవిడిగా రాజ్యం చేస్తోంది. అందుకే ఈ దానవ న్యాయాన్ని గద్దె దింపి, 'నేరం చేసిన వాడ్ని శిక్షించి తీరాలి; దెబ్బకు దెబ్బ – ప్రాణానికి ప్రాణం, ఇదే న్యాయం' అని చాటి చెప్పే మానవ న్యాయ స్థాపన కోసం కృషి చేస్తున్నాను. నా చెల్లెల్ని వంచించిన దుర్మార్గుడి చావుతో ఇది ఆరంభమై లక్ష్మిని చెరిచిన కాముకుడి వధతో కొంత రూపానికి వచ్చింది. కాని పూర్తి రూపానికి వచ్చి ఆపైన ప్రాణ ప్రతిష్ఠ జరగడానికి ఇంకా ఎంత కాలం పడుతుందో తెలియదు. అంత వరకు నా ప్రయాణం ఆగదు" అంటూ గంభీరంగా సమాధానం ఇచ్చి మరి అక్కడ నిలబడకుండా వడివడిగా ముందుకు సాగిపోయాడు, ప్రకాశ్.


నేను అతన్నే చూస్తూ చాలా సేపు కదలకుండా నిల్చుండిపోయాను.

నేనున్నది 'నేడు.' ప్రకాశ్ పయనిస్తున్నది 'రేపు'. 'నేడు'కు ముగింపు 'రేపు'. సో, నేటి 'కథ'కు కావలసింది రేపటి 'ముగింపు'. విష్ హిమ్ సక్సెస్!


"కేర్‌ఫ్రీ రక్షణ
–దానిలా మరొకటి లేదిక!"
OBM-7393 TL
మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని తయారుచేసారు కేర్‌ఫ్రీ. ఇబ్బందైన ఆ 5 రోజుల్లో ఆధునిక యువతికి కావలసిన శుభ్రత కూడిన ఆ సంరక్షణని యిస్తుందిది.
మీకు అధిక రక్షణ యివ్వడానికి దీనిలో మరింతగా పీల్చుకునే గుణం.
కేర్‌ఫ్రీ శాస్త్రీయంగా రూపొందించబడినది. దీని లోపల భాగంలో గల మెత్తని పొరలు, ప్రత్యేకమైన రీతిలో పీల్చుకోగలిగే పదార్థంతో చేయబడ్డాయి. కేర్‌ఫ్రీ మీకు యిప్పటి దాకా వాడిన వాటి అన్నిటి కన్నా చెమ్మను నిలుపుకోగలుగుతూ, మీకు మరింతగా రక్షణని యిస్తుంది. అయినా యిది ఎంతో నున్నగా, సున్నితంగా, యిమిడికగా ఉంటుంది.
అద్వితీయమైన దీనికిగల ప్లాస్టిక్ కవచం మరకలు పడటాన్ని నిరోధిస్తుంది.
కేవలం కేర్‌ఫ్రీలోనే. క్రింది భాగం చుట్టూరా, నేప్‌కిన్‌కి రెండు వైపులా గల 3- వైపుల గల నీలి ప్లాస్టిక్ కవచం మధ్యన అడుగా నిలవడం కోసం ఉంది. అందుకే యిది తడిసి పోతుందని గాని, మరకలు పడుతుందని గాని భయం లేదు.
ఎంతో సౌకర్యం. మరెంతో వీలు.
కేర్‌ఫ్రీ మీకు పూర్తిగా సౌకర్యాన్నిస్తుంది. దీన్ని వాడటం. పారెయ్యడం ఎంతో తేలిక...దీన్ని ఫ్లష్ చేసెయ్యండి. అంతే. మార్చుకోవడం కూడా వీలు మీరెప్పుడు మార్చవలసివచ్చినా మీకెంతో సౌకర్యం.
అవును కేర్‌ఫ్రీతో మీరెంతో భద్రంగా, ఎంతో సౌకర్యంగా ఉంటారిక, అసలు నెలలో అది ఏ రోజూ అనే ధ్యాసే ఉండదు. మీరిక ఏం చెయ్యదలుచుకున్నా చేఫికరుగా చేయగలరు మరి...ఎందుకంటే మరేదీ యివ్వలేని రక్షణను యిస్తుంది కేర్‌ఫ్రీ!
ఇది 10 మరియు 20 నేప్‌కిన్స్ ప్యాక్‌లలో దొరుకుతుంది.
Carefree
SANITARY NAPKINS
Johnson & Johnson
* Trademark © J&J '81
Johnson & Johnson*
కేర్‌ఫ్రీ*–కాలం మారుతూన్నయీ రోజుల్లో పూర్తి రక్షణ

తెలుపు - నలుపు

రాజ్యలక్ష్మి కొలాస్కర్





టాక్సీ ట్రిక్సన్ వీధులలోనుంచి దూసుకుపోతోంది. ఇల్లెప్పుడు చేరుకుంటామా అని ఆత్రంగా నరాలను బిగపట్టుకుని కూర్చుంది శిల్ప. భర్త కేవలం అరడుగు దూరంలోనే కూర్చున్నా ఎన్నో మైళ్ళ దూరంలో వున్నట్లున్నాడు. అతని వైపు చూడాలంటేనే భయంగా వుంది. అతనిలో ఎందుకు హఠాత్తుగా ఇంత మార్పు కల్గిందో అర్థం కావటంలేదు. ఇంటిమంచి డాక్టరు దగ్గరకని బయల్దేరేటప్పుడు మామూలుగానే వున్నాడు. మరి ఇంతలోనే... కారణం అడుగుదామంటే నిప్పులు కురిపించే కళ్ళతోనే నోరు మూయించేస్తున్నాడు.

"ఎంతకీ ఈ దూరం తరగదేమిటి బాబూ !" అని శిల్ప మనసులో విసుక్కుంటుండగానే కాబ్ — చిన్న కుదుపుతో వారి ఇంటిముందు ఆగింది. శిల్ప దిగి లాక్ కీతో తలుపు తీస్తుంటే రాజీవ్ టాక్సీ ఫేర్ చెల్లించి లోనికొచ్చాడు.

భయం భయంగానే అడిగింది శిల్ప.

"డాక్టరేమన్నాడండీ ?"

అగ్నిపర్వతం బద్దలయింది. శిల్ప చెంపలు ఎడాపెడా వాయించేశాడు. "ఏం తెలియని నంగనాచిలా ఎంత అమాయకంగా అడుగుతున్నావు ? మీ ఆడజాతే ఇంత ! ఎంతకైనా తగుదురు. అయినా డాక్టరు దగ్గర కెళ్ళేముందైనా, ఏ నాటకం

చెప్తే నాకు అక్కడ ఫూల్‌నయ్యే అవస్థ తప్పేది కదా ! లేకపోతే నాలాగే డాక్టర్లకికూడా ఈ విషయం తెలియకుండానే వుండిపోతుందనుకున్నావా ?"

అయోమయంగా రెండు చెంపలపై చేతు లుంచుకుని చూస్తున్న శిల్పపై డాక్టరు రిపోర్టు విసిరేసి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. కొద్ది నిమిషాలలో తేరుకుని రిపోర్టు చదవసాగింది. కళ్ళు లైన్లవెంట పరుగులుపెడ్తుంటే ఆశ్చర్యంతో అపనమ్మకంతో భర్త ప్రవర్తన పూర్తిగా మరిచిపోయింది. రిపోర్టు చిన్నదే ! చదవటం అయిదు నిముషాల్లో అయిపోయింది. తన కళ్ళు పొరపాటు పడలేదు కదా అనుకుంటూ మళ్ళీ చదివింది. అదే మేటరు ఒక్కో అక్షరం ఒక్కో తేలుపోటులా బాధిస్తుంటే — కళ్ళు కన్నీటి సరస్సులయ్యాయి. బుర్ర మాత్రం ఇదెలా సాధ్యం ? అంటూ పదే పదే ఎవరినో ప్రశ్నిస్తోంది !

శిల్ప వాళ్ళు స్వతహాగా ఆంధ్రులే అయినా తరతరాల నుంచి వ్యాపార రీత్యా బెంగుళూరులో స్థిరపడి పోయారు. శిల్ప పుట్టింది పెరిగింది బెంగుళూరులోనే. శిల్ప తండ్రికి బట్టల వ్యాపారం. శిల్ప అన్నలిద్దరూ కూడా వ్యాపారంలో స్థిరపడి పోయారు. శిల్ప మాత్రం యమ్. యస్. సి. వరకు చదివింది. దూరపు బంధువుల ద్వారా రాజీవ్ సంబంధం కుదిరింది. రాజీవ్ డాక్టరేట్ చేసి బెంగుళూరులోనే ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో లెక్చరరుగా పనిచేస్తున్నాడు. ఆస్తి లేక పోయినా చదువుంది, అందముంది, మంచి పుద్యోగ ముంది. మనకున్న ఆస్తి చాలదా అనుకుని శిల్ప తల్లిదండ్రులు శిల్ప రాజీవ్‌లను ఒకటి చేశారు.

మొదటే ఫామిలీ ప్లానింగ్ వద్దను కున్నారు. పిల్లలు త్వరగా పుడితే రిటైరయ్యేలోగా వారి బాధ్యత వదిలి పోతుంది. అదీకాక ఒకళ్ళిద్దరితో ఆపేస్తే వాళ్ళు స్కూల్లో చేరగానే శిల్ప ఏకంగా ఉద్యోగంలో చేరచ్చు. మధ్య మధ్య ఆటంకులుండవు.

పెళ్ళయి మూడేళ్ళవుతున్నా వాళ్ళకి పిల్లలు పుట్టలేదు. పెళ్ళయిన సంవత్సరం నుంచే శిల్ప తల్లి సన్నసన్నగా సతాయించటం మొదలు పెట్టింది. ''కూతురు బిడ్డల్ని ఎత్తుకునే దెప్పుడు'' అంటూ. రెండేళ్ళయ్యేసరికి ఆవిడ గొడవ ఎక్కువయింది. ఆవిడ సంతృప్తి కోసం భార్యా భర్త ఇద్దరు డాక్టరుతో పరీక్ష చేయించుకున్నారు కూడా! ఆయన ఇద్దరిలో ఏ లోపమూ లేదన్నాడు. ఇంత ఖంగారేమిటి అని నవ్వేరు కూడా!

శిల్ప తండ్రి తనకున్న ఆస్తినంతా నాలుగు భాగాలుచేసి తనకొక వంతు ముగ్గురు పిల్లలకీ మూడు వంతులుగా విల్లు వ్రాసేశారు. శిల్ప వెనుక ఆస్తిచూసి స్నేహితులు బంధువులు ఒకే విధంగా పీడించటం మొదలు పెట్టారు. మా పిల్లని పెంచు కోమంటే మా వాడ్ని తీసుకోమంటూ! కొందరు చాదస్తపు బంధువులు ''మా అబ్బాయి కాలుపెట్టిన వేళావిశేషంగా మీకు సంతానం కల్గుతుందేమో!'' అంటూ సాగదీసేవారు కూడా!

రాజీవ్‌కీ ధోరణి విసుగెత్తిపోయింది. శిల్పకీ తనకీ లేని ఖంగారు వీళ్ళకెందుకో! అతను బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు. విదేశాలలో ఉద్యోగాల కోసం పడిన ప్రకటనకల్లా అప్లయ్ చెయ్యటం మొదలుపెట్టాడు. మొట్టమొదట బ్రిక్స్టన్ ఆఫర్ వచ్చింది. జీతం కూడా బాగా ఎక్కువ.

ప్రయాణ మవుతుంటే శిల్ప తల్లి ఏడ్చింది. ''కళ్ళముందుంటుంది కదాని ఈ సంబంధం చేసు కున్నాము. ఇప్పుడింత దూరం వెళ్ళిపోతున్నారు'' అంటూ. 'మధ్యలో ఒకసారి వస్తానులేమ్మా' అని ఓదార్చి వెళ్ళిపోయింది శిల్ప.

బ్రిక్స్టన్‌లో ఒక ఇండియన్ లొకాలిటీలో ఇల్లు తీసుకున్నాడు రాజీవ్, శిల్ప మరీ ఒంటరిగా ఫీలవుకుండా వుంటుందని. వెళ్ళిన రెండు మూడు నెలలకి శిల్పకికూడా టెక్నీషియన్‌గా ఉద్యోగం దొరికింది... అన్ని మాడర్న్ వసతులతో. శిల్పకి ఇల్లు చక్కబెట్టుకోవటం, ఉద్యోగం చేసుకోవటం ఏమంత కష్టంగా ఉండేదికాదు. ప్రొద్దున్న ఎనిమిది గంటలకు ఇల్లు వదిలేసి వేరొక్కత్రోవగా వెళ్ళిపోయిన భార్యాభర్తలు మళ్ళీ సాయంత్రం ఆరింటికి ఇల్లు చేరుకునేవారు. ఎవరో ఒకరు అతిథులు రావటమో, లేక తెలుగు అసోసియేషన్ ఏర్పాటు చేసే ఫంక్షన్‌కి, ఏమీ లేకపోతే టి. వి. ప్రోగ్రాములు వాచ్ చెయ్యటం. వీకెండ్స్ బీచ్‌కి వెళ్ళేవారు. లేకపోతే గెట్ టుగేదర్లు. కాలం ఆనందంగా గడిచిపోతోంది. రాజీవ్ పనిమీద రెండు మూడురోజులు ఎక్కడికైనా వెళ్ళినా శిల్పని స్నేహితులు ఒంటరితనం ఫీలవుకుండా చూసుకునేవారు.

చీకటిలో కాంతిరేఖలు కన్పించటం అరుదు కాని, ఆనందంలో అపశ్రుతి విన్పించడానికి ఆట్టే కాలం పట్టదెప్పుడూ! వీళ్ళు వచ్చిన సమయంలో చెదురు మదురుగా వుంటున్న జాతి విద్వేషపు టల్లర్లు క్రమక్రమంగా వేగం పుంజుకోసాగాయి. నల్ల వాళ్ళందరూ ఆ దేశం విడిచిపోవాలని, 'యుకె' శ్వేత ద్వీపంగా మిగిలిపోవాలనే తెల్లచర్మపు ఉన్మాదులలో వివేకం విచక్షణా జ్ఞానం నశించాయి. శరీరంపైనే కాని మనసులో తెల్లదనంలేని ఆ మూర్ఖులు అన్య దేశస్తులు ఎక్కడ కన్పించినా వారిని అవమానించటం, ఫిజికల్‌గా అస్సాల్ట్ చేసి గాయపర్చటం ఒక్కోసారి హత్య చేయటంకూడా జరిగేది. వీరి షాపులను కొల్లగొట్టి దోచుకోవటం, నిప్పంటించటం, పోలీసులు వచ్చినా, ప్రాణ రక్షణ కోసం ప్రతిఘటిస్తున్న నల్లవారినే మళ్ళీ హెరాస్ చెయ్యటం.

ఒకసారి షాపింగ్ కోసం వెళ్తున్న శిల్పకి భయంకరమైన అనుభవం ఎదురయింది. నలుగు రైదుగురు తెల్ల యువకులు (స్కిన్‌హెడ్స్) ఆమెను చుట్టుముట్టి నానా మాటలు అనసాగారు. ఒకడు ఆమె జుట్టుపట్టి లాగితే ఇంకోడు చీర లాగబోయేడు. శిల్ప భయంతో స్పృహతప్పి పడిపోయింది. ఆ రోజు ఏమయిపోయేదో! చుట్టుపక్కల షాపుల్లో ఉన్నవాళ్ళు బయటకు వచ్చి తెలివి తెప్పించి ఆమెను ఇంటి దగ్గర విడిచారు. ఆ రోజు నుంచి ఉద్యోగం మానుకుంది. అప్పుడు కాకపోయినా ఇంకొద్ది రోజులలోనైనా మానుకోవలసివచ్చేది. ఎందుకంటే ఆ సంఘటన జరిగిన కొద్ది రోజులకే ఇండియన్ హైకమీషనర్ భారత స్త్రీలు ఒంటరిగా బయటకు వెళ్ళరాదంటూ ప్రకటించాడు న్యూస్‌పేపర్లలో!

ప్రగతెప్పుడొస్తుంది

ప్రగతెప్పుడొస్తుంది ప్రగతెప్పుడొస్తుంది
ప్రతివాడికీ మంచి బ్రతుకెప్పుడొస్తుంది
మనిషిలో సభ్యత
మనసులో మమత
సంఘంలో సమత
జాతిలో ఘనత
పందిరంతా పాకిన నేతిబీరపాదైతే
ప్రగతెప్పుడొస్తుంది ప్రగతెప్పుడొస్తుంది.

— టి. ఎస్. ఎస్. రంగనాథ్

రాజీవ్‌తో ఇండియా వెళ్ళిపోదామంది. రాజీవ్ ఎంత మాత్రం ఒప్పుకోలేదు. ''శిల్పా! డోంట్ బి సిల్లీ. నాకు ఎంతో కష్టంమీద లీన్ దొరికింది. ఇప్పుడొదిలేసుకుంటే మళ్ళీ ఈ అవకాశం ఎన్నేళ్ళకో! ఇప్పుడిప్పుడే నా వర్కు చురుకుగా ప్రోగ్రెస్ అవుతుంది. ఇది పూర్తయితే తేలికగా అరడజను పేపర్లు ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో పబ్లిష్ చేయచ్చు. ఇండియాలో తల్లక్రిందులుగా తపస్సు చేసినా ఇంత స్వల్పకాలంలో అంత వర్కు చెయ్యలేను. ఐ కెన్ టేక్ కేర్ ఆఫ్ మై సెల్ఫ్ క్వైట్ వెల్. డోన్ట్ వర్రీ.''

శిల్ప ఇంకేమనలేకపోయింది. కాని ప్రొద్దున్న లాబ్‌కి వెళ్ళిన మనిషి సాయంత్రం క్షేమంగా తిరిగి వస్తాడనే నమ్మకం జరుగుతున్న సంఘటనలవల్ల పోయింది. ప్రతి నిముషం టెన్షన్. దానిమూలంగా ఇంకేదన్నా వ్యాపకం కల్పించుకుందామన్నా మనసు లగ్నమయ్యేదికాదు. ఎప్పుడూ దిగులుగా వుండేది శిల్ప.

ఆమె అవస్థ చూసిన గుజరాతీ ఫ్రెండొకావిడ సలహా ఇచ్చింది. ''శిల్పా! ప్రెగ్నెంట్ అయితే పుట్టబోయే పాపలను గురించి ఊహించుకుంటూ వాళ్ళకి స్వెట్టర్లు సాక్సు తయారుచేసుకుంటూ టైము ఇట్టే గడిచిపోతుంది. ఇంక పుట్టిన తరువాత సరేసరి. పెళ్ళయి నాలుగేళ్ళయినా పిల్లలు లేరు కదా! నీలో ఏదైనా మైనరు డిఫెక్టు ఉంటే సర్జరీచేసి సెట్‌రైట్ చేస్తారు. ట్రై చెయ్య కూడదూ!'' శిల్ప నవ్వి అంది — ''అది ఇండియా లోనే అయిందండీ.''

''ఇక్కడ డాక్టరు మరింత శ్రద్ధగా చూస్తారు. ఇంకోసారి వెళ్తే నష్టంలేదు కదా''

శిల్పకి ఒంటరి జీవితం బోరుకొడ్తోంది ఆ రోజు రాజీవ్ రాగానే అడిగింది. అతను తేలిగ్గా కొట్టిపారేశాడు. ''ఇంకొన్నాళ్ళు చూద్దాంలే'' అంటూ.

శిల్పకి ఏ విషయమైనా రెండోసారి చెప్పటం, అడగటం అలవాటులేదు. అందుకే మళ్ళీ రాజీవ్‌తో ఆ సంగతి ఎత్తలేదు. రెండు మూడునెలలయ్యేసరికి రాజీవ్‌కి శిల్ప చిక్కిపోతోందన్పించింది. ఆ రోజు లాబ్‌నుంచి త్వరగా వచ్చి శిల్పని డాక్టరు దగ్గరకు బయల్దేరదీశాడు.

* * *

ఆ రిపోర్టు శిల్పకి కేవలం పది పదిహేను వాక్యాలున్న కాగితంలా కన్పించటంలేదు. పెను భూతంలా భయపెడ్తోంది చివరి రెండు వాక్యాలు కళ్ళముందు నిలవగానే శిల్ప గజగజ వణికింది. చాలా సేపయ్యాక నెమ్మదిగా లేచి భయం భయంగా బెడ్ రూమ్‌లోకి వెళ్ళింది. రాజీవ్ బెడ్‌పై పడుకుని సీలింగ్‌వైపు చూస్తున్నాడు. మెల్లగా పిల్చింది. ''ఏమండీ.''

రాజీవ్ కళ్ళలోని అసహ్యం శిల్పని అసంకల్పితంగా ఒకడుగు వెనక్కి వేయించింది. ధైర్యాన్ని కూడగట్టుకుంటూ అంది. ''నాకేం తెలియదండీ! డాక్టరు పొరపడి ఉండొచ్చు కదా! నాతో నాలుగు సంవత్సరాలుగా వున్నారు. నన్ను నమ్మలేరా?''

రాజీవ్ లేచి కూర్చున్నాడు. ''శిల్పా! నన్ను

అనవసరంగా రెచ్చకొట్టకు. నీకు తెలియకుండా సాధ్యమయ్యే పనేనా అది. ఐనా నీధైర్యం నాకు ఆశ్చర్యంగా వుంది. బహుశా డాక్టరుకు కూడా కనుక్కోవటం ఎలా కుదుర్తుందను కున్నావేమో ! అందుకే ఒక సారి నేను వద్దనగానే మళ్ళీ టెస్టింగ్ కెళ్దామని పొరపాటునైనా అనలేదు.''

శిల్ప అక్కడ నిలబడలేక వెళ్ళిపోయింది. ఆ రోజు నుండి జీవితం దుర్భరమయింది. రాజీవ్ ఆమె ముఖం చూడడు ఆమెతో మాట్లాడడు ఆమె వండినది తినడు. లంచ్ ఎలాగూ లాబ్‌లోనే ! పొద్దున్న పాలు తాగేసి ఒక చాకొలెట్‌స్లాబ్ తినేసి వెళ్ళిపోతాడు. సాయంత్రం శాండ్‌విచ్ ఫ్రూట్ జ్యూస్.

శిల్పని తిన్నావా అని అడిగే వాళ్ళులేరు. డాక్టర్ రిపోర్టు కంటే రాజీవ్ విముఖత్వం ఆమెకు భరించ శక్యంకాని మనోవ్యథగా తయారయింది. మరీ నీరసంగా అన్పించినప్పుడు ఒక గ్లాసు ఆరంజి జ్యూసో లేక పైనాపిల్ జ్యూసో తాగేది. వారం రోజులు అతి నెమ్మదిగా గడిచాయి.

ఆ రోజు రాజీవ్ వస్తూనే శిల్పని పిలిచాడు. ''నీవు ఇండియా తిరిగి వెళ్ళటానికి ఏర్పాట్లు చేశాను. ఇంకో వారం వరకు ఫ్లైటు బుకింగ్ దొరకలేదు. వచ్చే బుధవారం నీ ప్రయాణం. నీక్కావలసిన వన్నీ తీసుకుని వెళ్ళిపో ! డైవర్సు కావాలాంటే ఫైల్ చేసి కాగితాలు పంపించు. సైన్ చేసి • తిరిగి పంపుతాను. లేకున్నా నువ్వేంచేసినా నాకభ్యంతరం లేదు.'' ఒక్క నిమిషం ఆగి తిరిగి అన్నాడు— ఈసారి అతని గొంతులో విచారం. ''శిల్పా ! ఈ నాలుగేళ్ళ సాహచర్యానికి థాంక్స్. ఇండియా వెళ్ళటం ఇష్టంలేకపోతే నువ్వు ఏ వ్యక్తి కోసం ఈ పని చేశావో అతని దగ్గరకే వెళ్ళిపో ! అతను ఆదరిస్తే !'' ఆమె వైపు చూడకుండా తన గదిలోకి వెళ్ళి తలుపేసుకున్నాడు. అతనామెను పరీక్షగా చూస్తే మరోసారి ఆలోచించి తన నిర్ణయం మార్చుకునేవాడేమో ! శిల్ప నిల్చున్నచోటే కుప్పకూలిపోయింది.

సోమవారం వచ్చింది. దానితోపాటే శిల్ప రెండో అన్నయ్య నుంచి ఉత్తరం. శిల్పకీ అతనికీ మధ్య వయోభేదం ఎక్కువ లేకపోవటంతో వాళ్ళిద్దరికీ సాన్నిహిత్యం కొంచెం పరస్పర అభిమానం ఎక్కువ.

ఆ ఉత్తరం చదువుతోంటే శిల్ప బుర్రలో ఏదో మెరిసింది ! ఇక్కడికి వచ్చిన మొదటి

తెలుపు – నలుపు

సంవత్సరం తమకు దాదాపు ఫామిలీ డాక్టరుగా వ్యవహరించిన డా॥ బియాట్రిస్ గుర్తొచ్చింది. సంవత్సరం అయ్యాక కలర్‌డ్ పీపుల్‌ని తనింక ట్రీట్ చెయ్యనంటే దూరమైనా ఇండియన్ డాక్టరు దగ్గరకి వెళ్ళడం ప్రారంభించారు.

వెంటనే ఉత్తరం మడిచి జాగ్రత్తగా కప్‌బోర్డులో దాచింది. నీరసం సంగతి మరిచిపోయింది. తమ కూరలు కోసుకునే పదునైన ఫోల్డింగ్ నైఫ్ తీసుకుని పర్సులో వేసుకుని బయల్దేరింది.

గంటలోపునే తిరిగి వచ్చేసింది. వచ్చిన దగ్గర్నుంచి భర్త రాకకోసం క్షణాలు లెక్కబెట్ట సాగింది.

రాజీవ్ రాగానే మామూలుగా తన గదిలోకి వెళ్ళిపోయాడు. శిల్ప దాచిపెట్టిన ఉత్తరం తీసుకుని అతని దగ్గరకి వెళ్ళింది.

ఆమె అలికిడి వినికూడా రాజీవ్ తిరిగి చూడలేదు. కాని శిల్ప సందేహించలేదు.

''ఏమండీ ! నేను మిమ్మల్ని నన్ను వెళ్ళగొట్టొద్దని బ్రతిమాలడానికి రాలేదు. రెండు రోజుల్లో శాశ్వతంగా విడిపోబోతున్నాం. ఒక్క పావుగంట మీతో మాట్లాడాలనుంది. వింటారా ?''

ఏదో విశ్వాసం తొణికిసలాడుతున్న ఆ స్వరానికి ఆశ్చర్యపడుతూ శిల్ప వంక చూశాడు. చూడగానే తోచిన మొట్టమొదటి భావన. ''అబ్బ ఎంత కృశించిపోయింది !'' అసంకల్పితంగా మంచంపై జరిగి ''కూర్చో'' అన్నాడు.

శిల్ప విప్పించుకోకుండా ''ముందిది చదవండి'' అంటూ ఉత్తరం అందించింది. అతని కళ్ళు వంకుల్లవెంట ఎవరో తరుముతున్నట్లు పరుగులు తీశాయ్. అది ఇలా వుంది —

ప్రియమైన చిన్న !

ఎలా వున్నావు ? ఇక్కడ అంతా మామూలే ! రోజూ అక్కడ జరుగుతున్న అల్లర్లను పేపర్లో చదువుతుంటే చెప్పరాని ఆందోళనగా వుంటోంది. సాధ్యమైనంతవరకూ అమ్మకీ విషయాలు తెలియనివ్వకూడదని ప్రయత్నిస్తున్నాం.

ఈ లెటరు వ్రాయటాన్కి ముఖ్యమైన కారణం ఇంకోటి వుంది. ఈ మధ్యన పేపర్లో పడిన వార్త నన్ను కలవర పర్చింది. అక్కడ కలర్ స్కిన్ వాళ్ళని సాధ్యమైనంతమందిని వాళ్ళకి తెలియకుండానే స్టెరిలైజ్ చేసేస్తున్నారట. కలర్ పాప్యులేషన్ ఇప్పుడున్న దానికంటే పెరగకుండా ! అధికారులు ఈ వార్తని ఖండించారనుకో ! అయినా నిప్పులేంది పొగరాదు కదా ! నీవు బావగారు డాక్టర్లని సంప్రదించే విషయంలో జాగ్రత్తగా ఉండండి. ఆ పేపర్ కటింగ్‌కూడా జతచేస్తున్నాను దీనితో !''

వుంటాను మరి,

ప్రేమతో చిన్నన్నయ్య.

అతను పేపరు కటింగ్‌కూడా చదవడం పూర్తి కాగానే మాట్లాడటం మొదలు పెట్టిందామె.

''ఈ ఉత్తరం చదవగానే మనని మొదట్లో ట్రీట్ చేస్తున్న బియాట్రిస్ గుర్తొచ్చింది. ఆమె దగ్గరకి నేను వైట్ డిశ్చార్జి అవుతుందంటూ వెళ్ళటం, ఆమె చిన్న ఆపరేషన్‌తో సరి అవుతుందని చెయ్యటం గుర్తొచ్చింది. ఉత్తరం చదివిన వెంటనే కల్గిన అనుమానం క్రమక్రమంగా బలపడింది. ఆమె దగ్గరకి వెళ్ళాను. అప్పుడు జరిగిన సంఘటనలు రాజీవ్‌తో చెప్తున్నట్లుకాక ఇంకోసారి తనకు తనే గుర్తు చేసుకుంటున్నట్లుంది.

క్లినిక్‌లో తన వంతు వచ్చేవరకు ఓపిగ్గా కూర్చుంది శిల్ప. లోనికెళ్ళగానే డాక్టరు గుర్తుపట్టి నవ్వుతూ విష్ చేసింది. ''డాక్టర్ ! మీతో కాన్ఫిడెన్షియల్‌గా మాట్లాడాలి'' అంటూ నర్సు వంక చూసింది. శిల్ప చక్కని ఇంగ్లీషు వినసొంపుగా మాట్లాడుతుంది.

శిల్పమీద ఏ మాత్రం అనుమానంలేని డాక్టరు నర్సుని పంపేసింది. తలుపు మూసుకుంది. అంత వరకూ అతికష్టంగా ప్రసన్నత నభినయిస్తున్న శిల్ప శివంగిలా లేచింది. ''నువ్వు ఆరేడు నెలల క్రిందట నాకు ట్యూబెక్టమీ చేశావు కదూ ?'' డాక్టరు ఒక్కక్షణం తడబడి వెంటనే సర్దుకుంది. ''వి.సెస్ రావ్ ! మీరు అర్థం లేకుండా మాట్లాడి నన్ను అవమానిస్తున్నారు. ఇప్పుడే మిమ్మల్ని బయటకి గెంటిస్తాను'' అంటూ బెల్ నొక్కబోయింది.

మెరుపులా ఆబెల్‌ని ఇవతలికి జరిపేసింది శిల్ప ఆ ప్రోసెస్‌లో దాని కనెక్షన్ కూడా తెంపేస్తూ. పర్సులోంచి ఇండియన్ డాక్టరిచ్చిన రిపోర్టు, చాకు బయటకి తీసింది. రిపోర్టు ఆమె మీదకి విసిరేసింది.

''డాక్టర్ ! నాకు పుట్టి బుద్దెరిగిన తరువాత జరిగిన మొదటి ఆపరేషను నీ చేతులమీద. ఇది నువ్వే చేశావనటంలో సందేహం లేదు. కాని నీ నోటి





డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

యు. ఆర్. – పత్తేనవల్లి

నాకు మెన్‌సెస్ అయినపుడు ఏడు, ఎనిమిది రోజులు అవుతుంది. మూడురోజులే అవదు. దీనికి కారణం ఏమిటి? దీనివల్ల నేను చాలా బాధ పడుతున్నాను. నాకు 3 రోజులే అయ్యేట్లు మీ సలహా కోరుతున్నాను?

★ మీరు లేడీ డాక్టరు వద్ద పరీక్ష చేయించుకొని, వారి సలహా ప్రకారం కొన్నిమాత్రలు రోజుకి ఒకటి వంతున తీసుకోవలసి ఉంటుంది. సాధారణంగా వారు ఒవ్రాల్, ఓవ్యులెన్, గైనోవ్లార్ వంటి మాత్రలు రోగికి తగినట్లు వాడటం జరుగుతుంది.

ఆర్. ఎస్. బి. – మచిలీపట్నం

నేను ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాను. ఆపరేషన్ చేయించుకున్న తరువాత పూర్తిగా బలము తగ్గిపోయి నీరసముగా వుంటున్నది. నేను లావు అగుటకు ఏమి చేయవలెను? ఆడవాళ్ళు ఆపరేషన్ చేయించుకొనిన తరువాత లావుగా అవుతున్నారు. కాని నేను ఎందుచేత సన్నముగా అవుతున్నాను? శరీరమునకు కావలసిన పోషక పదార్థములన్నియు తీసుకొనుచున్నాను. లావు అగుటకు ఏమైనా మందులు వాడవలయునో తెలుప ప్రార్థన.

★ ట్యూబెక్టమీ ఆపరేషన్‌కీ సన్నబడటానికీ సంబంధములేదు. కొందరు స్త్రీలు ట్యూబెక్టమీ ఆపరేషన్ తర్వాత లావు అయ్యాము అని అను కోవటం జరుగుతున్నది. కాని వాస్తవానికి అది నిజం కాదు. వయస్సు మీరిన వారిలో సహజంగా లావు రావటం జరుగుతుంది. ఆపరేషన్ చేయించుకొన్న తర్వాత ఏ పనీపాటు లేకుండా పూర్తి రెస్టు తీసుకొన్నా లావయ్యే అవకాశం ఉంటుంది.

మీరు క్రమేపీ సన్నబడుతూ ఉంటే ఎక్స్‌రే, మలపరీక్ష మొదలయినవి చేయించుకొని నిపుణులైన వైద్య సలహా పొందటం అవసరం. ఏదో ఆపరేషన్ జరిగింది. ఏదో పోగొట్టుకొన్నాం అనే భ్రాంతి లేకుండా చూసుకోవటం అన్నిటికన్నా ముఖ్యం.

కె. ఎస్. ఆర్. – వంబూరు

నా వయస్సు 21 సంవత్సరములు. ఐదు సంవత్సరముల నుండి వేసవికాలంలో తలనెప్పి వస్తుంది. ఎడమ కన్నుకు పైగా ఎక్కువ నెప్పి వస్తుంది.

★ వేసవికాలంలో సూర్యరశ్మి తీక్షణవల్ల తలనెప్పి రాగల అవకాశం ఉన్నది. కొందరికి ఒక వైపున మాత్రమే తలనెప్పి రావటం సహజం. ఈ లక్షణం ఉన్నవారు వేసవికాలంలో ఇంట్లో ఉన్న సమయంలో కూడా నల్ల అద్దాల కళ్ళజోళ్ళు వాడటం మంచిది. మందులు వాడటం అంతగా మంచిది కాదు. ఆస్పిరిన్ మాత్రలు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగిస్తాయి. నెప్పి ఎక్కువగా ఉన్న వారు సైమెటిల్, నోవాల్జిన్ వంటి మాత్రలు వాడవచ్చును.

జి ఆర్. – మద్రాస్

నా నుదుటిపై అంగుళము నిలువున పచ్చ బొట్టు వున్నది. చిన్నతనములో నుదుటిపై దెబ్బ తగిలినదట. ఈ మచ్చ, పచ్చబొట్టు వలన నా ముఖము అసహ్యముగా వున్నది. వీటిని ప్లాస్టిక్ సర్జరీ వలన తొలగించ వచ్చునా? ఈ ప్లాస్టిక్ సర్జరీ ఎక్కడ చేస్తారు?

★ స్కిన్ గ్రాఫ్టింగ్ చేయటం వల్ల ఈ మచ్చపోయే అవకాశం ఉన్నది. మెడికల్ కాలేజీలతో సమన్వయింపబడిన ఆస్పత్రులలో ఈ చికిత్స చేయటం జరుగుతుంది. తొడమీది చర్మాన్ని ఈ స్కిన్ గ్రాఫ్టింగుకిగాను వాడతారు. ★

మీదుగా వినాలనుంది. నువ్వు నిజం చెప్పకపోతే విన్నేం చేస్తానో నాకే తెలియదు. ఇది సౌండ్‌ప్రూఫ్ రూమ్ కదా! నువు అరిచి మొత్తుకున్నా ఎవరికీ విన్పించదు. అలాగే నువు నిజం చెప్పినా ఎవరికీ విన్పించదు. నీ కెరియర్‌కి భంగమూ రాదు.'' రెండు క్షణాలు ఊపిరి తీసుకోవటాన్కి ఆగింది. ''డాక్టర్! దీనిమూలంగా నా భర్త నన్ను వదిలేశాడు. నాకు భర్త లేని జీవితం లేదు. ఎందుకంటే లవర్ తరువాత లవర్‌ని డ్రెస్‌లాగా మార్చే స్వచ్ఛశ్వేత జాతీయులం కాదు కనుక! నల్లవాళ్ళం కనుక!

చెప్పు! నిన్ను చంపినా నాకొచ్చే నష్టం లేదు. పోవలసినదంతా ఎలాగూ పోయింది. చెప్పు!'' టేబుల్‌మీదుగా ముందుకి వంగింది శిల్ప.

ఆమె కళ్ళల్లో డెస్పరేషన్ చూసి బెదిరి పోయింది. బియ్యాట్రిస్. ''చేశాను! కాని అది నా స్వంత ఇచ్ఛకాదు. అది నా అధికారుల ఆర్డర్లు.'' ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా చెప్పేసింది.

తను వినగోరిన నిజం విన్నాక శిల్పకి ఒక్క క్షణం ఏమనటానికి మాటలు రాలేదు. కొద్ది క్షణాలు ఆమెవంకే చూస్తూ నిల్చుంది. చాకు పర్సులో పెట్టుకుంటూ ఆవేశంలేని స్వరంతో అంది. ''మీరు తెల్లవాళ్ళమని చెప్పుకోవటానికి సిగ్గులేదూ! మతిలేని మీ ఈ ఉన్మాదంలో నాలా ఎంతమంది జీవితాలు నాశనం చేస్తున్నారో! ఏదైనా మిరకిల్ వల్ల మీ దేశం మొత్తం ఒక్కుమ్మడిగా కారునలుపుగా మీరు హేళనచేసే నీగ్రోలకన్నా నల్లగా అయిపోతే ఎంత బాగుంటుంది!''

వెనక్కి తిరిగి టాక్సీలో ఇంటికొచ్చేసింది.

''ఏమండీ! దీనికి నేనేవిధమైన సాక్ష్యాధారాలు తీసుకురాలేను. మీకు నా మాటల్లో సత్యం కన్పించి నన్ను నమ్మితే మీకు దూరమైనా ఆ సంతృప్తి మాత్రం మిగుల్తుంది. నమ్మకపోతే నా ఖర్మ అనుకుంటాను.''

వెనక్కి తిరిగి వెళ్ళిపోబోయింది శిల్ప. ఈ విషయం భర్తకి చెప్పాలన్న ఆలోచన ఆమెకు అప్పటివరకు శక్తి నిచ్చింది. అది పూర్తవగానే పదిరోజుల మనోవ్యధ! నిద్రాహారాలలేమి ఆమెపై ఒక్కుమ్మడిగా దాడిచేశాయి. గుమ్మం పట్టుకున్న చేయి వదలగానే, కళ్ళు చీకట్లు కమ్మగా దబ్బుమని పడిపోయింది.

అప్పటివరకు నిశ్చేతనంగా, నిస్తేజంగా వింటున్న రాజీవ్ పరుగున వచ్చి ఆమెను ఒళ్ళోకి తీసుకున్నాడు. ఎన్నో ఏళ్ళ తరువాత అతని కళ్ళు మళ్ళీ వర్షిస్తున్నాయి. తనకి పున్నామ నరకం లభిస్తుందని కాదు! నిర్దోషి అయి కూడా తన ప్రియసఖి తనవల్ల భరించిన హింస గుర్తొచ్చి!

రెండు నిమిషాలలో కళ్ళు తెరిచిన శిల్ప అతని కన్నీళ్ళు తుడవబోయింది. ఆ చేతిని, రెండవ చేతిని అందుకొని దోసిలిగాచేసి అందులో ముఖం దాచుకున్నాడు. ''ఈ జన్మకి నీకు ముఖం చూపించలేనన్నట్లుగా'' పొంగుతున్న కన్నీటి మధ్య అన్నాడు. ''శిల్పా! నీకు నేనూ నాకు నువ్వూ! మనమధ్య మరెవరూ వద్దు. ఇంకో పదిరోజుల్లో నువ్వు కొంచెం కోలుకోగానే ఇండియా వెళ్ళిపోదాం!''

''బ్రిటిష్ ఎయిర్ వేస్''లో ప్రయాణించటానికి కూడా ఇష్టపడలేదు రాజీవ్. ''ఎయిర్ ఇండియా'' విమానంలో కిటికీ దగ్గర కూర్చుంది శిల్ప. విమానం పైపైకి మేఘాలలోకి ఎగురుతుంటే కనుమరుగవుతున్న ఆ నేలను చూస్తూ భర్త భుజంపై తల వాల్చింది. అనురాగపూరితంగా ఆమె భుజాల చుట్టు చేయివేసి మరింత దగ్గరగా జరిగాడు రాజీవ్.

తానెరుగని మాతృత్వాన్ని ఇంకెప్పుడూ పొందలేననే విచారంకంటె, చవిచూసిన భర్త సహచర్యం చేజారిపోకుండా కాపాడుకోగల్గిన ఆనందమే ఎక్కువగా వుంది శిల్ప మనసులో! ★

సీరియల్

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

డాక్టర్ రోజా సుజాతా ఎదురెదురుగా కూర్చొని మాట్లాడుకొంటున్నారు. వీళ్ళిద్దరి పరిచయం చిరలదాకా వచ్చింది. డాక్టర్ రోజా చాలా తెలివైనది. పేషెంట్సును ఎలా లొంగదీసుకోవాలో తెలుసు. ముందు సుజాతను చూసినప్పుడు రోజా ముభావంగా ఉంది. ఆమెలో సంచలనం రేగినట్టు స్పష్టంగా తెలిసిపోయింది ఆ రోజంతా టెన్షన్‌లో ఉన్నట్టు కన్పించింది. ఉదయంనుంచీ సుజాతపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నది. సుజాతకు రోజామీద నమ్మకం కలగడం ముఖ్యం. అదే ట్రీట్‌మెంట్‌కు సహాయకారిగా ఉంటుంది. డాక్టర్ రోజా అందులో విజయం సాధించినట్టే కన్పిస్తుంది. ఇంత త్వరలో రోజా. .

సుజాత నవ్వడం విన్పించింది.

రోజా ఏదో అంది. దానికామె హాయిగా నవ్వుతూంది. ఆమెతోపాటు రోజా నవ్వింది.

"స్ప్లెండిడ్! యూ హేవ్ డన్ ఎ వండర్‌ఫుల్ జాబ్!" లోలోపల అనుకుంటూ శరత్‌బాబు తలుపు తోసి లోపలికి ప్రవేశించాడు. స్ప్రింగ్‌డోర్ ఊగుతూ ఉంది రోజా లేచి నిలబడింది. ఆమెను చూసి సుజాత కూడా లేచి నిలబడింది.

"కూర్చోండి. ఎందుకు లేస్తారూ!" చెయ్యి ఊపుతూ శరత్‌బాబు వచ్చి తన ఛైర్లో కూర్చున్నాడు.

"ఎలా ఉన్నారు ?"

"ఫైన్!" అప్రయత్నంగానే అన్నది సుజాత ఆమెలో వచ్చిన మార్పు డాక్టర్ను చకితుడ్ని చేసింది చాలా రిలాక్స్‌డ్‌గా ఉంది. ముఖ కండరాల్లో ఎక్కడా బిగువులేదు ప్రశాంతంగా ఉంది. తుఫాన్ రాబోయే ముందున్న ప్రశాంతతేమో ననిపించింది డాక్టర్ శరత్‌బాబుకు సుజాత ముఖంలో వచ్చిన మార్పు, చూస్తుంటే డాక్టర్ రోజాకు చాలా దగ్గరగా వచ్చినట్టుగా ఉంది. ఇద్దరిలో పోలికలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి. డాక్టర్ శరత్‌బాబు ఆలోచనలోపడి అంతర్ముఖుడైపోయాడు.

"సార్! సుజాత ఇహ వెళ్ళొచ్చనుకుంటాను!" అన్నది రోజా.

"ఊఁ! యస్; యస్. ఆమె వెళ్ళొచ్చు! నర్స్!" శరత్ ఎక్కడికో సాగిపోతూన్న ఆలోచనా ప్రవంతిలోనుంచి బయటపడి నర్స్‌ను పిలిచాడు.

"నే వెళ్ళి సుజాతను పంపించివస్తా!" అంటూ డాక్టర్ రోజా లేచి నిలబడింది.

డాక్టర్ రోజా తిరిగివచ్చేసరికి అర్ధగంట పట్టింది.

"ఇంతసేపు ఆమెతోనే ఉన్నావా డాక్టర్!" అడిగాడు శరత్‌బాబు.

ఆమె ముఖంలో వచ్చిన మార్పును, ఆమె అది దాచుకోవడానికి చేసిన ప్రయత్నమూ శరత్‌బాబు పసికట్టాడు.

"ఏదో మాట్లాడుతూ కూర్చోపెట్టింది!"

"ఏదో మాట్లాడటం ఏమిటి ? ఆమె ఏమి మాట్లాడినా ఏంచేసినా మనం నోట్ చేసుకోవాలి! అదే మన మెటీరియల్. విశ్లేషణ చేసి మనం చికిత్సా విధానాన్ని నిర్ణయం చేసుకొంటాం. మానసిక రుగ్నతలను నయం చేయడానికి మన వస్తుసామాగ్రి ఇదే –"

"ఐ నో యిట్ డాక్టర్! నాకు తెలుసు!"

డాక్టర్ శరత్‌బాబు ఖంగుతిన్నాడు. ఆమె తొణక్కుండా బెణక్కుండా బాస్‌కేసి చూసింది.

తను అవివేకంగా మాట్లాడాడేమోనని శరత్‌బాబు బాధపడ్డాడు. యం. డి. చేసి తన దగ్గర మూడేళ్ళ అనుభవం సంపాదించిన డాక్టర్ రోజాతో ప్రాథమిక విషయాలను గురించి అలా మాట్లాడవలసిందిలేదు తను.

"డాక్టర్ రోజా! నువ్వీ కేసును టేకప్‌చేస్తే బాగుంటుంది. నువ్వు చేయగలవని నాకు నమ్మకంగా ఉంది!" చేసిన తప్పుకు పరిహారం చెల్లిస్తున్నట్లుగా అన్నాడు శరత్‌బాబు.

"చేద్దామనే ఆమెతో ఇంత చనువుగా ఉన్నాను. బట్ – బట్ – ఐ కాంట్ – ఐ డోంట్ – నా వల్ల కాదు. అసలు నాకిష్టంలేదు!" డాక్టర్ రోజా గిర్రున వెనక్కు తిరిగి మెరుపులా వెళ్ళిపోయింది.

శరత్‌బాబు నిర్వీర్యుడయిపోయాడు! కొద్ది క్షణాలు అతడి మెదడు మొద్దుబారిపోయింది

డాక్టర్ రోజా ఏనా ఇలా మాట్లాడింది ? అందులోనూ తన ముందు! అడిగితేగాని పెదవి విప్పని రోజా ఇలా ఎలా మాట్లాడగలిగింది. తను గట్టిగా చూస్తే వణికిపోయే రోజా తనను ధిక్కరించి పోవడమా ? సంథింగ్ రాంగ్ సంవేర్! ఎక్కడో ఏదో లోపం ఉంది! మతిచెడిన వాళ్ళతో వేగివేగి రోజా మనసు మాడిపోయిందా ? పిచ్చివాళ్ళలో వాగి వాగి మతి భ్రమిస్తున్నదా ? ఆ మాటకొస్తే తను సీనియర్ వందలకొద్ది పిచ్చివాళ్ళతో – అలా అయితే – అయితే ...

"బాయ్! బాయ్!" ఎంత కేకవేశాడో అతనికే తెలియదు.

"సార్!" చేతులు కట్టుకుని నిలబడ్డాడు బాయ్.

"ఎక్కడ చచ్చావురా ?"

"ఇక్కడే –"

"ఏడ్చావ్ ? కూల్‌డ్రింక్ పట్టుకురా."

"కూల్‌డ్రింకా, టెంకాయ నీళ్ళా సార్ ?"

"నీ తలకాయ నీళ్ళు! ఏదో ఒహటి పట్టుకురా. ఊ క్విక్!" శరత్‌బాబు కుర్రాడిని కసురుకొన్నాడు.

ఐదు నిముషాల్లో బాయ్ కొబ్బరి బొండాం నీళ్ళు గ్లాసులో పోసుకొని స్ట్రావేసి తీసుకొచ్చాడు.

స్ట్రాతో కొబ్బరినీళ్ళు పీలుస్తూ బాయ్‌ను చూసి నవ్వుకున్నాడు. వీడికి ఇట్లాంటి ఇబ్బందులేమీ వుండవులే అనుకొన్నాడు శరత్‌బాబు.

మధ్యాహ్నం భోంచేసి కునుకుతీయడానికి ప్రయత్నించాడు శరత్‌బాబు. కాని నిద్రపట్టడం లేదు. సుజాత కేసును గురించిన ఆలోచనలతోనే బుర్రంతా నిండిపోయివుంది.

ప్రసాదు మామగారితో తిరిగి వచ్చేలోపున సుజాతకు మరో టెస్ట్ చేయాల్సివుంది. సెమాంటిక్ డిఫరెన్షియల్ టెస్టుతో ఆమె పర్సనాలిటీ ఏమిటో తేలిపోతుంది. ఆమె వ్యక్తిత్వం తెలిశాక మిగతాది చాలా శుళువైన పనే. వెరీ సింపుల్. ఆమెను హిప్నోసిస్‌లో ఉంచితే తుది ఘట్టానికి రంగం సిద్ధమవుతుంది సుజాత బయటపడుతుంది. షి విల్ కం అవుటాఫిట్! షి విల్! ఒక అమాయక ప్రాణికి పునర్జన్మ ప్రసాదితమవుతుంది. స్నేహ ధర్మం నెరవేరుతుంది.

స్నేహమేరా జీవితం – ఛ! ఛ! ఇదేదో సినిమా పాట. శరత్‌బాబు తనలో తనే నవ్వుకొన్నాడు. బెడ్‌మీద అటు ఇటు దొర్లాడు. దిండు మడిచి తల కింద దూర్చుకొని నిద్రపోవడానికి ప్రయత్నించాడు. ఊహూ! కుదరటంలేదు. రావడంలేదు. లేచి కూర్చున్నాడు. నాయర్ని పిలిచి టీ చేయించుకొని తాగాడు. ముఖం కడుక్కుని బట్టలు మార్చుకునే

జరిగిన కథ – 21 : శివప్రసాద్‌కి ఇంతకుముందే పెళ్ళయిపోయిందనీ, ఆమె పేరు సునందనీ, పుష్కర స్నానాలకు వెళ్లి కృష్ణానదిలో మునిగిపోయిందనీ, అప్పట్నుంచీ పిచ్చివాడయ్యాడని చెప్తాడు శరత్ సుజాతకు తనకింకా పెళ్లి కాలేదనికూడా చెప్తాడు. ప్రసాద్‌కి పిచ్చి అని నమ్మించి సుజాతను మద్రాసు తీసుకొచ్చి అసలు పిచ్చిదైన ఆమెకు అసలయిన ట్రీట్‌మెంట్ సాగిస్తుంటాడు శరత్. సుజాత తండ్రిని పిల్చుకురమ్మని శరత్ శివప్రసాద్‌ని పంపుతాడు.

సరికి నాలుగున్నర అయింది. అరగంట ముందే క్లినిక్‌కు బయలుదేరాడు,

కన్సల్టింగ్ గదిలో కాలుపెడ్తూనే ఆగిపోయాడు ! విస్తుపోయి చూస్తూ నిలబడ్డాడు. ! రోజా అప్పుడే డ్యూటీకి వచ్చేసిందా ? ఎప్పుడొచ్చింది? అసలు ఇంటికే వెళ్ళలేదా ? రోజా వుదయం తనతో ప్రవర్తించిన తీరుకు ఏం బాధపడుతున్నదా ? పశ్చాత్తాపంలో కుమిలిపోతూందా ? హైలీ సెన్సిటివ్ గరల్. వెన్నలాటి మనసు. పూర్ గరల్. ఇందులో తను అంతగా బాధపడాల్సిందేముంది ? అసలు తప్పు తనదే. తొందరపడ్డాడు.

ఆమె తలవంచుకొని కేస్ హిస్టరీ షీట్సు చూస్తూ కూర్చొన్నది. శరత్‌బాబు మెల్లగా వెళ్ళి ఆమె వెనక నిలబడ్డాడు. సుజాతకు సంబంధించిన ఫైల్ తెరచి శ్రద్ధగా చదువుతూంది. సుజాత కేస్ తనే టేకప్ చేయాలని రోజా ఉద్దేశ్యం కావచ్చు. తన నిర్ణయాన్ని మార్చుకొని ఉంటుంది. డాక్టర్ శరత్‌బాబు వంగి చూస్తూ ''మిస్ రోజా ! కేసు పూర్తిగా అర్థం కావాలంటే మొదట్నుంచీ అధ్యయనం చేయాలి. ప్రసాదు రాసిన ఉత్తరాల దగ్గర్నుంచీ మొదలుపెట్టు. అవన్నీ మొదటి వాల్యూం బ్లూ ఫోల్డర్‌లో ఉన్నాయి !'' అన్నాడు.

''ఆయన మీకు ఉత్తరాలు రాశాడా ?'' ఆమె తల ఎత్తకుండానే అన్నది.

''గుడ్ ఈవెనింగ్ సర్ !''

శరత్‌బాబు గిర్రున తిరిగాడు. నిశ్చేష్టుడయి చూస్తూ నిలబడిపోయాడు !



మబ్బుల చాటునుంచి వస్తూన్న చంద్రుని వెన్నెల్లా డాక్టర్ రోజా లోపలకొస్తూ కన్పించింది ! మరి ఈమె ఎవరూ ? ఇంకెవరూ ? ఆమె ! శరత్‌బాబు తిరిగి ఆమెకేసి చూశాడు.

''గుడ్ ఈవెనింగ్ డాక్టర్ రోజా'' సుజాత టేబుల్ ముందునుంచి లేచి శరత్‌బాబుకు డాక్టర్ రోజాకు మధ్యన వచ్చి నిలబడింది.

శరత్‌బాబు వాళ్ళిద్దర్నీ మార్చి మార్చి చూశాడు. అనూహ్యమైన సారుప్యత. అద్భుతమైన ఐడెంటిటీ ! శరత్‌బాబు విస్తుపోయాడు. సుజాతలో క్షణక్షణానికి వస్తున్న మార్పు శరత్‌ను ఆశ్చర్యంలో ముంచివేస్తున్నది. వేషభాషల్లో హావభావాల్లో సుజాత రోజాను అనుకరించడానికి ప్రయత్నిస్తూంది. అంతకుముందు జడ వేసుకునే సుజాత సరిగ్గా రోజా వేసినట్టే ముడి వేసుకొని హెయిర్‌స్టైల్‌ను దిద్దుకొన్నది. రోజా కట్టిన చీరలాంటిదే కట్టుకొన్నది. బ్లౌజ్ కూడా ఒకటిగానే ఉంది. పసుపుపచ్చని చీరకు సింధూర వర్ణపు అంచు, అదే రంగు బ్లౌజ్‌కు చేతుల దగ్గర లేత గులాబి రంగు పట్టీ – ఇద్దరి డ్రస్సూ ఒకటిగానే ఉంది. సుజాత రోజాను ముమ్మూర్తులా అనుకరిస్తూంది. ఎందుకూ ? ఆ గాథలేమిటి ? ఆ అంతరాంతరాల అనుబంధమేమిటి –

''టి నగర్‌నుంచి పిచ్చయ్య చౌదరొచ్చాడు డాక్టర్ !'' డాక్టర్ రోజా చెప్పింది.

''ఎవరూ ?'' శరత్‌బాబు భృకుటి ముడుచుకొంది.

''అదే. ఆడిటర్ హెల్యూసినేషన్ కేసు. పాత కేసే డాక్టర్ !'' రోజా చెప్పింది.

''ఓ. ఐసీ !'' టేబుల్ వెనక్కొచ్చి తన రివాల్వింగ్ కుర్చీలో కూర్చున్నాడు శరత్‌బాబు.

''అంటే?'' రోజాను చూసి అడిగింది సుజాత.

''నేచెప్తాను. మీరిద్దరూ ఇలా వచ్చి కూర్చోండి !'' కుషన్ సీట్లో కదిలాడు శరత్‌బాబు.


ఇద్దరూ వచ్చి ఎదురుగా కూర్చున్నారు.

సైడ్ రాక్‌లోనుంచి వచ్చ అట్టవున్న ఫైల్ తీసి తెరిచాడు డాక్టర్ శరత్‌బాబు.

''ఈ పిచ్చయ్య చౌదరి, రేప్ – ''

''రేప్ చేశాడా ?'' సుజాత ముఖం వెలవెలపోయింది.

''కాదు. రేప్, క్రైం సినిమాలుతీసి డబ్బు సంపాదించాడు. సైకలాజికల్ కథ ఒకటి సినిమా తీసి ఉన్నది పోగొట్టుకుని దివాళా తీశాడు. అప్పట్నుంచీ యీ వ్యాధి పట్టుకొంది. అతనికి వింత వింత గొంతులు వినిపిస్తూ ఉంటాయి. అతడ్ని ఎవరెవరో బెదిరిస్తున్నట్టు, తిడుతున్నట్టూ



వినిపిస్తూ ఉంటుంది. తమాషా ఏమిటంటే తన పిక్చర్లలో హీరో వేషాలు వేసినవాళ్ళు విలన్ల్లా మాట్లాడటం అతనికి వినిపిస్తుంది. హీరోయిన్లు బండ బూతులు తిట్టున్నట్టుగా వినిపిస్తుందట యీ పిచ్చయ్య చౌదరికి – ''

శరత్‌బాబు అలా చెప్తూనే వాళ్ళిద్దరినీ పరిశీలనగా చూస్తున్నాడు. గబగబారాసేస్తున్నాడు. వాళ్ళిద్దరికి ఉన్న సారూప్యత, తేడాలు, హావభావ ప్రదర్శనలు ఒకే రకంగా ఉన్న లక్షణాలు, నోట్ చేసుకుపోతున్నాడు.

''వాళ్ళమ్మా నాన్నకు ముందే తెలుసా ?'' శరత్‌బాబు రాస్తున్న బాల్‌పెన్ జారవిడిచాడు! సుజాతమీదే అతని దృష్టి కేంద్రికరించబడి ఆగిపోయింది.

''పిచ్చయ్యా అని పేరు పెట్టుకొన్నారు. వాళ్ళకు కొడుకు పిచ్చివాడవుతాడని ముందే తెలుసా?'' సుజాత మళ్ళీ అన్నది.

అంతలావు డాక్టరూ అన్నుపట్టిపోయాడు !

ఇది పిచ్చి ప్రశ్నా ? మంచి ప్రశ్నా ? మామూలు వాళ్ళంటే ఇదో జోక్! కాని సుజాత అంటే ?

అమ్మా, నాన్నా – పేరు పెట్టడం ? దేన్ని సూచిస్తున్నది ? అంటే ఆమె శైశవ దశ బాల్య దశలను గురించి ఆలోచిస్తున్నదన్నమాట. చిన్ననాటి సంఘటనలను గుర్తు చేసుకోవడానికి ఆమె మస్తిష్కం ప్రయత్నిస్తుంది. గుడ్–గుడ్ సింప్టం. శుభ సూచకం ! సుషిప్తావస్థలో అణిచిపెట్టబడిన స్పందనలు చేతనలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నాయి. మనసు అగాధాల్లో నిక్షిప్తమయిన అనుభవాలను ఉపరితలంమీదకు లాక్కురావడానికి ఆమె ప్రయత్నిస్తూంది. ఆమెలో సంఘర్షణ ప్రారంభమయింది. పెల్లుబుకుతున్న సంక్షోభానికి కారణం అదే – అదే – సెలయేటి వెల్లువలా సాగుతున్న శరత్‌బాబు ఆలోచనా ప్రవంతి ఆగిపోయింది.

''పిచ్చయ్య పిచ్చివాడు !''

సుజాతను చూసి వచ్చే నవ్వును ఆపుకోవడానికి

మ న సు క థ

ప్రయత్నించింది రోజా.

రోజాను చూస్తూ సుజాత పెదవులు బిగబట్టి నవ్వసాగింది. సరి–సరి – పెదవులు విడిపోయాయి. మెల్లగా సన్నగా మొదలయిన ఆమె నవ్వు రాను రాను పెద్దదిగా ప్రవాహంలా సాగిపోతూంది. ఆమె విరగబడి నవ్వసాగింది. వెర్రిగా నవ్వసాగింది. ఆమె నవ్వులతో ఆనంద నిలయం ప్రతిధ్వనించిపోతూంది. దూరంగా వినిపిస్తున్న సముద్రపు ఘోషలో సుజాత కంఠధ్వనులు కలసిపోతూన్నాయి !

డాక్టర్ రోజా లేచి సుజాతను పట్టుకొని ఊపుతూ ''సుజాతా ! సుజాతా !'' అని ఎలుగెత్తి పిలిచింది.

ఆమె వికటాట్టహాసం ఆగిపోయింది.

భయంకర నిశ్శబ్దం ఆవరించింది.

కుర్చీలో జారగిలబడివున్న ఆమె శరీరం హఠాత్తుగా ముడుచుకుపోయింది. మరుక్షణంలో ముల్లుకర్రతో పొడిచిన సర్పంలా ఆమె శరీరం ఉద్రేకాన్ని పొందసాగింది. ఆమె శరీరం కుర్చీలో

> ### కోరిక
>
> ఆకాశం 'స్టేజి' మీంచి
> సూరీడు
> 'అరుణరాగం' ఆలపిస్తే
> పల్లవించిన
> ప్రకృతి –
> కిరణ చరణాలతో
> చైతన్య సంగీతం
> పాడుతుంది !!!
>
> — రామసూరి

నిటారుగా సాగింది. వెన్ను వెదురుకర్రలా నిలిచింది. కుర్చీలో నిటారుగా కూర్చున్నది. శరీరంమీద రోమాలు నిక్కపొడుచుకొన్నాయి. ఆమె ముఖం కండరాలు బిగిసిపోతూన్నాయి. కనుగుడ్లు ఉబికి ఉబికి పొడుచుకువస్తున్నాయి.

''సుజాతా ! సుజాతా !!''

డాక్టర్ శరత్‌బాబు తను కూర్చున్న కుర్చీని తోసేస్తూ లేచాడు. మెరుపులావచ్చి సుజాతను పట్టుకొన్నాడు.

అతడు తోసివేసిన రివాల్వింగ్ ఛైర్ ఇంకా గిర్రున తిరుగుతూనే ఉంది !

28

ఉదయం ఎనిమిది గంటలయింది.

ఆనంద నిలయం క్లినిక్‌లో డాక్టర్ రోజా సుజాత కేసు గురించి బాస్‌తో చర్చిస్తూ కూర్చొని ఉంది.

''ఐ థింక్ ఇటీజ్ ఎ ప్యూర్ సిజోఫ్రినియా కేస్ !'' అన్నది రోజా.

''బట్ ఇటీజ్ ఎ కాంప్లికేటడ్ వన్ !' సిగరెట్ పీక యాష్‌ట్రేలో నొక్కుతూ అన్నాడు శరత్‌బాబు.

''ఇప్పుడామె పరిస్థితి చాలా క్రిటికల్‌గా ఉంది !'' సాలోచనగా అన్నది రోజా.

''అవును! ఆమె స్థితి తీవ్రస్థాయి చేరుకొంది. అంత్య దశ చేరుకొంది. ఆలస్యమయితే చేయి జారిపోవచ్చు !''

''ఆలస్యం ఎందుకూ? హిప్నాసిస్ ప్రయోగించి చివరి ప్రయత్నం చేస్తే మంచిదేమోననిపిస్తుంది నాకు !''

''దానివల్ల సత్వర ఫలితం ఉండొచ్చు ! లేకపోవచ్చు ! ఐ డోంట్ వాంట్ టు టేక్ చాన్స్‌స్ విత్ హర్ !''

''ఒక ప్రయత్నం చేస్తే ఇంతకంటే జరిగే నష్టమేముంది ?'' రోజా శరత్‌బాబు అభిప్రాయం కోసం ఎదురు చూసింది.

మేము రోజుకు 7,00,000 నోవీనో బ్యాటరీలు తయారు చేస్తాము! అంటే మొత్తం 10,50,000 వోల్టుల గొప్ప శక్తి...



లేక మీ ఇంటికి సరఫరా చేయబడే వోల్టేజీకి 4,200 రెట్లు.

ఆశ్చర్యం గొల్పే ఈ అంకెలు...మిమ్ము దిగ్భ్రమం చేయడానికి కాదు. కాని, మీ జీవితాలలో వెలుగులు నింపడంలో మేము నిర్వహించే పాత్రను గురించి మీకు స్పష్టంగా తెలియ చేయడానికే.
కేవలం ఈ అంకెలను గురించి మాట్లాడంతో మా కథ పూర్తి కాదు...ఎందుకంటే మీరు ముఖ్యంగా తెలుసుకోవాల్సింది మేము బ్యాటరీలను ఎలా ఉత్కృష్టంగా తయారు చేస్తామన్న విషయం ముఖ్యంగా, ప్రపంచ ప్రసిద్ధమైన నేషనల్, జపాన్ వారి సహకారంతో ఇండియాలో అత్యాధునికమైన ఒక ఫ్యాక్టరీలో తయారైనది నోవీనో బ్యాటరీ ఫలితం?
ఈ క్షేత్రంలో అగ్రగణ్యులుగా గుర్తింపబడిన వారి సాంకేతిక జ్ఞానం మాకు లభ్యమయింది ముడి పదార్థాలను ఎన్నుకొనే దశ నుండే ప్రారంభ మవుతుంది మా అత్యంత కఠోర నాణ్యతా నియంత్రణ.
ఇది ఒక ప్రత్యేకతే మరి. తయారీలో దాదాపు 35 ముడి పదార్థాలు మరియు 117 వేర్వేరు భాగాలు ఉపయోగించబడుతాయి ఇందులో ప్రతిదీ ఖచ్చితమైన ప్రమాణాలకు సరితూగేదే ఎసెంబ్లీ లైనులో మా 67 టెస్టింగ్ పాయింట్లు 1100 కంటే ఎక్కువ నిర్దుష్ట అంశాలను పరీక్షిస్తాయి. ప్రతి ఒక బ్యాటరీ విడిగా పరీక్షించబడుతుంది. దేశంలోని అత్యంత ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రతి చిన్న విషయంలో జాగ్రత్త తీసుకోబడుతుంది.

కాని, మాకు మరింత ప్రత్యేకతను చేకూర్చేది కలిసికట్టుగా పనిచేసే మా విశేషజ్ఞుల బృందం. వీరు శక్తి సంపన్నమయిన లాభాలతో కూడిన అత్యంత ఉత్కృష్ట బ్యాటరీలను తయారు చేయడానికి దీక్ష పూని పని చేస్తున్నారు.

ఇవి ఎక్కువకాలం మన్నుతాయి.
నిల్వ వుంచినా ఎక్కువకాలం పనిచేస్తాయి.
లీకేజి లేకుండా వుండేలా చక్కగా సంరక్షింపబడినవి ఏ ఇతర బ్యాటరీతో పోల్చినా ఇవి ఏకరీతి నాణ్యత కల్గివున్నాయి.

మేము రోజుకు 7,00,000 నోవీనో బ్యాటరీలు ఎలా తయారు చేస్తామో, ప్రతి బ్యాటరీ ఎలా అనేక పరీక్షలకు గురి అవుతుందో తెలియజేశాం. కాని ఇది ఎలా గొప్ప కాంతితో పని చేస్తుందో మీరు స్వయంగా చూడాల్సిందే మరి!

లఖన్‌పాల్ నేషనల్ లిమిటెడ్
బరోడా, గుజరాత్
నేషనల్ జపాన్ వారి సహకారంతో ఒక ఉమ్మడి సంస్థ.



నోవీనో
మరింత మేలైన బ్యాటరీ.

SISTA S-LNL-243/82 TEL

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి

★ ప్రతీ కార్టూన్ <u>వెనుక</u> కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా <u>క్లుప్తంగా</u>వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ <u>మీద</u> పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలాబిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకు ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు - బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవదని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

- సం॥

మనసు కథ

"గణితంలా, భౌతిక, రసాయనశాస్త్రాల్లా మానసికశాస్త్రం అభివృద్ధికాలేదు. ట్రయిల్ అండ్ ఎరర్, హిట్ అండ్ రన్‌లా మనమేదో చేసుకుపోతున్నాం అంతే! వృత్తానికి చుట్టుకొలత తెలిస్తే దాని కేంద్ర బిందువు ఎక్కడుందో తెలుసుకోవడానికి గణితశాస్త్రంలో సిద్ధాంతాలు ప్రతిపాదించబడి వున్నాయి. అలాగే భౌతికశాస్త్రంలో బాహ్య లక్షణాలనుబట్టి మూలధాతువు గుణాలను నిర్ణయించవచ్చు! కాని యీ మానసికశాస్త్రంలో అంతటి విజ్ఞానాన్ని మనం ఇంతవరకూ అందుకోలేదు."

"అయితే ఏం చేద్దామంటారూ?" డాక్టర్ రోజా శరత్‌బాబు చెప్తున్నది బోర్ కొడ్తున్నట్టు ముఖం పెట్టింది. అది గ్రహించిన శరత్‌బాబు అందుకే యీ మానసికశాస్త్ర విజ్ఞానం ఇంత అధోగతిలో ఉందనుకొన్నాడు.

"ఆమె పరిస్థితి ఆందోళనకరంగా వుంది. అందుకే నేను—" హెచ్చరించుతున్నట్లు అన్నదామె.

"మూడురోజులు ఎలాగూ ఆగాం కద! ఇంకా మూడు గంటలు ఆగుదాం. పదకొండూ—మూడు గంటల మధ్య వచ్చేవి మూడు బండ్లున్నాయి. ప్రసాదు నిన్న రాత్రికే ముసలాడ్ని తీసుకువస్తాడని ఆశపడ్డాను. కాని ఇంతవరకూ —"

టెలిఫోన్ మోగింది!

ఆత్రంగా టెలిఫోన్ ఎత్తాడు. రోజా ఉత్కంఠతో టెలిఫోన్‌కేసి చూసింది.

"సరే! తీసుకురండి!" చిరాగ్గా ఫోన్ కింద పెట్టాడు. నిరాశగా నిట్టూర్చాడు శరత్‌బాబు.

"ఏమైంది?' ఆదుర్దాగా అడిగింది సుజాత.

"ఆఁ! ఏముంది. మళ్ళీ పిచ్చయ్య చౌదరిని తీసుకువస్తారట!" అయిష్టంగా చెప్పాడు శరత్‌బాబు.

"ఆ చౌదరిగారిచేత ఓ బాక్సాఫీస్ హిట్ సినిమా తీయించితే తప్ప ఆయనకు యీ పిచ్చి కుదిరేట్టు లేదు!"

శరత్‌బాబు నవ్వాడు.

"చూస్తే అలాగే ఉంది" అంటూ శరత్‌బాబు గదిలోకి గునగునా దొర్లుకు వస్తున్న నర్సు సుభద్రమ్మను చూసి ఆగిపోయాడు.

"ఆండవారి కోయిల్లో ఇన్నికి స్పెషల్ పూజ చేయిస్తిని. ప్రసాదం పట్టుకోండి!" ప్రసాదం పళ్ళెం వాళ్ళిద్దరి ముందుపెట్టి అన్నది సుభద్రమ్మ. మనిషి బొద్దుగా గుండ్రంగా ఉంది. ముఖానికి పసుపు రాసుకొని రూపాయి బిళ్ళంతా ఎర్రటి బొట్టు పెట్టుకొంది. కాశపోసి చీర కట్టుకొంది — అరవతెలుగు అయ్యంగార్ల చిత్తూరు ఆడబడుచు సుభద్రమ్మాళ్ వుర్ఫ్ సుభద్రమ్మ.

"ఈవెడికి ఈ రోజా సెలవు ఎవరిచ్చారూ?" రోజాను తీవ్రంగా చూసి అడిగాడు శరత్‌బాబు.

రోజా తలవంచుకొని "ఏం చేయమంటారు? జిడ్డుగా పట్టుకొంది!" అన్నది.

"ఏం సార్? శ్రావణ శుక్రవారం దినం గద ఈ దినం! ఇంత పూజా పునస్కారం చేయొద్దా. మీకు దేముడులేడు. ఈ డాక్టరమ్మ దేవుడు లేరు."

"ఊ సర్లే! వెళ్ళి ఆ ప్రసాదమేదో వార్డ్ బాయిస్‌కు పెట్టు!" అంటూ ప్రసాదం పళ్ళెం పక్కకు తోసేశాడు శరత్‌బాబు.

సుభద్రమ్మ చిన్నబుచ్చుకొంది.

"సార్! పూజ మీ పేరుమీదా చేయించాను. ప్రసాదం మీరు తీసుకోవాలి."

"నా పేరుమీద పూజా?" అతనిలో ఆశ్చర్యంతోపాటు ఆమెపట్ల ఆదరణభావం కలిగింది.

"ఆ మా డాక్టర్ బాబూ! శ్రావణ శుక్రవారం దినాన యీ రిక్కడ్నుంచి హైదరాబాదు పూడిస్తిరి. నిండా ఏడు దినాలుంటిరి. ఒచ్చి తిరిపి ఏడు దినాలయింది. చేరి పద్నాలుగు దినాలయి పూడ్చింది. మీ హెల్తె నిండ మోసంగ ఉంది. చూస్తూంటే నిండా బాధగావుంది నాకు. కవలైపోతూంది. మిమ్మల్ని చూసుకునేదానికి ఎవురుండారు? ఆండాళ్వారే చూసుకోవలె!" సుభద్రమ్మ గుండ్రటి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

శరత్‌బాబు కళ్ళు ఆర్ద్రమైనాయి. మానవత్వం లేని హృదయంలేదు. అనురాగాభిమానాలు లేని మనసులేదు. ఓహ్! ది మోస్ట్ హ్యూమేన్ ది వుమన్! స్త్రీ. ది మోస్ట్ స్ప్లెండిడ్ క్రియేషన్ ఇన్ ది వరల్డ్! ఆ మాతృమూర్తికి మౌనంగా మనసులోనే పాదాభివందనం చేశాడు శరత్‌బాబు. పళ్ళెంలో ఉన్న ప్రసాదం అందుకొని నోట్లో వేసుకొన్నాడు. సుభద్రమ్మకు ముక్కోటి దేవతలు ఏకమై వచ్చి వరాలు వానజల్లులు కురిపించినట్టు సంతృప్తి పొందింది. పళ్ళెం తీసుకొనివచ్చిన తీరులోనే తిరిగి వెళ్ళింది.

(ఇంకా వుంది)

దేశం ఏదైనా అత్తగారు అత్తగారే!

పశ్చిమ జర్మనీలో కోడళ్లకు అత్తగార్లపై ఏమాత్రం అభిమానం, ఆపేక్ష ఉన్నట్లు కన్పించడంలేదు. ఇటీవల జరిగిన ఒక సర్వేలో కోడళ్లు అత్తగార్లపట్ల వైముఖ్యాన్ని వ్యక్తం చేశారు. కానీ మామగార్లపట్ల సదరు కోడళ్లు గౌరవాన్ని వ్యక్తం చేశారు. పశ్చిమ జర్మనీ గ్రామీణ ప్రాంతాలలో జరిపిన సర్వేలో పాల్గొనిన వృద్ధుల సరాసరి వయస్సు 80 సంవత్సరాలు. అందులో ప్రతి నల్గురిలోనూ ముగ్గురు స్త్రీలున్నారు. స్త్రీలయొక్క ఆయుఃప్రమాణము ఎక్కువ కావడంవలన స్త్రీల సంఖ్య ఎక్కువగా వున్నదని భావిస్తున్నారు. వృద్ధులైన పురుషులకు అధిక మొత్తాలలో చెల్లిస్తున్న పింఛనులవలన ఎక్కువకాలం వీరు తమ కుటుంబ సభ్యులతో కలసి జీవించడానికి వీలవుచున్నది. ఈ గ్రామీణ కుటుంబాలలో ఆహారవుటలవాట్లు కూడా సంతృప్తికరంగా వున్నట్లు ఈ సర్వేలో తేలింది.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

హెచ్. ఆర్. కె. — మురుమూర్.

ప్రేమించి పెళ్లి చేసుకొంటున్న ఈ రోజుల్లో కూడా యింకా కులమతాల పట్టింపులతో వారిద్దరిని విడదీయాలనుకుంటున్న ఈ సమాజాన్ని ఏమనాలి ?

★ సమాజం ఎక్కడుంది ?!

జె. ఏ. బి. — గుంటూరు

ప్రేమంటే ఏమిటి ?

★ ఏముంది ? కోరిక !

బి. వి. ఆర్. — కావలి

నమ్మకంలేని స్త్రీని ఏమనాలి ?

★ దేనిలోనూ విశ్వాసంలేని ఆడది వాసనలేని పువ్వులాంటిది.

సి. బి. హెచ్. — గర్మికుర్తి

ఆడవారితో మాట్లాడితే అవమానించేవారిని ఏమనాలి ?

★ మీరేం మాట్లాడారు ? దాన్నిపట్టి వుంటుంది.

ఆనార — ఖర్గపూరు

శిష్యురాలు, పాఠాలు చెప్పే మాస్టారు ప్రేమ కలాపాల్లో పడ్డారు. కామెంట్ ?

★ ఇంక శిష్యరికం అనకండి — ఇలాంటివి గురు శిష్య సంబంధాలకే తలవంపులు తెస్తున్నాయి.

ఎ. ఎమ్. కె. — పాల్వా

నుడిగుండాన్ని నమ్మి ఉరకవచ్చుకాని ఆడదాన్ని నమ్మి ...

★ ఎవరబ్బా మిమ్మల్నింత నమ్మమని చంపుతున్నారు.

సి. హెచ్. వి. ఆర్. — అనపర్తి

కాటికి కాళ్లు జాచే వయస్సులో కూడా కోటికి పడగలెత్తే వాళ్లను ఏమనాలి ?

★ ఆశాజీవులు !

డి. ఎమ్. ఆర్. — జగదేవ్ పూర్

కలలు నిజమవుతాయా ?

★ అప్పుడప్పుడు !!

కె. ఎస్. ఆర్. — గుంటూరు

బీదా గొప్పా చిన్నా పెద్దా బేధాలు లేకుండా మా వంటివారి ప్రశ్నలకి సమాధానం చెప్తారా ?

★ మీకేం పిచ్చా ? వెర్రా ? ... కార్డు మీ స్టేటస్ చెప్పదు. మీ బుర్ర గురించి చెప్తుంది !

బి. ఎమ్. ఆర్. — వి. జి. పల్లి

జరుగుతున్నది జరిగిపోయినది జరుగబోయేది తెలిసిన వారినేమంటారు ! వారికవి ఎలా తెలుస్తాయి?

★ అలాంటివాళ్లు లేరు. కొందరికి 'అనిపిస్తుంది'. అలా అనిపించినది జరగడం — ఇన్‌ట్యూషన్. అంతే !

ఎమ్. హెచ్. ఆర్. — హైదరాబాదు

గుళ్లోకి వెళ్లేముందు గంట మోగించడం నిద్రపోతున్న దేవుడిని లేపడానికా ? లేకపోతే తమ వంపు సొంపులూ, అందమైన చీరలూ; రవికెలూ ధరించి తమవైపు దృష్టి మరల్చుకొందుకా ?

★ మీ బుర్ర అధ్వాన్నంగా పని చేస్తోంది సార్ ! క్షమించండి. మీరు గుడికి ఎందుకు వెడతారో ?! అది చెప్పరేం ?

బి. ఎమ్. ఎమ్. — హైదరాబాదు

ఎటువంటి మగవారిని కోరుకుంటారు అమ్మాయిలు ?

★ ఎక్కువగా మాట్లాడని మగవాళ్లని యిష్టపడతారు అమ్మాయిలు — ఎందుకో తెలుసా ? — వాళ్ల మాటలు వింటారని !

ఎం. ఎస్. ఆర్. — బైపల్లి

కళ్లు కళ్లు ఎక్కువగా కలుసుకుంటే కంటి చూపు లోపిస్తాదట. కామెంట్ ?

★ మరీ అంత మిడిగుడ్లు వేసుకు చూస్తే అలాగే అవుతుంది !

టి. ఎమ్. — మారుపల్లి

రోడ్డుపై ఒంటరిగా వెడుతున్న అమ్మాయిని అందరు మగాళ్లూ ప్రత్యేకించి చూస్తారెందుకు ?

★ లోకువ.

ఆనారా — ఖర్గపూరు

భార్య కోసం తల్లితండ్రులను వేరు చేసేవాడిని ఏమనాలి ?

★ తల్లితండ్రుల మాట విని భార్యని నీచంగా చూసేవాడినేమంటారు ? అదే అనండి.

ప్రభాకర్ — జనగామ


ఎంతో పుణ్యం చేసుకుంటే మానవ జన్మ ప్రాప్తిస్తుందంటారు. అది లభించినందుకు ఇతరులను హెచ్చుతగ్గులుగా చూడడం మానవుని ఉద్దేశ్యం ఏమిటి ?


★ అంత అపురూపంగా లభించిన 'పదవి'ని ఏ గొప్ప చూపించుకోకుండా వూరుకోడానికి మనిషి — దేవుడు కాదు.

తె. వి. ఎస్. — గిద్దలూరు

వరకట్నం తీసుకోవడం ప్రభుత్వ దృష్టిలో నేరం. కాని ఉన్న డబ్బంతా డిగ్రీల సంపాదనకు ఖర్చుచేసి ఇంటర్వ్యూలకు అప్పులు చేస్తున్న పోస్టు గ్రాడ్యుయేట్‌కి కట్నంతో పిల్లనిస్తామంటూ వస్తే — ఆర్థికంగా నిలబడతాడు. తప్పేముంది ?

★ ఏంలేదు. అప్పుడు కాగితం డిగ్రీలకి బానిస. ఇప్పుడు 'డబ్బిచ్చి' కొనుక్కొంది కనుక కట్టుకున్నదానికి బానిస !! అంతే. పురుషుడికి కాస్త పౌరుషం వుండాలి. డిగ్రీల కోసం తగలేసే డబ్బు — ఏ వృత్తి చేపట్టినా అతగాడిని నిలబెట్టేది. మనకి ఉన్నంత యీ డిగ్రీల మోజు యింకే దేశంలోనూ ఉండదనుకుంటా. అందుకే దాన్ని సంపాదించడానికి ఇన్ని అడ్డదార్లు.





బామ్మగారి బడాయి



కుందుర్తి ఇందిరాదేవి

ఆఫీసు నుండి ఇంటికి వస్తూనే పడక్కుర్చీలో ఉసూరోమంటూ పడుకున్న పార్థుని చూసి బామ్మగారు "అలా ఉన్నావేమిట్రా పార్థూ" అని పలకరించింది లోపలి నుండి వస్తూ.

"కొంప మునిగిపోయింది బామ్మా" పార్థు దిగులుగా చూశాడు బామ్మగార్ని.

ఆవిడ కాఫీ గ్లాసు అందించి "అంత కొంప మునిగిపోయే విషయమేమిటి?" గోడవారగా చతికిల బడింది బామ్మగారు ఆ కథా కమామిషు వినడానికి.

"రేపు మా ఆఫీసుకి మా పై ఆఫీసర్ ఎవడో తగలబడుతున్నాడు బామ్మా" పార్థుకి ఒళ్ళు మండి పోతుంటే అతి గౌరవంగా చెప్పాడు.

"అయితే..." ఈ గొడవలన్నీ పాపం బామ్మగారికి తెలియవు. అందుకనే ఆ పై ఆఫీసర్ తగలబడటానికి, మనవడి కొంప మునగటానికీ సంబంధమేమిటో అర్థంకాలేదు.

"వాడు రేపే వస్తున్నాడు బామ్మా" పార్థు కాఫీ గడగడా త్రాగేయబోయి నోరు కాలటంతో తపీమని గ్లాసు క్రింద పెట్టేశాడు.

"అయ్యో ఆ తాగటమేమిట్రా నోరు కాలదూ."

"కాలితే కాలిందిలే బామ్మా! ఓ ప్రక్క నా ఖర్మకాలి నేను ఏడుస్తుంటే" నాలిక చుర్రుమనటంతో పార్థు ధుమ ధుమలాడుతూ అన్నాడు.

"అసలు విషయం ఏమిటో చెప్పరా తండ్రీ" బామ్మగారు దీర్ఘం తీస్తూ పరిష్కారం చేసే దాన్ని నేనుండగా నీకెందుకురా దిగులు అన్నట్టు చూసింది.

"ఏమీ లేదు బామ్మా! రేపు మా పై ఆఫీసర్ తగలడుతున్నాడు" పళ్ళు నూరుతూ అన్నాడు పార్థు.

"అయితే" బామ్మగారికి మనవడి ధోరణేమిటో అంతుబట్టలేదు.

"రేపు ఆఫీసుకి నేను పెందరాడే వెళ్ళాలి బామ్మా. పొద్దున్నే తగలడాలి."

"ఓహో! అదా నీ బాధ!" బామ్మగారు బోసి నోటితో నవ్వుతూ "చీకటితోనే లేచి వంట చేస్తాలేరా. దానికేం భాగ్యం" అంది.

"అయ్యో! నువ్వెక్కడ దొరికావు బామ్మా నా ప్రాణానికి" బామ్మగారిని గుర్రుమంటూ చూశాడతను.

"అవేం కూతలురా అబ్బీ! ముందు అసలు విషయమేమిటో చెప్పు" అంది సీరియస్‌గా ముఖం పెట్టి.

"సుజాత కూడా రేపే వస్తోంది బామ్మా."

"వస్తే......"

"స్టేషన్‌కి ఎవరు వెడతారు" పార్థుకి నిజంగానే ఏడుపు వచ్చేసింది.

"ఓరి పిచ్చి సన్నాసి. అదా నీ ఏడుపు" బామ్మగారు భళ్ళున నవ్వింది.

ఒరేయ్ నువ్వా దిగుళ్ళన్నీ పెట్టుకోకు. నామీద వదిలేసెయ్యి" అంది.

"ఎలా బామ్మా? సుజీకి ఇల్లు తెలీదు" పార్థు తన బాధ మొరపెట్టుకున్నాడు.

"తెలీకపోతే పోనీ. నేను స్టేషన్‌కి వెళ్ళి తీసుకు వస్తాను. సరేనా? భరోసా ఇచ్చేసింది బామ్మగారు.

"ఏమిటీ... నువ్వా?" పార్థు ఉలిక్కిపడి లేచికూర్చున్నాడు.

"ఏం నేనే! ఆ మాత్రం స్టేషన్‌కి వెళ్లి ఆ పిల్లను తీసుకురాలేనూ" అంది దబాయింపుగా.

"కానీ బామ్మా... నువ్వు గుర్తుపట్టటం ...

"ఓహ్! ఆ మాత్రం తెలివి నాకు లేదనుకున్నావా! ఇలాంటి విషయాల్లో నేను అఖండురాలినని నీకు తెలీదూ? ఇటువంటి వ్యవహారాలు నేను చిటికలో నిర్వహించేస్తానని, మన వాళ్ళందరూ నన్ను ఎంతగా పొగుడుతారో నీకు తెలీదుట్రా."

బామ్మగారు చేటంత ముఖంతో తన ఘనత గురించి వేనోళ్ళ చాటి చెప్తుంటే పార్థు ఉక్కిరి బిక్కిరి అవుతూ "నిజమే బామ్మా! నేను మర్చేపోయాను సుమీ" అంటూ ఉత్సాహంగా ఆ చల్లారిన కాఫీనే గడ గడా తాగేశాడు.

"ఇంతకీ ఆ పిల్ల ఎలా ఉంటుందిరా ? బామ్మ గారు ఇక తన ఇంటర్‌వ్యూ బిగిన్ చేసింది.

"చచ్చామురా దేవుడా! కనీసం సుజీ ఫోటో ఒక్కటి కూడా లేదు తన దగ్గిర. ఏం ప్రేమికుడు తను. ఛీ! ఛీ! ఎంతసేపు కలల్లో పలకరించటం, ఊహల్లో ఊహించటం తప్ప కనీసం ఫోటో చూసుకుంటూ మురిసి పోదామన్న ఆలోచన కూడా తనకి ఇంత వరకూ కలగనందుకు తనను తానే తిట్టుకున్నాడు.

హఠాత్తుగా మస్తిష్కంలో మెరుపులా మెరిసింది కాలేజీ గ్రూప్ ఫోటో. అందులో సుజీ ఉందిగా !

పార్థు ఉత్సాహంగా లేచి పెట్టె అడుగు నుండి ఓ గ్రూప్ ఫోటో తీసుకొచ్చి "ఇదిగో బామ్మా. మేము కాలేజీలో ఫైనలియర్ చదివేటప్పుడు ఫేర్‌వెల్ పార్టీ రోజు తీయించుకున్న ఫోటో. ఇదిగో ఈ ఎడం వైపు నుంచి మొదటి వరుసలో చుక్కల చీరకట్టుకున్న అయిదో అమ్మాయే సుజీ. బాగా చూడు బామ్మా!" అన్నాడు వేలితో గుర్తు పెట్టి చూపిస్తూ.

"ఏదీ! నా కళ్ళజోడు పట్టుకురా" అంది ఆ గుంపులో ఉన్న అమ్మాయిని గుర్తుపట్టడానికి.

పార్థు రాకెట్‌లా వెళ్ళి వంటగదిలో పోపుల డబ్బా ప్రక్కన ఉన్న కళ్ళజోడు పట్టుకొచ్చాడు.

ఆ మునిమాపువేళ లైటు కాంతిలో కళ్ళజోడు సర్దుకుంటూ కళ్ళు చిట్లించి చూస్తూ "ఎవరూ ఈ లావుగా ఉన్న అమ్మాయా" అంది బామ్మగారు.

పార్థు లబలబలాడుతూ "బాబోయ్...బామ్మా నువ్వు చెప్పిన అమ్మాయి ఆండాళ్ళు. ఈ సన్నగా ఉన్న అమ్మాయి బామ్మా" అన్నాడు చిటపట లాడుతూ.

"ఎవరూ ? ఈ సన్నటి పిల్లా. అదేమిట్రా ఇంత అర్భకంగా ఉంది. ఈ ఆండాళ్ళు బొద్దుగా, ఎంత ముద్దొస్తుందో చూడు" అంది మనవడి సెలక్షన్ ఏమాత్రం తనకు నచ్చనట్టు.

పార్థు చిర్రుమంటూ "బామ్మోయ్ నువ్వు సుజీ గురించి ఏమైనా అంటే నేనసలు ఊరుకోను" అన్నాడు ఉక్రోషంగా.

"ఇంకా పెళ్ళయినా కాలేదు. అలా వెనకేసు కొస్తున్నావేమిట్రా ? బాగానే ఉంది వరస. కుంపటి మీద కూరేమైందో చూసి వస్తానుండు." బామ్మ గారు నవ్వుకుంటూ మెల్లిగా లేచి వంట గదిలోకి వెళ్ళింది.

పార్థు మహానందంగా ఆ ఫోటోలో ముఖం కూడా స్పష్టంగా కనిపించని సుజీని ఆపేక్షగా చూసుకుంటూ పెట్లో పెట్టేశాడు.

పెట్టె మూసెయ్యబోతుంటే ఎర్రటి చీర కనిపించింది. అది సుజీ కోసం అంతకు ముందు రోజు పార్థు ఎంతో మోజుపడి కొన్నాడు.

అయిదారు నెలల క్రితం పార్థుకి పెళ్ళి చెయ్యాలని బామ్మగారు ప్రయత్నాలు ప్రారంభించింది. పార్థు ఏ సంబంధం చూడనని పేచీపెట్టి కూర్చున్నాడు.

"వాళ్ళకి మాట ఇచ్చానురా. ఈ రోజు వెళ్ళకపోతే మనకి పరువు తక్కువ కాదూ" అని మొత్తుకుందావిడ.

"వెధవ పరువు పోతేపోయిందిలే."

"ఇదెక్కడి చోద్యంరా. పెళ్ళి చూపులక్కూడా రాలేదంటే అందరూ నిన్ను వేలెత్తి చూపరుట్రా! మీ తాతగారి పేరు నాశనం చేస్తావా. నాయనా బంగారు తండ్రీ బయలుదేరరా. ఆడపిల్లలా అలా భయపడతావేమిట్రా! మగవాడివి కాదుట్రా" అంటూ బుగ్గలు నొక్కుకుంటూ, బ్రతిమాలు కుంటూ లబ్బున మొత్తుకుంది.

పార్థుకి "మగవాడివి కాదుట్రా" అనేసరికి రోషం ముంచుకువచ్చింది.

వెంటనే లేచి బట్టలు వేసుకుని బామ్మగారి వెనకే వెళ్ళాడు.

"పిల్లవాడు ఎంత బుద్ధిమంతుడో! వాళ్ళ బామ్మ చాటున ఆకుచాటు పిందెలా ఉన్నాడు" అని అందరూ అంటుంటే పార్థు బిక్కచచ్చిపోయి "ఛీ ఛీ! పిరికివెధవలా బామ్మ కొంగు పట్టుకుని వచ్చాను. స్టైల్‌గా నడవాల్సింది" అని మనసులో వెయ్యిసార్లు తిట్టుకున్నాడు.

బామ్మగారి ముఖం చింకిచేటంత అయింది. ఆ అమ్మాయి నచ్చిందని ఆ ముఖం చూస్తుంటేనే పార్థుకి తెలిసిపోయింది.

ఇంటికి వచ్చింతర్వాత "పార్థు ఆ పిల్ల మహా చలాకీగా ఉంది కదురా. లక్ష్మీలాగుంది కదురా! ముద్దులగుమ్మలా ఉంది కదరా" అని తెగ పొగిడేసింది.

"నాకు నచ్చలేదు. నేనసలు ఆ పిల్లను చూడలేదు. నేనా అమ్మాయిని చేసుకోను" చావు కబురు చల్లగా చెప్పేశాడు పార్థు.

"అదేమిట్రా అలా అనేశావు. వాళ్ళు మనం అడిగినంత కట్నం ఇస్తామని కూడా చెప్పారు. నీ పెళ్ళి చేసి నేను కృష్ణా, రామా అనుకుంటూ ఓ మూల పడుందామనుకుంటే ఈ విపరీత మేమిట్రా" అంటూ బామ్మగారు తల్లడిల్లిపోయింది.

"కట్నం గిట్నం జాంతానై. నేసి పెళ్ళి చేసుకోను" కుండ బ్రద్దలుకొట్టినట్టుగా చెప్పి మంచం ఎక్కేశాడు పార్థు.

"విశేషంలాంటి సంబంధంరా పార్థూ. మీ తాతగారి పేరు నిలబెడతావనుకున్నాను" ఆవిడ సణుగుడు మొదలుపెట్టింది.

"తాతయ్య విషయం ఈ హైదరాబాద్‌లో ఎవ్వరికీ తెలియదులే బామ్మా. నువ్వేం బెంగపడకు" పార్థు ఓదార్పుగా అన్నాడు.

"అది సరేలేరా. ఈమధ్య పిల్ల వెధవలంతా

ఈజిట్ నాట్ సో !

సైన్స్ సైన్స్‌కోసమే అయితే
అది 'పాయిజన్' !
ప్రాణం నిలువునా తీస్తుంది !
సైన్స్ మనిషి కోసమే అయితే
అది 'ఆక్సిజన్' !
పోయే ప్రాణాన్ని నిలబెడుతుంది !

— డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

ప్రేమలు, దోమలు అంటున్నారు. నువ్వుకూడా కొంపదీసి వాటి పాలబడలేదు కదా" అనుమానంగా అడిగింది బామ్మగారు.

"యు ఆర్ కరక్ట్ బామ్మా. నువ్వు నిజం చెప్పేశావు. ఎంతైనా నీ బుర్ర అమోఘం" అంటూ బామ్మగార్ని ప్రశంసించేడు.

"అవేం భ్రష్టప్పనుల్రా. మన ఇంటావంటా లేనిపనులు. వెధవ్వేషాలెయ్యకు... మీ తాతగారు..." బామ్మగారి మాటలను మధ్యలోనే తుంచేసి గట్టిగా అరిచాడు పార్థు.

"బామ్మోయ్ నేను సుజీని తప్ప ఇంకెవర్నీ పెళ్ళి చేసుకోను. నేను సుజీని ప్రేమించాను" అంటూ బామ్మగారి గుండెల్లో ఆటంబాంబు పేల్చేశాడు.

బామ్మగారి గుండెల్లో నిజంగానే ఆటంబాంబు పేలింది మనవడి మాటలకి. దడదడలాడుతున్న గుండెలతో "ఎంత పని చేశావురా పార్థూ. ఇంతకీ ఏ కులం ? కట్నం లేకపోతే పోయింది ? కులమింటి పిల్లని ప్రేమించకపోయావుట్రా" అంటూ గొల్లుమంది.

కులాంతర, మతాంతర వివాహాలు చేసుకునే వారే ప్రేమలూ, గిట్రా అంటారని బామ్మగారు విన్నది. నిజానికి ఆవిడ నమ్మకం కూడా అదే.

బామ్మగారు దుఃఖసాగరంలో మునిగి పోయే సరికి పార్థుకి కంగారు పుట్టింది. జాలివేసింది.

మునుగులోంచి తల బైటికిపెట్టి "గట్టిగా ఏడవకే బామ్మా. సుజాత అని . మీ నారాయణస్వామి గారి మనవరాలే" అని తేల్చేశాడు.

బామ్మగారి దుఃఖం ఠక్కున ఆగిపోయింది. "ఓరినీ! నారాయణస్వామిగారి మనవరాలా. ఆమాట చెప్పావు కావేం. అబ్బో ఆయన ఎంత నిష్టాపరుడు. ఎంత సాంప్రదాయమైన వంశం" అని తెగమెచ్చేసుకుంది.

"అయినా సాక్షాత్తూ మీ తాతగారి పోలికలు పుణికి పుచ్చుకుని పుట్టి భ్రష్టప్పనులు చేస్తావంటే నేను మాత్రం నమ్ముతానేమిట్రా పార్థూ" అంది, అక్కడికేదో వాళ్ళ మనవడై పుట్టినందుకే మంచి బుద్ధులు వచ్చాయన్నట్టు !

పార్థు ద్విగుణీకృతోత్సాహంతో సుజీకి ఈ శుభవార్త వ్రాసేశాడు. అందులో తన బామ్మగారి ఔదార్యం ఏమిటో సుజీకి అర్థమయ్యే లాగు డజను పేజీలు వర్ణిస్తూ రాసేసేడు.

పదిహేను రోజుల క్రితం సుజీ "ఏదో ఇంటర్‌వ్యూ ఉంది. హైదరాబాద్ వస్తాను పార్థూ" అని ఉత్తరం వ్రాసింది.

పార్థు ఆనందం అవధులు దాటింది. ఆ రోజు జీతం తీసుకుని ఇంటికి రాగానే "ఆ అమ్మాయికి చీర పెట్టద్దూ" అంది బామ్మగారు.

పార్థుకి కూడా భలే సంతోషం వేసింది. బామ్మగార్ని తీసుకుని షాపింగ్‌కి బయలు దేరాడు. మనవడికి తెలియకుండా ఇంకో వంద బొడ్డున దోపుకుని వెళ్ళింది బామ్మగారు.

పార్థు దారిలోనే హెచ్చరికలు మొదలు పెట్టాడు. "బామ్మా. నాకు నచ్చిన చీర సెలక్ట్ చేస్తాను. అందులో నీ పెత్తనం ఏ మాత్రం లేదు.

నువ్వు వాయిల్ చీరలు, ముతక చీరలు, వెంకటగిరి... అంటూ మొదలు పెట్టావంటే నేను ఒప్పుకోను'' అని వార్నింగ్ ఇచ్చాడు.

''డబ్బులు తక్కువ పడితే నేను వేస్తాలేరా. నువ్వాదిగులు పెట్టుకోకు'' చీర సెలెక్షన్‌లో తన పాత్ర ఉండి తీరాలన్నట్టు ఇండైరెక్టుగా చెప్పింది బామ్మగారు.

పార్థు ససేమిరా ఒప్పుకోలేదు. ''అదుగో ఆ అమ్మాయి కట్టుకెడుతుందే అటువంటి చీరే కొంటాను.'' అని తేల్చేశాడు పార్థు.

''అయితే ఆ ఒళ్ళంతా కనబడే జాకెట్ చీరలు కొంటావా ? ఆ పిల్ల ఆ చీర కట్టుకుని రోడ్డుమీద నడుస్తుందా'' బామ్మగారు రోడ్డుమీదే నిలబడిపోయి బుగ్గలు నొక్కుకుంది.

''జాకెట్ చీరె కాదు బామ్మా! జార్జెట్ చీర. అమెరికన్ జార్జెట్ చీర. ఈసారి ఎలాగైనాసరే సుజీ అలాటి చీర కట్టుకోవాలి. నువ్వు మాట్లాడకుండా నడువు. నీకెందుకదంతా'' అని కసిరాడు.

రోడ్డుమీద నడుస్తున్న జనం ఈ సంభాషణ విని నవ్వుతున్నారు.

అసలు కారణం! పార్థుకి ఆ రంగు రంగుల అమెరికన్ జార్జెట్ చీరలంటే చాలా ఇష్టం. కానీ సుజీకి వాటిని చూస్తేనే కంపరం. 'అమ్మో ఒళ్ళంతా కనబడుతుంది' అని ఛస్తే కట్టదు

ఇప్పుడు మాత్రం కట్టుకుంటుందేమిటి! సుజీని బతిమాలో బెదిరించో కట్టించాలని పార్థు కోరిక.

షాపులో బామ్మగారు నోరు విప్పబోయినా పార్థు ఒప్పుకోలేదు. ''ఇంట్లో పెత్తనం మాత్రం నీది. బైట అంతా నాది'' అంటూ అధికారాలు కూడా అప్పటికప్పుడు బట్టలషాపులోనే పంచేశాడు.

''ఏమిట్రా అలా నిలబడ్డావు.''

బామ్మగారి కంఠం సైరన్‌లా మ్రోగటంతో పార్థు ఉలిక్కిపడ్డాడు. ఆ చీరని ఆప్యాయంగా తడిమి పెట్టె మూసేశాడు.

భోజనం చేసి పక్క సర్దుకుని పడుకున్నారు.

''బామ్మోయ్! రేపు పెందలాడే వెళ్ళు సుజీని ఊరికే గుర్తుపట్టచ్చు. నాకుమల్లే సుజీ కూడా అచ్చు వాళ్ళ తాతగారి పోలికే'' అని బామ్మగారిని ఉబ్బేస్తూ సుజాత ముక్కు, ముఖం, కళ్ళు, ఎంతందంగా నవ్వేది, ఎంత చక్కగా నడిచేది కళ్ళకట్టినట్టు గంటసేపు చెప్పి బామ్మగార్ని ఊదరగొట్టేశాడు.

అప్పటికే బామ్మగారికి సుజీ ఎలా ఉంటుందో అర్థమైపోయిందిలా ఉంది. ''ఓ! నారాయణస్వామిగారు గుర్తులేకేం. ఆయనెంత ధర్మాత్ముడు. ఆ రీవీ . ఆ దర్జా . సింహమే అనుకో. .'' బామ్మగారు ఆ రోజులన్నీ గుర్తుకి తెచ్చుకుంటూ హరికథలు చెప్పేస్తోంది.

కానీ పార్థు ఈ లోకంలో ఉంటేగా. గట్టిగా ముసుగుతన్ని, సైరన్‌లా మ్రోగుతున్న బామ్మగారి కంఠం పొరబాటున గూడా వినిపించకుండా రెండు చెవుల్లోనూ వ్రేళ్ళు దూర్చుకుని, ఆ ఎఱ్ఱటి అమెరికన్ జార్జెట్ చీర కట్టుకుంటే సుజీ ఎలా

బామ్మగారి బడాయి

ఉంటుందో ఊహించుకుంటూ టెక్నికలర్‌లో కలలు కంటూ నిద్రలోకి జారిపోయాడు.

* * *

''బామ్మా! నేను చెప్పినవన్నీ గుర్తున్నాయిగా! ఏం ఖంగారు పడకు. సుజీ నిన్ను రెండు, మూడు సార్లు చూసిందట కూడా. జాగ్రత్త! ఎందుకైనా మంచిది ఓ గంట ముందు వెళ్ళు. ఈ వెధవరైళ్ళు ఎప్పుడు తగలడతాయో కూడా తెలీదు.''

పార్థు నిద్రలేచింది మొదలు బామ్మగారి వెనకాలే తిరుగుతూ పాఠాలు నూరిపోస్తూనే ఉన్నాడు.

ఆవిడేమో నవ్వుకుంటూ, ''అలాగేలేరా, సరే అన్నానుగా'' అంటూ సమాధానాలు చెప్తూనే ఉంది.

బామ్మగారు మినపప్పు నానబోస్తుంటే పార్థు గబగబా భోజనానికి కూర్చోబోతూ ''గారెలు చేస్తావా బామ్మా! సుజీకి ఎంత ఇష్టమో కొంచెం ఎక్కువగా చెయ్యి'' అన్నాడు చేటంత ముఖంతో.

బట్టలు వేసుకుంటూ, బూట్లు కట్టుకుంటూ కూడా ''వెధవ ఇన్‌స్పెక్షన్ ఈ రోజే తగలడింది నా ప్రాణానికి'' అని తిట్టుకుంటూనే బామ్మగారికి అప్పగింతలు పెట్టి వెళ్ళిపోయాడు హడావిడిగా.

ఆయువు పట్టు!

కాపీలు కొట్టడానికి సులభమే
డిక్టేట్ చెయ్యడానికీ సులభమే...
నేటి పరీక్ష పేపర్లలో బిట్లు
మార్కుల స్కోరింగుకు ఆయువుపట్లు!

- ఎస్ వి. ఆర్ సత్యనారాయణమూర్తి

పదకొండు గంటలు దాటుతుండగా కాస్త ఎంగిలిపడి, ఇంటికి తాళంవేసి, రిక్షావాడితో ఓ అరగంట బేరమాడి ఓ పావలా తగ్గించి, సికింద్రాబాద్ స్టేషన్‌కి వెళ్ళింది.

ఆవిడ ఆపసోపాలు పడి వెళ్ళేసరికి ఒంటిగంట అవనే అయింది గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రానే వచ్చింది.

బామ్మగారు పడుతూ, లేస్తూ, తనని ఎవరన్నా మధ్య మధ్య తాకినప్పుడల్లా ''నీ తొందర దొంగలుదోలా! పెద్దముండని. అలారాచుకుంటూ పోకపోతే దూరంగా నడవకూడదూ'' అంటూ కళ్ళెర్రచేసి, గట్టిగా చివాట్లేస్తూ వెళ్ళింది.

''రైల్వే స్టేషన్‌కి వచ్చేటప్పుడు మడికట్టుకుని రాకూడదు బామ్మగారూ'' ఆ కుర్రాళ్ళు బామ్మగార్ని ఎక్కిరిస్తూ వెనకేవచ్చారు.

ఏదో అనబోతున్న బామ్మగారు ఆ రద్దీలో ఆ సుజీ ఎక్కడ కనబడకుండా పోతుందోనని పెట్టె, పెట్టే వెతుకుతోంది.

అందరూ పోలో మంటూ దిగిపోతున్నారు. బామ్మగారికి కనబడే ఆడపిల్లలందరూ దాదాపు ఒకే ఫ్యాషన్‌తో, మెరుపుల్లా కనిపిస్తూ కళ్ళు జిగేల్మనిపిస్తుంటే, నారాయణ స్వామిగారి రూపురేఖలున్న పిల్లను ఆదుర్దాగా వెతుకుతోంది.

''అదుగో అక్కడ అచ్చు సుజీలా లేదూ'' బామ్మగారు స్వగతంలా అనుకుంటూ అటు వెళ్ళబోయేలోపే, ఎవరో ఒకతను ఆ అమ్మాయి దగ్గరగా వచ్చి ''హల్లో నీరజా! హౌ ఆర్‌యూ? వాట్ ఏ ప్లెజెంట్ సర్‌ప్రైజ్'' అంటూ భుజం మీద చెయ్యివేసి పలకరించాడు.

ఆ అమ్మాయి వికసించిన ముఖంతో ''హల్లో...'' అంటూ మాట్లాడుతోంది.

''ఊఁ! ఈ పిల్లకాదు. నారాయణస్వామిగారి మనమరాలంటే నిప్పులా ఉంటుంది. ఈ మిడిమిడి షోకులు ఎందుకుంటాయి. వెధవ కలికాలం'' అనుకుంటూ మళ్ళీ వెతకటంలో పడిపోయింది.

దాదాపు ప్లాట్‌ఫామ్ సగం ఖాళీ అవుతుండగా ''కొంపదీసి వెళ్ళిపోలేదుగదా. పిచ్చి సన్యాసి'' అని అనుమానం వచ్చింది.

''అయ్యో రామా! ఆ పిల్ల మాత్రం నన్ను ఎరుగుంది కదా. నా కోసం చూడద్దూ'' అని బోలెడు చిరాకు పడిపోతూ అటూ ఇటూ వెతుకుతూ ఠక్కున ఆగిపోయింది.

కొద్ది దూరంలో పార్థు చెప్పినట్టే ఉన్న ఓ అమ్మాయి చేతిలో సూట్‌కేస్‌తో, పార్థు మోజు పడే అమెరికన్ జార్జెట్ చీరలో, ఆదుర్దాగా ఎటో చూస్తోంది.

బామ్మగారి ముఖంలో ఠక్కున ఆనందం మెరిసింది. ''ఆ అమ్మాయే సుమీ. హ కోసమే చూస్తోందిలా వుంది'' అనుకుంటూ గబగబా వెళ్ళి ''హమ్మయ్య ఇక్కడ ఉన్నావా నీ కోసం అదంతా వెతక లేక చచ్చిపోయాను'' అంది ముఖం చేటంత చేసుకుంటూ.

ఆ అమ్మాయి ఒక్క క్షణం తెల్లబోయింది.

''నన్ను గుర్తుపట్టలేదుటే. పార్థూ బామ్మని కదూ. నువ్వు నన్ను చూశావని చెప్పాడే పార్థు'' అంది కొంచెం నిష్ఠూరం మిళాయించి.

''ఓ మీరా బామ్మగారు. నేను గుర్తుపట్టలేదు'' అంటూ చప్పున వంగి దణ్ణం పెట్టింది.

దాంతో బామ్మగారి ఆనందం హిమాలయ పర్వతాలకి ఎదిగిపోయి ''మొత్తానికి నారాయణస్వామిగారి మనవరాలివని పించావు ఆ వినయం, ఆ అణుకువ. . . . ఆ ..'' అంటూ ముసి ముసిగా నవ్వి ''వెడదాం పద. . .'' అంటూ దారి తీసింది.

సుజీ సందేహంగా నిలబడిపోయి ''మీరు......'' అంటూ ఆగిపోయింది.

బామ్మగారు సుజీ సందేహాన్ని అర్థం చేసుకున్న దానిలా ''ఓ అదా! పార్థుడికి ఆఫీసులో అదేమిటీ... ఇంజెక్షనా... అదేమిటీ...'' అంది.


''ఇంజెక్షన్‌కాదు బామ్మగారు. ఇన్‌స్పెక్షన్...'' అంది సుజీ నవ్వు దాచుకుంటూ.

''...ఆ...! అదే. ఆ పెక్షనే ఏదో ఉందిట. రాలేకపోయానే అని చాలా బాధ పడుతుంటే నేను వచ్చాను'' అంటూ వివరించింది.

ఇద్దరూ రిక్షావాడితో బేరం చేసినా కుదరలేదు.

''మూడు శాల్తీలకు అయిదు రూపాయలిచ్చుకోండి'' అన్నాడు వాడు.

''కళ్ళ నిండుగా ఇద్దరం కనపడుతుంటే ముగ్గురం అంటావేం. వచ్చేటప్పుడు నేను


The fragrance of choice coconuts in every drop.
Yendelux
coconut oil
ఎన్‌డిలక్స్
కొబ్బరి నూనె
15, 4 కిలో టిన్నులందును 1 Litre 500, 200 ml
పాలిథిన్ సీసాలయందును లభించును
ము. ము. నాగలింగ నాడార్ సన్స్
ప్రొప్రయిటర్లు:
శ్రీ నాగలింగ విలాస్ ఆయిల్ మిల్స్
కొల్లం-కేరళ
ఫోన్: ఆఫీస్: 2244, 4484 మిల్లు: 2266, 4811
Trade Enquiries Solicited from wholesale dealers only

రూపాయికే వచ్చాను తెలుసా'' అంటూ మామ్మగారు ఎదురు డబాయించింది.

''సరే మళ్ళీ ఆ రిక్షాయే ఎక్కి ఈ సారి ఆతాణాకే ఎల్లండే'' అంటూ వాడువెళ్ళిపోయాడు.

సుజీ అమాయకంగా, చోద్యంగా చూస్తుంటే బామ్మగారు ఏ మాత్రం ధైర్యం కోల్పోకుండా, తన సహజ గాంభీర్యంతో ''ఈ బస్తీల్లో ఇంతే నమ్మాయ్. నీకు అంతా కొత్తగా ఉంటుందిగానీ. నాకు అలవాటేలే'' అంది.

సుజీ ఏదో అనబోతుంటే వారిస్తూ ''అప్పటికీ వాడు చెప్పనే చెప్పాడు, ఆటోలో రండని... పద'' అంటూ ఓ ఆటోవాడిని పట్టుకుంది. ఆటో బయలుదేరింది.

బామ్మగారు ఈ సమయం వృధా చెయ్యదల్చుకోలేదు. సాయంత్రం పార్థు వస్తే తనికి మాట్లాడ్డానికి ఉండదు. అందుకని మెల్లిగా గొంతు విప్పింది.

''ఇదిగో చూడమ్మాయి. నీకు కోపం వచ్చినా సరే. ఈ ఒళ్ళంతా కనబడే జాకెట్ చీర... కాదనుకుంటానే... పరేలే ఏదోటి... చీర కట్టుకుంటే ఇక గౌరవమేం ఉంటుంది ఎవరికైనా. చక్కగా ఏ వెంకటగిరినో, నేత చీరో కట్టుకుంటే ఎంత బాగుంటుంది. ఆ చీర కున్న దర్జా, డాబుసరి ఈ ఉల్లిపొర చీరలకొస్తుందా ?'' అంది.

సుజీ బాగా నచ్చింది బామ్మగారికి. ఎదురు సమాధానం చెప్పకపోవటం ఇంకా నచ్చింది. నచ్చని దల్లా అదుగో... ఆ అమెరికన్ జార్జెట్ చీరే... !

బామ్మగారి మాటలకు సుజీ ఖంగారు పడలేదు. కళ్ళెర్ర చెయ్యలేదు. ఏకీభవిస్తున్నట్టుగా ''అవును బామ్మా ! నాకు వెంకటగిరి చీరెలు, వాయిల్, నేత చీరలు, పట్టుచీరలంటేనే ఇష్టం. పార్థేమో ఇది కట్టుకోమని గొడవ... అందుకని'' అంటూ సంజాయిషీ ఇచ్చేసరికి బామ్మగారి ముఖం వెలిగిపోయింది.

''అనుకున్నానులే... అయినా సాక్షాత్తు నారాయణస్వామిగారి మనవరాలివి... ఊ ...!'' అంటూ సంతోషంగా నవ్వి

''వాడు నీ కోసమని మళ్ళీ ఈదేవతా వస్త్రమే కొన్నాడు. నీకెందుకు. నా పోపుల డబ్బాలో రెండొందలు, నా పాతట్రంకు పెట్టెలో ఓయాభై ఉన్నాయి. దర్జాగా, ఏ వెంకటగిరి చీరో, ధర్మవరమో కొంటాను'' అంది ధిలాసాగా.

''అబ్బే...'' అంటూ సుజాత సిగ్గుపడిపోయింది.

ఇద్దరూ ఇంటికి వచ్చారు. సుజీ ముఖం కడుక్కొని, ఖటావ్ వాయిల్ చీర కట్టుకుని భోజనానికి కూర్చుంది. బామ్మగారు వికసించిన ముఖంతో ''ఆడపిల్లంటే అలాఉండాలి. పెద్దవాళ్ళమాట పెడచెవిన పెట్టకుండా అలా సర్దుకుపోవాలి'' అంటూ బోలెడు సంబరపడిపోతూ కొసరి కొసరి వడ్డించింది.

సుజీ ఆవులిస్తుంటే ''బాగా అలిసిపోయావులా ఉంది. ఆ గదిలో మంచం ఉంది. వెళ్ళి పడుకో'' అంది ఆప్యాయంగా.

సుజీ వెళ్ళిపోయింది. బామ్మగారి మనసు తృప్తిగా ఉంది మనమడి కోరిక తీరుతున్నందుకూ,

బామ్మగారి బడాయి

ముఖ్యంగా సుజీ తన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటున్నందుకూ, ఇంకా చెప్పాలంటే ఇంత పెద్ద సిటీలో తనొక్కతీ రైల్వే స్టేషన్‌కి వెళ్ళి సుజీని ఇంటికి తీసుకువచ్చినందుకూ !

ఆ ఆనందంలో రోజులా ఓ గంట నడుం వాల్చకుండానే మినపప్పు కడిగి రుబ్బసాగింది.

''అయ్యో బామ్మగారూ. మీరు శ్రమపడుతున్నారా. మీరు కూర్చోండి. నేను రుబ్బుతాను'' సుజీ నొచ్చుకుంటూ వచ్చింది.

ఆ అభిమానానికి ఉక్కిరిబిక్కిరి అవుతూ ''శ్రమా లేదూ. పాడూ లేదు. నువ్వు కాసేపు పడుకోలేకపోయావా'' అంది.

ఓ అరగంట అలా కూర్చుని ''సరే బాగా అలసటగా ఉంది'' అంటూ సుజీ వెళ్ళి పడుకుంది.

బామ్మగారు కమ్మగా గారెలు వండింది.

''అమ్మాయ్... వేడి వేడిగా తిందువు రా'' అంటూ సుజీని కేకేసింది. సుజీ పలకలేదు. ''పిచ్చిసన్యాసి. నిద్రపోయిందిలా ఉంది'' అనుకుంటూ రెండు గారెలు తెచ్చుకుని ముందు గదిలో కాలక్షేపంగా నములుతోంది.

అలా తింటూనే మాగన్నుగా నిద్రపోయింది.

* * *

అలా ఎంతసేపు నిద్రపోయిందో తెలీదు.

''బామ్మా, బామ్మోయ్...'' అంటూ పార్థు ఇల్లెగిరిపోయేలా కేకలు పెడుతుంటే ఉలిక్కిపడి లేచింది.

పార్థు హుషారుగా లోపలికి పరిగెత్తుకొచ్చి ''బామ్మా... బామ్మా... నీకో ఆశ్చర్యకరమైన వార్త చెప్పనా...'' అన్నాడు.

బామ్మగారు లేచి నిలబడుతూ మనవడి ఆశ్చర్యం ఏమాత్రం లక్ష్యపెట్టకుండా ''సరేలేరా ! నీకు నమ్మకం కుదరలేదుగా నామీద. వెళ్ళు. వెళ్ళి ఆ గదిలో చూడు'' అంది.

పార్థు ఆశ్చర్యంగా చూస్తూ ''ఆ గదిలోనా... ఏముంది బామ్మా అందులో'' అన్నాడు కుతూహలంగా.

బామ్మగారు ముసిముసిగా నవ్వుతూ ''నన్నెందుకు అడుగుతావు. నువ్వే వెళ్ళి చూడు'' అంది.

పార్థు ఆ గదిలోకి పరిగెత్తాడు. ఇంతలో చేతిలో ఎర్రటి సూట్‌కేస్ చేతబట్టుకుని ఒక అమ్మాయి లోపలికి వచ్చింది.

బామ్మగారు ఎవరూ అని పలకరించే లోపే పార్థు సుడిగాలిలా వచ్చి ''ఎవరూ లేరు బామ్మా'' అన్నాడు.

బామ్మగారు చిరాకు సూచిస్తూ ''ఎవరూ లేకపోవటమేం ! సుజీ లేదూ. అయినా ఆ పిల్ల మహ బాగానచ్చిందిరా. ఎంత నెమ్మది... ఎంత అణకువ...'' అంటూ సంబరంగా ఏదో అనబోయింది.

బామ్మోయ్ ! పార్థు గట్టిగా అరిచేసరికి ఆవిడ అదిరిపడింది.

''సుజీ రావటమేమిటి బామ్మా. ట్రయిన్ అందలేదని సుజీ బస్సులో వచ్చింది. కొంప దొరక్క నన్ను వెదుక్కుంటూ ఆఫీసు కొచ్చింది'' అన్నాడు అసహనంగా గుమ్మంలో నిలబడ్డ అమ్మాయిని చూపిస్తూ.

బామ్మగారికి కళ్ళు తిరిగి నంతపనయింది. ''హా ! మరి ఈ సుజీ ఎవరు ?'' అంది హడలిపోయిన దానిలా.

''ఎక్కడా'' పార్థు ఆదుర్దాగా అన్నాడు.

బామ్మగారు ఏదో అనుమానం వచ్చిన దానిలా వంట ఇంట్లోకి పరిగెత్తింది. మూత తీసి, ప్రత్తి అంతా క్రిందపడేసి ఉన్న ఒత్తుల డబ్బా, చిందర వందరగా ఉన్న పోపుల డబ్బా వెక్కిరిస్తున్నాయి.

బామ్మగారు పాలిపోయిన ముఖంతో ప్రక్క గదిలోకి పరిగెత్తబోయి ఆగిపోయింది. మూత తీసిన ట్రంకు పెట్టె కనిపించి గుండె గుభేలుమని ''అమ్మో నా రెండువందలయాభయి రూపాయలు..'' అంది.

''బామ్మా. కొంప ముంచావు గదే. నా పెట్లో ఉంచిన వంద కూడా కనబడ్డంలేదు. సుజీ కోసం కొన్న చీర కూడా లేదు'' అంటూ పార్థు ఖంగారుగా పరిగెత్తుకొచ్చాడు.

అప్పటిగ్గాని బామ్మగారికి బుర్ర పనిచెయ్యలేదు. ''అదికాదురా. నువ్వు ఫోటోలో చూపించి నట్టే ఉంది. నేను సుజీనే అనుకున్నాను. మరి ఈ అమ్మాయి...'' అంటూ ఆగిపోయింది.

''చంపావు కదే బామ్మా. నీ బడాయి కాదుగానీ అదెవత్తో వచ్చి కొంప దోచుకుపోయింది. నాలుగు వందలు గోవిందార్పణం.'' అన్నాడు పార్థు బామ్మగారి మీద ఎగిరి పడుతూ.

ఏదో అనబోయిన బామ్మగారు, చిటపటలాడుతున్న పార్థుని, వెంకటగిరి చీర భుజాల చుట్టూ లాక్కుని, బిక్కు బిక్కు మంటూ గుమ్మంలో నిలబడ్డ సుజీని చూసి, బడాయి కాస్తా జారిపోగా అచేతనంగా నిలబడి పోయింది. ★

మట్టిమిద్దెలే సుఖం!

ఈ శతాబ్దం చివరకు ప్రపంచమంతటా అరబిలియను కొత్త గృహాలను నిర్మించవలసిన అవశ్యకత ఉంది. వీటిలో ఎక్కువ భాగాన్ని వర్ధమాన దేశాలలోనే నిర్మించాల్సి ఉంటుంది. అయితే కొత్త గృహాల నిర్మాణానికి తగినంత ఇటుక, కాంక్రీటు, స్టీలు లభించటం కష్టం. అందుకని గృహ నిర్మాణ నిపుణులు తమ దృష్టిని మట్టి మిద్దెలవైపు మళ్ళించారు. మట్టి మిద్దెలు కొత్తవేమీ కావు. గతంలో వీటిని విరివిగా నిర్మించేవారు. ఇప్పటికీ కొన్ని దేశాలలో గ్రామీణ ప్రాంతాలలో యివి ఉపయోగంలో ఉన్నాయి. వీటి వలన మరో ఉపయోగంకూడా వుంది. ఈ గృహాలలో వేసవికాలంలో చల్లగానూ, చలికాలంలో వేడిగానూ వుంటుంది. జర్మను నిపుణులు ఆధునిక పద్ధతుల్లో మట్టితో గృహాలను నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఈ ఫలితాలను ఇండ్లకొరత ఎక్కువగాగల వర్ధమాన దేశాలకు అందజేస్తారు.

ఇప్పుడు! ప్రపంచ ప్రసిద్ధమైన పసిమిచాయ రహస్యం ఇండియాలో!

క్లియర్-టోన్



పరిపూర్ణమైన పసిమిచాయ క్రీం

ప్రపంచమంతటా వివిధ దేశాలలో లక్షలాది సుందరులు క్రమంతప్పకుండా వాడుతున్నారు, **క్లియర్-టోన్**.

అంతర్జాతీయ ఔషధ శాస్త్రపరిశోధనా ఫలితమైన ఈ శాస్త్రబద్ధమైన పసిమిచాయ సూత్రీకరణను నికొలాస్ లాబరేటరీస్ ఇండియా లిమిటెడ్ వారు మీకందిస్తున్నారు.

అంతర్జాతీయ స్వీకరణ పొందిన సూత్రం **క్లియర్-టోన్** మీ చర్మానికి తేటను పసిమి-చాయను తెచ్చేందుకు, ఇండియాలో లభించే మరే యితర క్రీంలోనూ లేని ఒక ప్రత్యేక దినుసు కలిగి ఉంది.

క్లియర్-టోన్ క్రీం మీ చర్మానికి మరింత పసిమిచాయను తెచ్చేందుకు, మచ్చల్నీ కళంకాల్నీ తొలగించేందుకు ప్రకృతి సిద్ధంగా పనిచేస్తుంది. అందులోని శాస్త్రీయ సూత్రీకరణ హాని కలిగించే అల్ట్రావయొలెట్ కిరణాల నుండి మీకు రక్షణ కలిగించి, మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టుతుంది. అంతేకాదు, **క్లియర్-టోన్** మీ చర్మాని కవసరమైన చెమ్మను అతి సున్నితమైన పద్ధతిలో ఇస్తుంది. ఆశేనామీకై మీరే మాడండి. **క్లియర్-టోన్** క్రమం తప్పకుండా వాడండి. మరి 6 వారాల్లో దాని ఫలితాల్ని చూసి పులకరించి పొండి.



పసిమిచాయ రహస్యం-ప్రకృతి సిద్ధంగా క్లియర్-టోన్

లండన్. పారిస్. న్యూయార్క్.

daCunha/NICL/3/81-TL

స్త్రీ పునర్వివాహము



విన్నకోట సుశీలాదేవి

(గత సంచిక తరువాయి)

కొందరు స్మృతికారులు స్త్రీ పునర్వివాహానికి ఒప్పుకొనలేదు. ఒకవేళ పెళ్లి చేసుకున్నా అది శాస్త్రవిధిని జరిగే వివాహం కారాదట! కారణం — ''సకృత్ కన్యా పరిదయతే'' అంటే కన్య ఒక్కసారియే వివాహంలో దానమీయబడుతుంది. దానమిచ్చిన వస్తువును తిరిగి దానమిచ్చుట లోకంలో వుండదు కదా! అంతేకాదు సాలంకృత కన్యాదానమునకు కన్య అనన్యపూర్వయై ఉండవలెనట. కాబట్టి తిరిగి వివాహం చేసుకోని స్త్రీని స్మృతులు ప్రసంశించాయి. పురుషుడు ఎన్నిసార్లు వివాహం చేసుకున్నా సూత్రకారులు అంగీకరించారు.

భర్త మరణించిన తర్వాత తిరిగి వివాహం చేసుకున్న స్త్రీని ''పునర్భువ'' అంటారు. వాత్సాయనుడు — ''ఇంద్రియ దౌర్బల్యానికి లోనై తన సుఖం కోసం భోగియైన మరో పురుషుడిని వెదకి కొనేదే పునర్భువ'' అని ఈసడించాడు. ఈ సందర్భంలో పండిత శ్రీ జవహర్‌లాల్ మాటలు స్మరింపదగినవి—''మన నాగరికత, మన కులాచారాలు, మన న్యాయసూత్రాలు అన్నీ పురుషులు రచించినవే! తమను అధికులుగా వూహించుకుని, స్త్రీని విలాస వస్తువుగా, ఆట వస్తువుగా, వూహించుకున్న పురుషులు తమ వుపయోగం కోసం వినోదం కోసం, స్త్రీ పుట్టిందని భావించారు!''


బుద్ధుని కాలంలో హిందూ వితంతువులు ఇళ్లల్లో బాధలు పడలేక బౌద్ధ సన్యాసినులుగా చేరేవారు. థేరగాథలలో ''ఇషిదాసి'' కథ ననుసరించి పునర్వివాహం వుందని, భర్తచే హింసించబడిన స్త్రీకి తల్లిదండ్రులే మరొక వివాహం చేసేవారని తెలుస్తోంది. ''ఇషిదాసి'' మూడవసారికూడా పెళ్లి చేసుకొంటుంది. బౌద్ధ సంఘంలో వితంతువులు, విడాకులు పొందినవారు తల్లిదండ్రుల అనుమతి లేకుండాకూడా రెండవ వివాహం చేసుకోవచ్చు!

గుప్తుల కాలంలో విధవలు తిరిగి వివాహం చేసుకోడానికి అనుమతింపబడ్డారు. హుయాన్‌సాంగ్ రచనలనుబట్టి 7వ శ. లో వితంతు వివాహాలు లేవు. 9, 10 శ. లలో రాజపుత్ర స్త్రీలకు పునర్వివాహము నిషేధింపబడినది. జీవితమంతా వితంతువులుగా వుండేవారు.

తరువాత మధ్యయుగంలో స్త్రీ జీవితం విపరీతమైన బాధలకు గురైనది. మహమ్మదీయుల పాలనాకాలంలో మొదటి 500 సంవత్సరములు దేశంలో మహమ్మదీయుల బాధలు ఎక్కువైనాయి. హిందువుల ఆర్థిక, సాంఘిక, రాజకీయ జీవితము సంక్షుభితమై తారుమారయినది. ప్రజలు స్థిర శాంతులు లేక భయగ్రస్తులైనారు. 8వ శ.నకు ముందు హిందువులలో వున్న నైతికోన్నతి, బలోత్సాహాలు నశించిపోవుటచే ముస్లిము దండయాత్రలను ప్రతిఘటించలేకపోయారు. ఉన్నత జీవితాదర్శాలు లేకపోయాయి. శత్రువుల చేతిలో తాము చచ్చుట, స్త్రీలను చంపుట నేర్చారు. హిందూ పురుషులకు బయట ఆధిపత్యం చేయటం చేతకాలేదు. అందుచే ఇంటిలో అధికారం చెలాయించడం మొదలెట్టారు. బహు భార్యాత్వం, సతీసహగమనం, బాల్య వివాహాలు, స్త్రీ పునర్వివాహ నిషేధం మొదలైన దురాచారాలన్నీ వీర్యహీనులైన పురుషుల అసమర్థతకు ఫలితాలే!

19వ శ.లో ఆంగ్ల విద్యాధికులైన భారతీయ సంఘ సంస్కర్తలు, ఉదారభావాలు కలిగిన ఆంగ్ల ప్రభువులు, స్త్రీల దురాచారాలను పోగొట్టడానికి నిశ్చయించారు. 1829లో సతీసహగమనం నిషేధింపబడింది. తర్వాత 1856లో హిందూ స్త్రీల పునర్వివాహ శాసనము వచ్చింది. కానీ ఆ శాసనములో పెద్ద లోపం వుంది. పునర్వివాహం చేసుకొన్న స్త్రీకి మొదటి భర్తయొక్క ఆస్తిపై హక్కుపోతుంది. అందుచేత వితంతువుకు ఆర్థిక బలహీనత ఏర్పడి ఆమెను పెళ్లి చేసుకొనేవారికి ఆకర్షణపోయింది.

శాసనము వచ్చిన వెంటనే సతీసహగమనము నిషేధింపబడింది. కానీ హిందూ వితంతు పునర్వివాహ శాసనమును ప్రజలు పాటించలేదు. కొద్దిమంది బాల వితంతువులకు వివాహాలు అయినా, 1931 నాటికి జనాభా లెక్కలలో చాలామంది బాల వితంతువులు అవివాహితలుగానే నిలిచిపోయారు. విద్యావంతులైన తండ్రులు తమ పుత్రులకు బాల వితంతువులను చేయడానికి సమ్మతించలేదు. విద్యాధికులైన యువకులు కూడా బాలవితంతువులను చేసుకోడానికి సాహసించలేదు.



స్త్రీకి సంబంధించిన ఏ సంస్కరణనైనా తేలికగా ప్రవేశపెట్టవచ్చు! కానీ స్త్రీ పునర్వివాహ సమస్య మాత్రం చాలా జటిలమైంది. ఈనాడు సంఘంలో 3 రకాల వితంతువులున్నారు. 20 సం. లోపువారు, 20–35 మధ్య వయస్కులు, అటు తర్వాతి వయస్సువారు. మిగిలినవారి సంగతి ఎలా వున్నా, భర్త స్పర్శకు కూడా నోచుకోని బాల వితంతువులను చేసుకోడానికి కూడా ఎవరూ ముందుకు రావడంలేదు. ఇది చాలా విచారించతగ్గ విషయం!

ఈ వితంతువులలో దేశరక్షణకై ప్రాణాలర్పించిన వీరుల భార్యలుండవచ్చు! తల్లిదండ్రుల మూఢాచారాలకు బలైనవారుండవచ్చు! ఇళ్లల్లో వుండి సుఖజీవితం గడుపుతున్నవారి స్వాతంత్ర్య రక్షణ కోసం, భర్తలను కోల్పోయిన ఈ యువతులు — తల్లిదండ్రుల తప్పుకు తాము బలైన ఈ బాలవితంతువులు — జీవితాంతం దుఃఖిస్తూ కూర్చోవలసిందేనా? తిరిగి హాయిగా జీవించే అవకాశం లేదా?

ప్రభుత్వం స్త్రీ పునర్వివాహ విషయమై సమగ్రమైన శాసనం చేయాలి. భర్త చనిపోతే భార్య తిరిగి వివాహం చేసుకొన్నా మొదటి భర్త ఆస్తిపై ఆమెకు సంపూర్ణ హక్కులుండాలి. వితంతువులు విద్యావంతులగుటకు తగిన ఆర్థికాది సౌకర్యాలు కలుగచేసి విద్యావతియైన తర్వాత ఆమెకు వుద్యోగమివ్వాలి. వితంతువులను చేసుకొన్న యువకులకు వుద్యోగాలివ్వాలి. భార్య చనిపోతే పురుషుడు వితంతువునే చేసుకొనేట్లు చూడాలి! స్త్రీలు — వితంతువులను న్యూనతాభావంతో చూడరాదు! అవివాహితలైన స్త్రీలు భార్య చనిపోయిన పురుషుని పరిణయమాడరాదు.

పై సూచనలు అమలుజరిగితే వితంతువుల పరిస్థితి కొద్దిగానైనా మారవచ్చు.

శ్రీ జగద్గురు కంచికామకోటి పీఠాధిపతులు వితంతువులతో మాట్లాడరు! అది వారి నియమం! కానీ శ్రీమతి ఇందిరాగాంధీకి దర్శనమిచ్చి అరగంట సేపు మాట్లాడారని పత్రికలలో వార్త ప్రచురితమైంది. వితంతువుల కన్నీరు తుడిచి వారికి బాధోపశమనం కలిగించవలసిన పీఠాధిపతులే ఇటువంటి నిర్దయ నియమాన్ని పాటిస్తే వారి అనుయాయులు, ఇతరులు వితంతువులను ఎలా గౌరవిస్తారు?

కానీ ఒక్క విషయం మాత్రం పై వార్తవలన తెలుస్తోంది. విద్యావతియై అధికారాన్ని హస్తగతం చేసుకొన్న స్త్రీ యెడల పీఠాధిపతులు, స్మృతికారులు తమ నియమాల్ని పాటించరనేది! కావున స్త్రీలు విద్యావతులై అధికార సంపాదనకై ప్రయత్నించుట ఆవశ్యకం.

చివరగా ఒక మాట — గాంధీజీ ''మనమధ్య వేలాదిమంది వితంతువులు నిరాశానిస్పృహలతో బ్రతుకుతున్నంత కాలం మనం ఏ క్షణాన్నైనా పేలిపోయే అగ్నిపర్వతంమీద కూర్చున్నట్లే! అందుచేత మనం హిందూ ధర్మాన్ని పవిత్రంగా వుంచాలంటే ఈ నిర్బంధ వైధవ్యాన్ని రూపుమాపాలి!'' అని అన్నారు.



కవితాగానం చేసే కళ్లకు...
ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
యవ్వనంతో మెరిపించే వనితల వదనాలను
ఆకర్షించే అతివల కళ్లను, అందంగా
కొనచూపులతో సమ్మోహింపచేసేది ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్లను దోషమేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది...
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
ఐటెక్స్ 39 సంవత్సరములుగ మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
EYETEX REGD.
Eyetex REGD
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033
Imageads-AL 1293 Tel



“ఎవరయ్యా నీకు మేకప్ చేసింది - అసలు నీ వేషం డాక్టరా, లాయరా ?”

సినిమా

—జి.వి.జి.

ఇల్లంతా పందడిలో సుబ్బలక్ష్మి హంగామా

సుబ్బలక్ష్మి (ప్రభ) పాల కేన్‌ను నెత్తిన పెట్టుకొని వచ్చింది. పళ్ళు తోముకుంటూ బయట నిలుచొనున్న మోహన్ (చంద్రమోహన్) నుచూసి, “పతిగారిల్లెక్కడండీ?” అంది.

మోహన్ సంతోషంతో “అదిగో ఆ లోపల...దా...తీసుకెళ్తా,” అంటూ ఓ మూసిన తలుపు దగ్గరికి తీసుకెళ్ళాడు.

“అయ్యగారూ, అయ్యగారూ! పాలు తెచ్చానండీ!” బిగ్గరగా అరిచింది సుబ్బలక్ష్మి.

తలుపులు భళ్ళున తెరుచుకున్నాయి. పతి (నూతన్ ప్రసాద్) అయోమయంగా చూస్తూ, “కలా? వైష్ణవమాయా! పెళ్ళయిన ఈ పదేళ్ళలో నాకు ప్రతిపత్తి నిచ్చి పిల్చిన తొలి ప్రాణి—నీకు స్వాగతం! ఎవరమ్మా నీవు—ద్వారకా పురవాసివా ?” అన్నాడు.

మోహన్ జవాబిచ్చాడు : “వరదయ్య అక్కట... ఊర్నుంచి వచ్చింది.”

“ని ప్రాంప్టింగ్ ఏమిటి ? అసలీ ఫాలోయింగ్ ఏమిటి?” పతి విసుక్కున్నాడు.

“అయ్యగారూ ! గిన్నె తెండి. పాలుపోస్తా,” అంది లక్ష్మి.

ఇంతలో వంట గదిలోంచి పతి భార్య ఉమ (సువర్ణ) వస్తూ, “ఏమే! పాలు తెస్తే—‘అమ్మగారూ’ అన్లేవూ? అయ్యగార్ని పిలుస్తావ్?” అంటూ తీక్షణంగా చూసింది.

“మా తమ్ముడు చెప్పాడండీ—అయ్యగారే ఇంటి పన్ను చేస్తారని. అందుకనిపిల్చానండి,” అంది లక్ష్మి.

పతి నెత్తి బాదుకుంటూ, “ఛీ! నా బ్రతుకు ఇలా గ్రామగ్రామానికీ కలరాలా వ్యాపించిందన్న మాట? ఛీ! విన్నవసరంగా మంచిదానవను కున్నాను,” అన్నాడు.

ఉమ “సర్లే...పాలుపోసి పోవే!” అంది.

లక్ష్మి ఒక్కడుగు ముందుకు వేసి, “ఇదిగో—ఏమమ్మో! నిన్ను ‘అమ్మగారూ!’ అని పిలిస్తే, నువ్వు మర్యాద లేకుండా ‘ఒసే—అసే’ అంటే ఊరుకునేదిలేదు. అయినా, ఆడదానికి అంత ఇసురుండకూడదు,” అంటూ విసురుగా పక్క వాటాకు వెళ్ళిపోయింది.

రేలంగి నరసింహారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో యు. ఎస్. ఆర్. మోహనరావు నిర్మించిన రాజలక్ష్మి కంబైన్స్ “ఇల్లంతా సందడి” చిత్రం త్వరలో విడుదలవబోతోంది.





“వ

ఎ. ఎస్. ఆర్.. కె. రాఘవేంద్రరావుల చిత్రం

“నవంబర్ 1నుంచి 10వరకు, డిసెంబర్ 1 నుంచి 10 వరకు, జనవరి 10 నుంచి 20వరకు మూడు షెడ్యూల్స్‌లో చిత్రం పూర్తయిపోతుంది.” అన్నారు చలసాని గోపి. ఈయన “గజదొంగ” అనంతరం కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నిర్మించే చిత్రంలో ఎ. ఎస్. ఆర్. సరసన జయసుధ నాయిక. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, భాస్కరరాజా ప్రభృత సాంకేతికవర్గం.

“అమరగీతం”లో పూర్ణిమాజయరాం





(ప్రతీ)కారం"లో శోభన్‌బాబు, విజయశాంతి

ప్రతీకారంలో ప్రత్యక్ష సాక్ష్యం

కోర్టు... బోనులో ఎస్. ఐ. శ్రీకాంత్ (మురళీమోహన్) నిలుచొని ఉన్నాడు. విశేష మేమిటంటే – ముద్దాయి అయిన కమీషనర్ కమలనాథ్ చిన్నకొడుకతను. తండ్రిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరచిన ధర్మవర్తనుడు. కాని, పెద్దకొడుకు లాయర్ శ్రీనాథ్ (శోభన్‌బాబు)కు తండ్రి నిర్దోషి అని గాఢ విశ్వాసం. ఆ విషయాన్ని నిరూపించేందుకు తన అనుభవాన్ని, తెలివితేటలను ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నాడు.

ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేచి, ఎస్. ఐ. ని పరీక్షించనారంభించాడు : "హత్య జరిగిన గదిలో కమీషనర్ ఐడెంటిటీ కార్డూ, వాచీ మీకు దొరికాయి ?" అంటూ ప్రశ్నార్థకంగా చూశాడు.

"అవును." ఎస్. ఐ. సమాధానం.

"అక్కడనుంచి కమీషనర్ కారులో పారిపోవడం కూడా మీరు చూశారు."

"అవును."

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెళ్లి కూర్చున్నాక శ్రీనాథ్ లేచి, బోను దగ్గరికి వచ్చాడు. "కమీషనర్, గారి కారు స్పీడుగా పోవడం మీరు చూశారు ?"

"అవును," అన్నాడు ఎస్. ఐ.

"అందులో కమీషనర్‌గారు మీకు కనిపించారా?"

"లేదు. కాని, వారు కారు నడిపే తీరు నాకు బాగా తెలుసు."

"నే నడిగేది – ఆ కారులో కమీషనర్ గారుండటం మీరు చూశారా అని ?"

"చూడలేదు."

తనకు కావాల్సిన పాయింట్ దొరికేసరికి తన వాదన బలపడబోతోందన్న విశ్వాసంతో సంబర పడిపోయిన లాయర్ శ్రీనాథ్, జడ్జి వైపు తిరిగి, "దట్సాల్ యువరానర్ !" అన్నాడు.

జడ్జి నోట్ చేసుకున్నాడు.

త్వరలో విడుదలయ్యే శ్రీనాథ్ మూవీస్ "ప్రతీకారం" చిత్రంలో లాయర్ శ్రీనాథ్‌గా, కమీషనర్ కమలనాథ్‌గా శోభన్‌బాబు రెండు విలక్షణమైన పాత్రలు నిర్వహించారు. శారద, మోహన్‌బాబు, రావు గోపాలరావు, విజయశాంతి, శ్రీగంగ ఇతర ముఖ్య భూమికలు నిర్వహించారు.

జి. రామినీడు దర్శకత్వంలో ఆలపాటి రంగారావు నిర్మించిన ఈ చిత్రానికి కోగంటి భాస్కరరావు నిర్వహణ బాధ్యతలు వహించారు.

మేఘసందేశం

"హైదరాబాద్‌లో జూన్ 15 నుంచి 20వరకు చివరి షెడ్యూల్ జరిగింది," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన దరకత్వం వహిస్తూ నిర్మించే తారక ప్రభు ఫిలిమ్స్ ప్రతిష్ఠాత్మకచిత్రం "మేఘసందేశం" చివరి షెడ్యూల్లో ఎ.ఎన్. ఆర్. మంగళంపల్లి బాలమురళీకృష్ణ, జయసుధ, జయప్రద, జగ్గయ్య పాల్గొన్నారు. ఈ చిత్రంలో రమేష్ నాయుడు స్వరకల్పనలో దేవులపల్లి, వేటూరి గీతాలు, జయదేవుని అష్టపదులు, సెల్వరాజ్ ఛాయ ఇతర ఆకర్షణలు.

"తయ్యాల అమ్మాయి-తలవారి అబ్బాయి"లో రాధిక, చంద్రమోహన్



అవి - ఇవి

★ గాయని ఎల్. ఆర్. ఈశ్వరి పూర్తి పేరు లూర్దుమేరి రాజేశ్వరి. వహీదారెహమాన్‌కు భరతనాట్య శిక్షణ ఇచ్చిన తిరువెందూర్ టి. మీనాక్షి సుందరంపిళ్ళై వద్ద ఈమెకూడా శాస్త్రీయ నృత్యం అభ్యసించింది.

★ ఎస్. పి. బి. (సూపర్ ప్లేబాక్ సింగర్) చాలా హిందీ చిత్రాల్లో పాడుతున్నారిప్పుడు. కె. ఆర్. జి. నిర్మించే ఒక 'తమిళ చిత్రానికి' తొలిసారిగా సంగీత దర్శకత్వం వహించబోతున్నారు. 7వ తరగతి చదువుతున్న ఈయన కుమార్తె పల్లవి (వయసు 11), 6వ తరగతి చదువుతున్న కొడుకు కల్యాణ శరణ్ (వయసు 10), కాలేజీలో చదువుకుంటూన్న శైలజ చెల్లెలు వసంత (16) అందరూ కలిసి కె. భాగ్యరాజ్ దర్శకత్వం వహించే "డార్లింగ్ డార్లింగ్" చిత్రానికి ఇటీవల ఒక పాట పాడారు. శరణ్ 'డ్రమ్స్' వాయించగలడు. పల్లవి కర్ణాటక సంగీతంతోపాటు భరతనాట్యం కూడా నేర్చుకుంటోంది. ఈమె రెండేళ్ళకు ముందు "పౌర్ణమి" అనే తమిళ చిత్రంలో శంకర్ గణేశ్ సంగీత దర్శకత్వంలో ఓ పాట పాడింది. ఇప్పుడు తాతినేని ప్రకాశరావు దర్శకత్వం నెఱపే చిల్డ్రన్స్ ఫిలిమ్ సొసైటీవారి "ఎంగళాలెయుం ముడియుం" [మాచేత కూడా వీలవుతుంది] అనే తమిళ చిత్రంలో శరణ్, పల్లవి నటిస్తున్నారుకూడా. పల్లవి మూగపిల్లగా నటించడమేకాక ఆ చిత్రంలో పాల్గొనే మరో బాలికకు ప్లేబాక్ పాడింది. ఎస్. పి. బి. అమెరికాలో సంగీత కచ్చేరీలు చేసినప్పుడు ఆయనతో కలిసి పల్లవి 'బ్రోచేవారెవరురా' కీర్తనను అద్భుతంగా పాడి, కరఘోషలు అందుకుంది. "నేను కూడా కర్ణాటక సంగీతాన్ని క్షుణ్ణంగా అభ్యసించి శాస్త్రీయ సంగీత కచ్చేరీలు చేయాలని ఉంది," అన్నారు ఎస్. పి. బి.

★ హేమమాలిని తల్లి జయాచక్రవర్తి బహుభాషా కోవిదురాలు. హిందీలో ఎం. ఎ. పట్టభద్రురాలు.

★ తమిళ దర్శకుడు కడలూర్ పురుషోత్తం సెట్‌లో ఆంగ్ల పదం ఒక్కటైనా ప్రయోగించడు — "రెడీగా ఉన్నారా?" అనడానికి బదులు "అందరూ సిద్ధమేనా?" అని, "సైలెన్స్" బదులు "నిశ్శబ్దం" అని, "స్టార్ట్!" అనడానికి బదులు "ప్రారంభించండి!" అని "కట్" బదులు "ఆపండి!" అని తమిళంలోనే సూచనలు ఇవ్వడం అలవాటు.

★ బాలు మహేంద్ర దర్శకత్వం నెఱపే తొలి మలయాళ చిత్రంలో హిందీ నటుడు అమోల్ పాలేకర్ నటించబోతున్నాడు.

★ అమోల్ పాలేకర్‌తో కొంత భాగం షూటింగ్ జరిపిన ఓ హిందీ చిత్ర నిర్మాత ఆ చిత్రంలో అతని స్థానే కమలహాసన్‌ను బుక్ చేయదలిస్తే, "సారీ! తోటి నటుడ్ని తొలగించి ఆ స్థానంలో నన్ను నటింపచేయడానికి ప్రయత్నించడం నాకు సుతరామూ ఇష్టంలేదు," అని కమల్ తిరస్కరించాడట.

★ చాలా కాలం తర్వాత డింపిల్ కపాడియా మూవీ కెమెరాముందు నటించబోతోంది. ఆ చిత్రానికి రమేష్ సిప్పీ నిర్మాత.

★ మాధవి చెల్లెలు కీర్తికి ఇదివరకు కొందరు డైరెక్టర్‌లు మేకప్ టెస్ట్‌లు చేశారు. ఈమె ఎంతటి అదృష్టవంతురాలంటే తొలిసారిగా ఈమెకు కె. బాలచందర్ చిత్రంలో అవకాశం లభించింది. ఆయన దర్శకత్వం నెఱపే "అగ్నిసాక్షి" చిత్రంలో ఒక కథానాయికగా నటిస్తోంది.




'పగబట్టిన సింహం'లో ప్రభ


సినిమా

"భారతమ్మ ముద్దుబిడ్డలు"

"ఆర్టిస్టులనే కాక టెక్నీషియన్‌లను కూడా కొత్తవారినే పరిచయం చేస్తున్నాం," అన్నారు ఫెలీనా నాగేశ్వరరావు. ఈయన కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా సినిమా రంగానికి చిరపరిచితుడు. ఫెలీనా ఆర్ట్ క్రియేషన్స్‌వారి పై తొలి చిత్రానికి ఎన్నో నాటకాలకు దర్శకత్వం నెఱపిన ప్రజానాట్యమండలి సభ్యుడు "వీరా" డైరెక్టరు. "జూలై 7 నుంచి 9 వరకు పాటలు రికార్డు చేస్తాం. నవంబర్ 7 నుంచి విజయవాడలో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేసి, జనవరి 7న విడుదల చేయాలనుకుంటున్నాం," అని నిర్మాత తెలియజేశారు.







నా ప్రపంచం వికసించింది
...దాన్ని పెంచి పోషిస్తోంది జై కిసాన్



జైకిసాన్ అంటే సమృద్ధి, సంతోషాల దూత. ఉత్తమ పద్ధతిలో తయారైన జైకిసాన్ ఎరువులు అత్యంత పోషణనిచ్చేవి—అవి నీటిలో ఇట్టే కరిగి మొక్కలకు వెంటనే అందుతాయి. ఫలితం—బలమైన వేళ్లు, ఏపుగా పెరిగే మొక్కలు. ఈ రోజే జనప్రియమైన జైకిసాన్ ఎరువులు తెచ్చుకోండి, మీ అదృష్టాన్ని పండించుకోండి. ప్రతి పంటకీ, ప్రతి నేలకీ అనువైన ఉత్తమ ఎరువులు—జైకిసాన్ ఎరువులు.


జై కిసాన్ యూరియా 46.4% నత్రజని
జై కిసాన్ యూరంఫాస్ 28:28:0
జై కిసాన్ సంపూర్ణ 19:19:19
జై కిసాన్ సౌభాగ్య 14:35:14
జై కిసాన్ డయంఫాస్ 18:46:0

ఉత్తమ పద్ధతిలో ఉపయోగిస్తే ఉత్తమ ఫలితాలు :
జైకిసాన్ ఎరువులు అద్భుత ఫలితాలు ఇవ్వాలంటే వాటిని తగిన విధంగా ఉపయోగించాలి. అందేత, ఈ రోజే, మీకు దగ్గరలోని జువారి వారి పసుపు పచ్చని దుకాణానికి వెళ్లండి. ఎరువుల్ని సరిగా ఉపయోగించే పద్ధతి తెలిపే ఉచిత కరపత్రాన్ని పుచ్చుకోండి. ఆ దుకాణంలో మీకు మట్టి పరీక్ష ఫలితాలను అనుసరించి అన్ని పంటలకూ కావలసిన అన్ని రకాల సలహాలూ లభిస్తాయి. ఈ రోజే మీ పంటనీ, మట్టినీ బట్టి మీ ప్రియమైన జైకిసాన్ ఎరువు ఎంచుకోండి, సరైన పద్ధతిలో ఉపయోగించి పుష్కలమైన పంట పండించండి ... మీ కలలు నిజం చేసే ఎరువులు మీ ప్రియమైన జైకిసాన్ ఎరువులు. అవి దొరికే చోటు—జువారి వారి పసుపుపచ్చ దుకాణం!

జై కిసాన్ ఎరువులు-అత్యంత శక్తికీ, సత్వర పెరుగుదలకూ

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు :
సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగపూర్, పుణే, జువారినగర్.





LINTAS-ZUA. 98-2315 TL



సినిమా

మొండిఘటంలో పందిగ్ధావస్థ

అలిగి ఇంట్లోంచివెళ్ళిపోతూన్న రవి(చిరంజీవి)ని ఈశ్వర్ (ఈశ్వరరావు) ఆపాడు. "రవీ! ఏమిట్రా ఇది?"

"అడ్డులేరా ?" అన్నాడు రవి.

"రవీ! ప్లీజ్...నీ ఆవేశాన్ని చంపేయ్! నీ మంచి కోరి చెబుతున్నా. పెద్దల మాటలు మన్నించు... నువ్వు జైలు కెళ్ళింది నా గురించి. ఇప్పుడు నువ్వు నాన్నగారిని ఎదిరించి ఇల్లు విడిచి వెళ్ళిపోతే—నాకు జీవితాంతం మనశ్శాంతి ఉండదురా. దయచేసి అమ్మ కోసమైనా నీ స్వభావాన్ని మార్చుకో...ప్లీజ్! లోపలికి పదరా!"

గీత (రాధిక) కూడా బతిమాలింది. "బావా! నీ ఆశయాలకోసం మమ్మల్నందర్నీ వదిలేసి వెళ్ళిపోవడానికి తయారయ్యావు. నువ్వింత స్వార్థపరుడవని నేనూహించలేదు. ఇన్నాళ్ళూ మా అందరి మాట కాదని చెడు నెదిరించావు. మంచికి నిలబడ్డావు. కాని, ఈ సంఘం నీకేమిచ్చింది? 'నేరస్థుడు' అనే బిరుదు. అందుకే నా మాట విను...లోపలికి పద, బావా!"

రవి సంధిగ్ధావస్థలో పడ్డాడు.

దగ్గుబాటి భాస్కరరావు నిర్మించే అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ "మొండిఘటం" చిత్రానికి రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు.


దాసరి దర్శకత్వంలో కవిరత్నా మూవీస్ ద్వితీయచిత్రం

"అంతా కొత్తవారితోనే తీస్తున్నాం. రంగస్థలానుభవంగల వారికే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన రచన, దర్శకత్వంలో లోగడ తయారైన "స్వర్గం—నరకం, నీడ" చిత్రాలు ఎంతటి ఘనవిజయాన్ని సాధించాయో అందరూ ఎరిగినదే. "ఆగస్ట్ 1నుంచి మన రాష్ట్రంలో షూటింగ్. సెప్టెంబర్‌కల్లా పూర్తయిపోతుంది," అన్నారు నిర్మాత కె. భానుప్రసాద్. ఈ చిత్రం కొసరాజు రాఘవయ్య చౌదరి సమర్పణ.

"వాంపల్లి వాగు"

స్వాతి చిత్ర కంబైన్స్ వారి పై చిత్రం తుది మెరుగులు దిద్దుకుంటున్నట్లు నిర్మాతలు వెంకటేశ్వరరావు, సుబ్బారెడ్డి తెలియజేశారు. మోహన్‌బాబు, రంగనాథ్, షావుకారు జానకి, సుమలత, సువర్ణ, జయమాలిని, జ్యోతిలక్ష్మి, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, సి.హెచ్. కృష్ణమూర్తి పాల్గొన్నారు. దాసరి నారాయణరావు కథకు గొల్లపూడి సంభాషణల కర్త. సత్యం, కె. ఎస్. హరి, భాస్కరరాజు, కృష్ణంరాజు, రావుశ్రీ, కృష్ణ, శాంతిబాబు ప్రభృత సాంకేతికబృందం. ఎం. ఎస్. కోటారెడ్డి దర్శకుడు.

"ఏకలవ్య"లో జయంతి



'జగ్గు'లో కృష్ణంరాజు, గీత


అమరగీతంలో విశ్వక్రమణ

రవి విచారంగా "మిమ్మల్ని విడిచి వెళ్లాలంటే నాకెంతో బాధగా ఉంది. అయినా, అనాధాశ్రమం నుంచి బయటపడ్డ నాకు లోకంలో హితులు, స్నేహితులు అన్నీ మీరే. మొట్టమొదటిసారి నేను పాడటానికి వెళ్తున్నప్పుడు మంచి డ్రస్ కూడా లేకపోతే, మీ డ్రస్ నాకిచ్చారు. రాత్రి పగలనకుండా పాటలు పాడుతూ ఎంతో ఇబ్బంది కలిగించాను. నేను, చంద్రం చేసిన తప్పులేవైనా ఉంటే, దయచేసి క్షమించండి!" అన్నాడు ముకుళిత హస్తాలతో.

మణి హృదయం ద్రవించింది. "రవీ! నిజం చెప్పాలంటే నేను దేనికీ బాధపడను. కాని, నువ్వీ బిల్డింగ్ విడిచిపెట్టి వెళ్తున్నావంటే — నాకెంతో బాధగా ఉంది. ఆవేశంలో నిన్ను ఎన్నెన్నో తిట్లు తిట్టేవాడ్ని. అదంతా మనసులో పెట్టుకోకు!" అంటూ రవిని భారంగా సాగనంపాడు.

సుందరరాజ్ దర్శకత్వంలో ప్రతికేయుడు గోటేటి శ్రీరామారావు నిర్మించిన గోటేటి ఫిలిమ్స్ "అమరగీతం" చిత్రంలో మోహన్, పూర్ణిమా జయరాంలు నాయకా నాయికలు. వేటూరి రచన, ఇళయరాజా సంగీతం తెర వెనుక హంగులు.

'కీర్తి — కాంత — కనకం'లో మంగళగౌరి



సినిమా



'ప్రేమ నక్షత్రం'లో సుధాకర్, కృష్ణ, సులక్షణ

ప్రజాశక్తి

"అట్టడుగు ప్రజల్ని దోపిడీ చేస్తున్న దుండగుల ఆటలు కట్టించడానికి, పునాది వర్గాన్ని పెకల్పటానికి — పరిష్కార మార్గం చూపే మరో చిత్రమే 'ప్రజాశక్తి'. ఐతే, ఇంతవరకు నేను రూపొందించిన చిత్రాలన్నిటికీ భిన్నంగా ఉంటుందిది. అణు యుగంలో అడుగెట్టినా — రాతి యుగంనాటి మూఢాచారాలను మనవాళ్ళు కొందరు ఇంకా మరిచి పోలేదు. దేవుడి పేరిట దోపిడీ నిరాటంకంగా సాగుతోంది. కుల మత జాతి విభేదాలు సమసిపోయి సమ సమాజం, సమానత్వం స్థిరపడిన నాడే ప్రతి వ్యక్తి దేశ సౌభాగ్యమే తన విధిగా భావిస్తాడు. ప్రజాబలమే కొండంత అండగా మా నవతరం పిక్చర్స్ పతాకంలో 'ప్రజాశక్తి' చిత్రాన్ని జూన్ మొదటివారం నుంచి మన రాష్ట్రంలో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తిచేస్తాను," అన్నారు మాదాల రంగారావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే రాసి, నిర్మాణ సారథ్యం వహించే "ప్రజాశక్తి" చిత్రానికి ప్రస్తుత సెన్సార్ బోర్డ్ సభ్యుడు కొమ్మినేని కృష్ణమూర్తి దర్శకుడు. ఎం. జి. రామారావు సంభాషణలు, ఆర్. రామారావు ఛాయ, చక్రవర్తి సంగీతం, కుమార్ శిల్పం, హనుమంతరావు కూర్పు, టి. కృష్ణ, గోగినేని నరసింహారావు సహకార దర్శకత్వం నిర్వహిస్తారు.

మాదాల రంగారావు సారథ్యంలో మరో చిత్రం

బీరమ్ మస్తాన్‌రావు దర్శకత్వంలో నిర్మాత వజ్జ సుబ్బారావు అక్టోబర్ నుంచి ప్రారంభించే రెడ్ రోజ్ మూవీస్ చిత్రానికి మాదాల రంగారావు నిర్మాణ సారథి, ప్రధాన పాత్రధారి. చక్రవర్తి సంగీత దర్శకుడు.

'పెళ్ళీడు పిల్లలు'లో శరత్‌బాబు, సంగీత





హైదరాబాదు మరియు సికందరాబాదులో మాత్రమే లభ్యం.
చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం.
STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH.


Rediffusion/GPI/1576TL


సినిమా

త్రిశూలం

"రాజమండ్రి ప్రాంతాలలో జూన్ 15 నుంచి జూలై 15వరకు జరిగే మరి షెడ్యూల్‌తో షూటింగ్ ఫినిషవుతుంది," అన్నారు యువచిత్ర పతాకంలో "త్రిశూలం" చిత్రాన్ని నిర్మించే కె. మురారి. కృష్ణంరాజు సరసన శ్రీదేవి, రాధిక నాయికలు. జయసుధ ఓ విలక్షణమైన పాత్రలో కనిపిస్తుంది. ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, గొల్లపూడి, వీరభద్రరావు, వేలు, గెస్ట్‌గా అల్లు రామలింగయ్య ఇతర పాత్రధారులు. సత్యానంద్, కె. వి. మహదేవన్, తోట, కె. ఎస్. ప్రకాష్, జి.జి. కృష్ణారావు, తార, రామారావు, యోగానంద్ ప్రభృత సాంకేతిక బృందంతో కె. నరసింహం నాయుడు సమర్పిస్తారీ చిత్రాన్ని. ★

'ఈ చరిత్ర ఏ సిరాతో'లో జ్యోతి





తెర వెనక

భమిడి శకుంతల

ఆఫీసరు వేద్రాది కాలింగ్ బెల్ కొట్టగానే వచ్చి నిలబడ్డాడు, ప్యూన్ శంకరయ్య "సార్" అంటూ!

"పార్వతీశం గారిని పిలు" చెప్పాడు ఆయన.

రెండు నిముషాల తరువాత ప్యూను వచ్చి చెప్పాడు, యింకా రాలేదని. వేద్రాదికి ఆరోజు శని వారం అని ఎందుకో గుర్తుకు రాగానే "ఓహ్. మరిచిపోయాను. ఇవాళ పార్వతీశం గారి రాక, పద కొండు గంటలకే కదూ!" అనుకున్నాడు.

ఏభై అయిదేళ్ళ పార్వతీశం గారు, ఒక కేంద్ర ప్రభుత్వ ఆఫీసులో ఓ ముఖ్యమైన సెక్షనుకు సూపర్నెంటు. ముప్పై అయిదేళ్ళ సర్వీసులో ఆయనకు తెలిసింది — సిన్సియరుగా పనిచేయటం, నెలవగానే రెవిన్యూస్టాంపు కెదురుగా యిచ్చిన జీతం జేబులో వేసుకోడం, ముక్కుకు సూటిగా నడవటం — తప్పించి వేరేదేమీ పట్టించుకోని పాత కాలపు మనిషి.

పార్వతీశం రోజూ ఉదయం అయిదింటికే తన దిన చర్య మొదలుపెట్టి, ఎనిమిదిన్నరకే యింటి నుంచి ఆఫీసు పర్యానికి బయలుదేరి దారిలో వున్న దేవుళ్ళందరిని పలకరించుకొంటూ తొమ్మిదిన్నరకు ఆఫీసు చేరతాడు.

అటెండెన్సు రిజిష్టరులో సంతకం చేసి, పావు గంట సేపు రామకోటి రాస్తాడు. భగవద్గీతలో పది శ్లోకాలు పారాయణం చేసి ఆ రోజు చేయవలసిన పని తాలూకు ఫైళ్ళు, కాగితాలు ముందేసుకొని యంత్రం లాగ పనిచేసుకు పోతాడు.

టంచన్‌గా ఒంటి గంటకు పని నిలుపుచేసి, చెట్టుక్రింద లోకాభిరామాయణంలో చేరి రాజ కీయాలు, సినిమా కబుర్లు, మొదలైన అంశాల మీద అనర్గళంగా వుపన్యాసం దంచుతాడు.

రెండయ్యేసరికి సెక్షను చేరి తిరిగి కాగితాలు, ఫైళ్ళతో కుస్తీ పడతాడు. అయిదింటికే తోటి గుమాస్తాలు, సూపర్నెంట్లు, వెళ్ళిపోయినా పార్వతీశం మాత్రం ఆ రోజు పనయితే మాత్రం సీట్లోంచి కదలడు.

మొత్తంమీద ఆరు గంటలకు ఆఫీసునుంచి బయటపడి యింటికి వెళ్ళే దారిలోని దేవుళ్ళందరిని పలకరిస్తూ, కూరలు కొనుక్కొని యిల్లు చేరేసరికి ఎనిమిది దాటుతుంది, రాత్రి.

భోజనం చేసి, తనతో తెచ్చిన ఆఫీసు ఫైళ్ళని తెరిచి వాటిమీద దృష్టి కేంద్రీకరించి... ఎప్పుడో నిద్రలోకి జారేసరికి, ఆయనకి ఓ ఆనందం, తృప్తి కలుగుతుంది.

అందుకే ఆఫీసర్ల దృష్టిలో "పార్వతీశం సిన్సియర్ అండ్ ఎఫిషియంట్ ఉద్యోగి;" అటువంటివాడు, ఆఫీసర్లకు ఓ వరం.

మహాత్ముడిలా తిట్టినా, ఏమన్నా పట్టించు కోడు. ఎదురు తిరగడు... తనకిది కావాలి అని ఆఫీసర్లని కోరడు... స్టాఫుపట్ల చాలా వుదాసీనంగా వుంటూ, వాళ్ళు పని చేయకపోయినా వాళ్ళ పని కూడా తనే చేస్తూ, వారిచేత "మా సూపర్నెంటు చాలా మంచివాడు" అనిపించుకొంటున్నాడు. అదే ఆయన కోరుకునే వరం.

* * *

"చూడండి పార్వతీశంగారూ! రామకోటి రాసుకోడం, భగవద్గీత శ్లోకాలు చదవటం, మీ పని, స్టాఫు పని చేసుకోడమేనా, మీ విధి? మీ స్టాఫు ఎప్పుడొస్తున్నారు, ఏం పని చేస్తున్నారు, ఎక్కడెక్కడ కాలక్షేపం చేస్తున్నారు? మొదలైన విషయాల గురించి కూడా మీరు శ్రద్ధ వహించాలి... వాళ్ళు అడిగినప్పుడల్లా సెలవు రికమెండ్ చేయటం బాగోలేదు... ఆ రాజ్యలక్ష్మి చూడండి, ఎంతసేపూ పుస్తకాలు, నవలలు చదవటం; లేదా మఫ్లర్లు ఏదో అల్లిక చేసుకోడం, అంతగా లేకపోతే కునికిపాట్లు పడటం... అంతకన్నా ఏమైనా గమనించారా మీరు?

"శోభనం పెళ్ళికూతుర్లా అలంకరించుకొని తనచుట్టూ జనాన్ని ఆకర్షించుకొంటూ, తన పని... వాళ్ళ పని కూడా ఎగవామం పెడులోంది... తను ఆఫీసుకు వస్తోందో, ఫాషన్ పెరేడ్‌కు వస్తోందో ఎప్పుడైనా తెలుసుకొన్నారా?..."

ఆఫీసరు రూములో, పార్వతీశం మామూలుగానే ఆ రోజు కూడా ఆ విధమైన మందలింపులు, హెచ్చరికలు స్వీకరించి బయటకు అడుగుపెట్టే డు. వారానికి ఒక్కసారైనా ఆఫీసరుచేత ఆవిధంగా అనిపించుకోకపోతే ఆయనకు పని చేసినట్లు తోచదు.

పదిహేనేళ్ళ సూపర్నెంటు అనుభవంలో ఆయన ఎంతోమంది ఆఫీసర్లని, వారి కేకలు — తిట్లు — మందలింపులు... పొందేడు. అయినా ఆయన బాధపడడు, విచారించడు.

* * *

పార్వతీశం భార్య సుభద్ర. ఆవిడ అదృష్టం బాగోలేక చదువుకోకపోయినా, లోకజ్ఞానం విషయంలో ఎంతో అనుభవం పత్రికలు, పుస్తకాల ద్వారా తెలుసుకొంది. తన భర్తకి యిల్లు, ఆఫీసు తప్పించి వేరే ఆలోచన లేకపోవటంపట్ల ఎంతో విచారంగా వుంటుంది. కాని ఆవిడ భర్త వైఖరి పట్ల అంతకన్నా ఏమీ చేయలేదు.

"ఇన్నేళ్ళనుంచి ఉద్యోగం చేస్తున్నారు...

ఏం సాధించేరు ? ఇల్లు, భార్య, పిల్లలు, చదువులు... ఎప్పుడైనా పట్టించుకొన్నారా ? ఎంత సేపూ ఆఫీసూ, పనేనా ? ఇంతచేసినా మెప్పూ, గౌరవం ఏమైనా వున్నాయా ? మీ సెక్షన్లో స్టాఫు పని చేయకపోతే వాళ్ళ పని మీరు చేయాలా ? వాళ్ళకి జీతాలు రావటంలేదూ ? ఆమాత్రం జ్ఞానం లేదా వాళ్ళకి ? బాధ్యత మరిచిపోయి, చెట్లక్రింద రోడ్డుమీద "జీతాలు పెంచాలం"టూ, ప్రభుత్వాన్ని నిరశిస్తూ సమ్మెలు చేయటం అలవాటయిపోయిన వారందరికీ... యివేమీ తెలియవా ? ఎంత అమాయకు లండీ మీరు ?

ఇంతకీ మీరు తాళి కట్టింది నాకా, ఆఫీసుకా? బొత్తిగా లౌక్యం, రాజకీయం తెలీదు మీకు! మీ ఒక్కరు పని చేయకపోతే, యీ దేశానికి ఏం ప్రమాదం రాదు. ఎన్నో లక్షలమంది వుద్యోగులు జీతాల కోసమే ఆఫీసులకు వెడుతున్నారు...

ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా యిలా పనిచేస్తే రేపు మీకేదయినా అయితే ఎవరు చూస్తా రండీ ? పోనీ... ఓ ముఖ్యమైన సెక్షన్లో పని చేస్తూ, ఆఫీసర్ల దృష్టిలో మంచి పేరు పొంది కూడా మీ తమ్ముడికి కనీసం ప్యూను వుద్యోగం సంపాదించుకోలేకపోయారు...

రోజులు మారుతున్నాయి... మనుషులు, అలవాట్లు, పద్ధతులు మారిపోతున్నాయి... కాని మీరు మాత్రం మారకపోవటం కేవలం మా దురదృష్టం... భవిష్యత్తుని ఆలోచించటం, మమ్మల్ని సుఖపెట్టడం నేర్చుకోండి యిప్పటికైనా!"

పార్వతీశానికి భార్య మాటలు కొత్తగాదు. వెలకోసారయినా వినకపోతే తనకేదో అనారోగ్యంగా వున్నట్లు అనిపిస్తుంది...

*   *   *

నిజమే! పార్వతీశం నిసలైన ఉద్యోగి. రామకోటి వ్రాయటంవల్లనైతేనేం, భగవద్గీత పారాయణం చేయటంవల్లనైతేనేం ఆయనకి న్యాయం, నీతి, ధర్మం, నిజాయితీ తప్పించి మరేదీ తెలియదు. క్రిందస్థాయినుంచి, పైస్థాయివరకూ అలుముకున్న అవినీతి అంటే ఆయనకు ఎలర్జీ! తన సెక్షన్లో... తనతోపాటు పనిచేసే స్టాఫు అవినీతిపరులు అని తెలిసికూడ కళ్ళు మూసుకొంటాడు. వారిస్తే తనకే ప్రమాదం అని తెలుసు. అందుకే చూసీ చూడ నట్లుంటాడు.

తను లంచాలు పుచ్చుకోడు. కాని బయటి ప్రపంచంలో లంచం యివ్వందే పనులు జరగవు... ఏం చేస్తాడు. వాళ్ళు గడ్డి కరుస్తున్నారని తను గడ్డి కరవలేదు కదా ?

పార్వతీశం ఎస్టాబ్లిష్మెంట్ సెక్షను సూపర్నెంటు. అయిదేళ్ళనుంచి అదే సెక్షన్లో వుంటూ ఎంతోమందికి ఉద్యోగాలు...ప్రమోషన్లు... ట్రాన్స్ఫర్లు... యిప్పించాడు. వాటి వెనుక తను ఎంతయినా సంపాదించవచ్చు!

కాని అవినీతి అనే రాక్షసికి తాను బందీ కాలేదు. ఆరాధించలేదు... కనీసం కన్నెత్తయినా చూడలేదు. అది చేతకానితనమో, దురదృష్టమో, ఏదయినా కావచ్చు!

*   *   *

తెర వెనుక

ఆఫీసులో యీ అయిదేళ్ళల్లో ఎన్నో మార్పులు జరిగాయి... ప్రతీ పనికి "యింత రేటు" అని నిర్ణయించుకొన్నారు, మిగిలిన వుద్యోగులు... ఆ మాటలు విన్నప్పుడు చెవులు మూసుకొంటాడు; చూసినప్పుడు కళ్ళు మూసు కొంటాడు పార్వతీశం.

తను ఎస్టాబ్లిష్మెంటు సెక్షనుకు రాకముందు జరిగిన ఓ సంఘటన ఎప్పుడూ మరిచిపోలేదు పార్వతీశం.

ఓ ముఖ్యమైన ఫైలుని, ఆయనంటే కిట్టని వారు ఎక్కడో దాచేసేరు... దానిమీద ఎంక్వయిరీ... ఫలితంగా ఇంక్రిమెంటు నిలుపుదల... తను నమ్మిన భగవద్గీత, రామకోటి ఏమీ చేయలేకపోయాయని విచారపడలేదు.

రోజులు బాగోలేనప్పుడు ఒక్కోసారి ఎన్నో అవాంతరాలు, సమస్యలని ఎదుర్కోవలసి వస్తుంది. అదే జరిగింది ఆయన విషయంలో!

పోయిన ఫైలు దొరికింది... తెచ్చియిచ్చిన వారిపైన మరో ఎంక్వయిరీ...పార్వతీశం నిర్దోషిత్వం బయటపడటం... ప్రభుత్వం వేసిన శిక్ష వుపసంహ రించుకోడం... జరిగిపోయాయి.

పోయిన ఫైలు గురించి "అయిదు వందలు పారేయండి, తప్పించుకోవచ్చు... ఇవన్నీ మామూలే!" తోటి ఉద్యోగులు సలహాలు యిచ్చారు.

ఆయనకు తెలుసు, తను తప్పు చేయలేదని. ఎప్పటికైనా అది బయటపడుతుందని...

ధర్మం జయించింది... న్యాయం బతికేవుంది... అని ఆయన అన్నప్పుడు అందరూ ఆ పిచ్చి వేదాంతాన్ని, హేళన చేసారు... అపహాస్యం చేసారు...

*   *   *

పాత ఆఫీసరు వేద్రాదికి బదిలీ అయింది.

కొత్త ఆఫీసరు వేణుగోపాల్ చార్జి తీసుకొన్నాడు.

ఆయన రాకతో ఆఫీసులో వాతావరణం మారి పోయింది. ఎన్నో మార్పులు... ఆర్డర్లు... రిపోర్టులు... అమలులోకి వచ్చాయి.

ఆఫీసులో ఎన్నో సమస్యలు... అంతా రాజకీయమే!

కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి "గీత" బోధించినట్లు, వేణుగోపాల్ పార్వతీశానికి కొన్ని మార్గదర్శక సూత్రాలు బోధించాడు. పర్యవసానంగా యీ విధమైన మార్పులు చోటు చేసుకొన్నాయి.

సెక్షన్లో రాజకీయాలు చర్చను నివారించటం... టైము ప్రకారం అటెండెన్సు రిజిష్టర్లు ఆఫీసరు రూముకి పంపించటం... స్టాఫు రాకపోకలు గమనిం చేందుకు రిజిష్టరు పెట్టి, అందులో అన్నీ సవిస్త రంగా వ్రాయించటం... సెలవు మంజూరు కాకుండా గైరుహాజరయ్యేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోటం...

చార్జిషీట్లు... మెమోలు... హెచ్చరికలు... జోరుగా యివ్వటం; స్టేట్మెంట్లు, రిటర్న్సు, క్లోజింగులు అన్నీ సకాలంలో జరిగేలా, పంపేలా చూడటం; కొన్ని ముఖ్యమైనవి.

మూడు నెలల్లోనే వేణుగోపాల్ ఉద్యోగు లందరికీ సింహస్వప్నమైపోయాడు. ముందుగా తెలియపరచకుండానే సెక్షన్లపై మెరుపుదాడులు చేయటంతో, స్టాఫు పని చేసినా చేయకపోయినా సీటుల్లో మాత్రం వుంటున్నారు.

పార్వతీశం పని తేలికపడింది. తరచు ఆఫీసరు రూములోనే వుంటూ నిబంధనలు, క్రమశిక్షణా చర్యలపై సీరియస్‌గా ఆర్డర్లు జారీ చేయటంతో, ఆఫీసంతా వారంటే ఓ విధమైన భయం, ఏవగింపూ బయలుదేరాయి.

*   *   *

టైపిస్టులు, దిగువ తరగతి గుమాస్తాలకి పైస్థాయికి చేరుకొనేందుకు డిపార్ట్మెంటల్ పరీక్షలున్నాయి. అలాగే ఎగువ తరగతి గుమాస్తాలు సూపర్నెంటు ప్రమోషను పొందాలంటే కూడా పరీక్షలు పాసవ్వాలి. సూపర్నెంట్లు ఆఫీసర్లు అయేందుకు సీనియారిటీ లిస్టు వుంది. ఇదంతా తాబేలు నడకలాగ వుంటుంది.

ఆఫీసర్లకు తైరుకొట్టి, మస్కా భజనలు చేస్తూ వారి విలువాలు కనిపెడుతూ ప్రమోషన్లు పొందేందుకు ఎప్పుడూ ఏ ఆఫీసులో అయినా తలుపులు తెరిచేవుంటాయి.

అదొక కళ. ఆ విద్య నేర్చుకొనేందుకు ఎంతో యిబ్బంది పడవలసివస్తుంది. ఖర్చుకు వెనుకాడ కూడదు. ఆ తారకమంత్రం అందరికీ సరిపడదు.

పార్వతీశం లాంటివారికి అసలు పనిచేయదు.

ఉద్యోగ సంఘాలవాళ్ళు, ఉద్యోగుల ప్రమోషను అవకాశాల గురించి ఓ వినతి పత్రం సమర్పించారు. దానిమీద నివేదిక తయారుచేయమని వేణుగోపాల్, పార్వతీశాన్ని ప్రత్యేకంగా కోరేడు.

తను చేసిన పది పేజీల నివేదికపై పరిశీలిం చేందుకు ఆఫీసరుకు నెల రోజులు పట్టింది.

అదనపు పోస్టులు మంజూరుకు హెడ్డాఫీసుకు ప్రత్యేకంగా ఉత్తరం రాయించాడు పార్వతీశం. వేణుగోపాల్ ఉద్యోగుల పట్ల ఉదాసీన వైఖరి కనపరుస్తూ, పదిహేను రోజులకోసారయినా హెడ్డాఫీసుకు గుర్తుచేస్తూ, ఫోనుల్లో తెలుసు కొనేవాడు.

ఆరు నెలలు గడిచాయి.

*   *   *

హెడ్డాఫీసు అధికారులకి వేణుగోపాల్ తీరుపై అనుమానం కలిగింది. ఉద్యోగులపట్ల అతను యింత 'యిది'గా ఎందుకుంటున్నాడో అర్థంకాలేదు, వాళ్ళకి.

హెడ్డాఫీసుకు వచ్చి మాట్లాడమని వేణుగోపాల్‌కు టెలెక్స్ మెసేజ్ యిచ్చారు.

వారం రోజుల తరువాత —

వేణుగోపాల్ తిరిగొచ్చాడు... అతని ప్రతిపాదన లను వేటిని ఆమోదించలేదు. ప్రస్తుత పరిస్థితినే కొనసాగించవలసిందిగా నచ్చజెప్పి పంపించారు. నిధుల కొరతగా వుండటంవలన, యీ వ్యవహారాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖ పరిశీలనకు పంపుతున్నట్లు తెలిపారు. అంతవరకు యీ విషయమై, ఎటువంటి వుత్తరాలు వ్రాయవద్దన్నారు.

రెండు నెలల తరువాత వేణుగోపాల్‌కు బదిలీ అయింది. ఆయన స్థానంలో పనిచేసేందుకు సరియైన వ్యక్తి లేకపోవటంవలన, హెడ్డాఫీసువాళ్ళు ఎవరిని నియమించటం జరగలేదు.

కాబట్టి వేణుగోపాల్ పెర్సనల్ అసిస్టెంటునే అంతవరకూ అదనపు బాధ్యతలను చూడమని చెప్పారు, హెడ్డాఫీసువారు.

* * *

గోవిందరామయ్యకు ఆ రోజు సన్మానం. ఆఫీసులో క్లబ్, బ్యాంకు, సాహితీ, నాటక సమితులు, ఉద్యోగ సంఘం, ఇతర ప్రముఖులు కలిసి ఒక అభినందన సభ ఏర్పాటు చేసారు.

తనకు చేసిన సన్మానానికి ఉచితరీతిని అందరినీ గోవిందరామయ్య సమాధానమిచ్చేడు.

దిగువ తరగతి గుమాస్తాగా ఉద్యోగంలో చేరిన ఆయనకు, యీ హోదా లభించేందుకు ముప్పై ఆరేళ్ళు పట్టింది. అందుకు ఆయన ఎన్నో ఒడుదుడుకులను, కష్టసుఖాలని ఎదుర్కొన్నాడు.

గమ్యం చేరేందుకు అనేక దారులుంటాయి. ఒక్కొక్కరు ఒక్కొక్క దారిలో నడుస్తూ గమ్యం చేరుతారు.

సరిగ్గా అదే పద్ధతిలో వ్యవహరించటంవల్ల పార్వతీశం సూపర్నెంటుగానూ; గోవిందరామయ్య సీనియర్ అధికారిగానూ వున్నారు. అదే వారి అదృష్టం!

మూడు నెలల తరువాత, హెడ్డాఫీసునుంచి గోవిందరామయ్యకు ప్రమోషన్లు, అదనపు పోస్టుల భర్తీపై మాట్లాడేందుకు పిలుపు వచ్చింది.

కొత్త ఆఫీసరు గోవిందరామయ్యకు పని తెలియదు. కాని అన్నీ తెలిసినట్లు నటించుటలో మేధావి. ఎదుటివారిని బోల్తా కొట్టించగల నేర్పూ, లౌక్యం, రాజకీయం బాగా వుండటంతో అతని దారిలో వున్న ముళ్ళు, రాళ్ళు వాటంతటవే తొలగిపోతుంటాయి.

పార్వతీశం ఆయనకు కుడి భుజంగా మాత్రం కాక, అన్నీ తయారుచేసి, ఫైళ్ళని సంతకం నిమిత్తం పంపిస్తే, 'ఇనీషియల్' వేసి, త్రిప్పి పంపేయటం మాత్రమే గోవింద రామయ్య పని. సమావేశాల్లోను, హెడ్డాఫీసువారికి ఎలామాట్లాడాలో, ఏం చెప్పవలసిందీ అన్నీ కూలంకషంగా చెప్పేవాడు.

గోవిందరామయ్య మెదడులో వ్యవసాయం చేస్తే ఎరువులు, మందులు అవసరం లేకుండానే పుష్కలమైన పంటలు పండించి దేశ ఆహార సమస్యని నివారించవచ్చని ఆ ఆఫీసులో అందరికీ తెలిసిన విషయం.

* * *

వారం రోజులపాటు హెడ్డాఫీసులో వుండేసరికి, గోవిందరామయ్య వ్యవహారం సఫలం చేస్తున్నాడని ప్రమోషనుకోసం ఎదురుచూసేవాళ్ళు, మరికొందరు ఏవేవో కలలు, వూహాగానాలు చేయసాగారు.

అన్నీ నిజమే మరి! అయితే యీసారి అయిదు మెరిట్ ప్రమోషన్లు యిచ్చి, పదేళ్ళక్రితం నిలిచిపోయిన యీ అవకాశాన్ని మళ్లీ బయటకు తీసుకురావలసిన అవసరం హెడ్డాఫీసువారికి కలిగింది ఎందుకో?

నెల రోజులపాటు గోవిందరామయ్య, పార్వతీశం ఆ విషయమై తీవ్రంగా చర్చలు జరిపారు. సీనియారిటీ లిస్టు, కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు తెప్పించి ఓ పదిమంది అభ్యర్థులని (అందులో పార్వతీశం ఒకడు) ఎంపిక చేసారు.

అయితే జాబితాలో పార్వతీశం పేరు గోవింద రామయ్య స్వహస్తాలతో రాసేడు.

మెరిట్ ప్రమోషను పొందే సూపర్నెంట్ల పేర్లు, ఎలాగో బయటికి పొక్కాయి. ఎవరికి వారు లెక్కలు, అదృష్టాలు వూహించుకొంటూ కావల్సిన సెక్షన్లగురించి ముందుగానే ఆలోచించుకోసాగేరు.

* * *

ప్రమోషన్లు యివ్వవలసిన అభ్యర్థులు, మెరిట్ లిస్టు తీసుకొని గోవిందరామయ్య మళ్లీ ఢిల్లీ వెళ్లాడు.

నెల రోజుల్లో ఢిల్లీవర్గాలవారు ఆయన్ని ఎనిమిదిసార్లు ఫోనులోను, మూడుసార్లు తమదగ్గరకు పిలిపించుకొని మంతనాలు జరిపారు.

అయితే మెరిట్ ప్రమోషను యివ్వవలసిన అభ్యర్థుల విషయంలో ఢిల్లీ వర్గాలవారికీ, గోవిందరామయ్యకు కొద్దిగా భేదాభిప్రాయాలు కలిగినట్లుగా, ఉద్యోగులు ప్రచారం చేయసాగారు. ఏదిఏమైనా స్వప్నమాత్రం ఎవరికివారే ఆశాలోకంలో విహరిస్తున్నారు.

* * *

ఆరోజే గోవిందరామయ్య జాబితా ఖరారు చేసుకొని తిరిగొచ్చాడు. ఢిల్లీవారిని ఒప్పించేందుకు ఆయనెంతో కష్టపడవలసివచ్చింది. మనసంతా చికాగ్గా వుంది. ఆఫీసుకెళ్లలేక యింటికెళ్లి, విశ్రాంతి తీసుకోవాలనుకొన్నాడు.

మర్నాడు పదకొండు గంటలకు, సూపర్నెంటులుగా ప్రమోషన్లనిచ్చినవారి జాబితాను నోటీసు బోర్డులో వేశారు.

మొట్టమొదటిసారిగా, ఆఫీసు పరీక్షలు ప్యాసవకుండా తిన్నగా సూపర్నెంటు ప్రమోషను పొందిన రాజ్యలక్ష్మి అందరిని ఆశ్చర్యపరిచింది.

మెరిట్ జాబితాలో ఎవ్వరికీ, మెరిట్ ప్రమోషను యీయలేదు. వేరే ముగ్గురికి ఆ ప్రమోషన్లు యివ్వటం జరిగింది. గ్యారంటీ అభ్యర్థులు అందరూ తిరస్కరింపబడ్డారు.

పార్వతీశం మెరిట్ లిస్టులో చేర్చబడినా, వేరే ముగ్గురిలోకూడా చేర్చబడలేదు. ఆయన్ని ఒక "సన్మానపత్రం"తో సత్కరించారు.

రెండు రోజులపాటు ఉద్యోగసంఘపు నాయకులు మెరిట్ ప్రమోషన్లు పొందినవారిని దుయ్యబట్టారు. గోవిందరామయ్యను విమర్శించారు. డౌన్...డౌన్... అంటూ అరిచేరు...నాలుగు రోజులు అరిచి వాళ్ళ నెప్పులుపట్టి విరమించుకొన్నారు...అంతే!

* * *

బంగారు పర్వతం!

పశ్చిమ జర్మనీలోని మాక్స్ప్లాంక్ శాస్త్రవేత్తలు బంగారు పర్వతాన్ని కనుగొన్నారు. ఆ పర్వత ప్రాంతంలో ఒక బంగారు కణిక లభించడంతో శాస్త్రజ్ఞులు పరిశోధనలను చేపట్టి, ఆ పర్వతంలో పెద్ద బంగారు గని వున్నట్లు నిర్ధారించారు. సుమారు రెండున్నర వేల సంవత్సరాల క్రితం ప్రఖ్యాత గ్రీకు రచయిత హెరిడోటస్ యీ బంగారు పర్వతాన్ని గురించి ఒక పుస్తకంలో వ్రాశాడు. అది యిప్పటికి బయటపడింది. ఈ పర్వతం నందలి నమూనాలను పరిశీలించడంలో శాస్త్రజ్ఞులు చంద్రమండల నమూనాల పరీక్షా విధానాన్ని అనుసరించారు.

అయితే యీ ప్రమోషన్ల "తెర వెనుక" ఏం జరిగింది? ఒకప్పుడు గోవిందరామయ్యకు, రాజ్యలక్ష్మి 'హోటల్ కన్నె-చెర'లో "పగటి సుఖం" అందించింది. అప్పట్లో చేసుకొన్న ఆ పుణ్యమే, యీరోజు ప్రమోషను పొందే అవకాశం కలిగించిందామెకు.

ఆఫీసు పరీక్షలు ప్యాసయి, ప్రమోషనుకోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులు నలభై అయిదువేలు వసూలు చేసారు.

'ఉద్యోగ నియామక పత్రాలు' అందిన అయిదుగురు అభ్యర్థులు, గోవిందరామయ్య స్టెనో సత్యమూర్తికి 'నలభై వేలు' అందించారు. ఇదంతా నడిపించిన మూర్తికి 'అదనపు ఇంక్రిమెంటు' యివ్వటం జరిగింది. రెండేళ్లనుంచి వారు ఎదురు చూస్తున్నారు.

అయితే మెరిట్ ప్రమోషన్లు పొందిన ముగ్గురు సూపర్నెంట్లకు ప్రతిభ, సామర్థ్యం ఏమీ లేకపోయినా, అధికారులు కరుణాపాత్రు లయ్యేందుకు చాల శ్రమపడ్డారు ... అవన్నీ గోవిందరామయ్యకు తెలిసినా, ధనరూపంలో వారు ఢిల్లీవారిని సంతృప్తిపరిచి, కోరుకున్న సెక్షన్లు అక్కడే ఖరారు చేయించుకొన్నారు. హోదా, అధికారం, పలుకుబడి పొందేందుకు అనేక దారుల్లో ధనం, స్త్రీ విరివిగా అవసరపడతాయని అందరికీ తెలిసినా, ఆచరణలో అందరికీ సాధ్యం కాదు. అందుకు ధైర్యం. తెగింపు కావాలి.

గోవిందరామయ్యకు, సత్యమూర్తికి తోడుగా వుండి, తన సహాయ సహకారాలు అందించిన రాజ్యలక్ష్మి భర్త ఆఫీసులో కేవలం ఒక దిగువ తరగతి గుమస్తా మాత్రమే! ఇదంతా అతనే నడిపించినట్లు ఎవ్వరికీ తెలిసే అవకాశం లేదు. చీకటి మనుషుల చీకటి కోరికలు తీర్చడమే అతని ప్రత్యేకత!

పార్వతీశం భార్య సుభద్రమాత్రం "ఇన్నేళ్ళు మీరు చేసిన గొడ్డు చాకిరీ, మెరిట్ ప్రమోషను పొందేందుకు పనికిరాకపోయినా యికముందు 'టంగ్ క్లీనర్' కొనే అవసరం తొలగించింది" అంది.

పార్వతీశం భార్యవైపు అర్థం కానట్లు చూసాడు.

"ఆ పత్రం యీ విధంగా వుపయోగబడుతుంది" అని అన్నప్పుడు ఆయన బాధ పడలేదు. కాని ఆ 'పత్రం' మాజీ అధికారి వేణుగోపాల్ ద్వారానే అని మాత్రం వారిద్దరికీ తెలియదు. ఆ పత్రమే ఆయన్ని ఎంతో సంతృప్తి పరిచింది.

వారం రోజుల తరువాత, ప్రమోషన్లు పొందిన వాళ్లందరూ గోవిందరామయ్యకు, సత్యమూర్తికి 'హోటల్ అశోకా'లో పార్టీ యిచ్చారు.

తనకు లభించిన 'అసాధారణ ప్రమోషను'కు కృతజ్ఞతగా రాజ్యలక్ష్మి మాత్రం గోవిందరామయ్యకు "హోటల్ కన్నె చెర"లో యీసారి 'రాత్రిసుఖం' యిచ్చేందుకు ఆహ్వానించింది.

మొదట తనపేరు మెరిట్ జాబితాలో చేర్చబడి, చివరికి రెండో జాబితాలో ఎందుకు చేర్చబడలేదో పార్వతీశానికి యింతవరకూ అర్థం కాలేదు. అర్థమయినా, చేసేదేమీ లేదు...అది అంతే! ★

సీరియల్

కాలంకరిబాక

వలివేటి నాగచంద్రావతి

ఆ టెలిగ్రాం ఆస్పత్రిలో వుండగా అందింది మురళికి.

ఓ గడ్డు ఆపరేషన్ ఛీఫ్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా ముగించి అప్పుడే థియేటర్‌నించి బయటకు వచ్చాడు.

ఆ ఛీఫ్ సరసంలేని మనిషి; ఓ పట్టాన ఒప్పించలేరతన్ని — అని పేరొందినవాడు. ఆవేళ మురళి చూపిన చాకచక్యత, మెళుకువ, చురుకుతనం, సామర్థ్యం చూసి ముచ్చటపడిపోయాడు.

"నైన్. వెరీనైస్." అంటో మెచ్చుకోలుగా భుజం తట్టి, 'శ్రద్ధ వహిస్తే సర్జరీలో ఎక్స్‌పర్ట్‌వి కాగల చిన్నెలున్నయ్ నీ దగ్గర —' అని ప్రోత్సాహకరంగా మాట్లాడాడు.

జాక్‌పాట్‌లా సకృత్‌గా లభించే ఆయన ప్రశంసలకే ఉబ్బితబ్బిబ్బవుతూండగా, ఈ టెలిగ్రా మొచ్చి అతన్ని ఏకంగా ఏనుగెక్కించేసింది.

ఓహ్ అదృష్టమంటే తనది. అనుకున్నది అనుకున్నట్టు శరవేగంతో నెరవేరిపోతున్నాయి. రెండు నెలల్లో ఈ హౌస్‌సర్జన్‌షిప్ పూర్తయి పోతుంది. ఆ తరవాత సొంత డిస్పెన్సరీ ఓపెన్ చేస్తాడు. పెట్టుబడి విషయం ఓ సమస్య కాదు. అందుకు తండ్రే కాకుండా పిల్లనిచ్చే మామగారు రంగారావుగారి అండకూడా వుంటుంది తనకు.

(గత సంచిక తరువాయి)

ఎందుకుండదూ. . ? అల్లుడి అభ్యున్నతి — కూతురి సౌభాగ్యం; తద్వారా ఆయనకు ఆత్మతృప్తి. అయినప్పుడు తనకు సాయం చెయ్యటం ఆయన బాధ్యత, ధర్మం. అది ఆయనకు మాత్రం తెలియదూ ? తప్పకుండా చేస్తాడు.

ఇక రచ్చలో తన ప్రతిభ సర్జన్‌గా దివిటీలా వెలిగిపోతుంది; తప్పదు. తరగని కీర్తి, సంపద ఆర్జించుకోగలడు తను.

మరి వలచి వలపించుకున్న చెలి గృహిణిగా వెలిసే తన గృహసీమ అయితే స్వర్గధామమే.

ఇంట సౌఖ్యం — సౌభాగ్యం; బయట పేరు — ప్రతిష్టలు; మానవుడి కింతకన్న కావలసిందేమిటి ?

వూహల వూరేగింపులో తేలిపోతూ రూమ్‌ చేరుకున్నాడు మురళి.

టెలిగ్రాం సంగతి రంగారావుగారికి చెప్పాలి. అదిన్నీగాక ఈ సంతోష సమయాన్ని బిందుతో పంచుకుని ఆ సంతోషం రెట్టింపు చేసుకోవాలి.

మురళి చకచక స్నానంచేసి బట్టలు మార్చు కున్నాడు. తలుపులు చేరేసి మెట్లు దిగాడు. రంగారావుగారు గులాబి అంట్లకి ఎరువు వేయిస్తూ తోటలోనే అగుపించారు. టెలిగ్రాం ఆయన చేతి కందించి దిక్కులు చూశాడు మురళి.

ఆ చూపు ఎవరికొరకో తెలుసు రంగారావు గారికి. "బిందింకా కాలేజీనించి రాలేదోయ్. ఏదైనా ఫంక్షనుందేమో !" అన్నారు చిరునవ్వుతో.

పట్టుబడినందుకు సిగ్గుపడ్డాడు మురళి.

టెలిగ్రాం చదివి మడిచి ఇచ్చేస్తూ, "ప్రొద్దుటే వస్తున్నారన్నమాట. మంచిదే. వాళ్లొచ్చే టైముకి అమ్మాయి ఇంటి దగ్గరే వుంటుంది. ఇద్దరూ స్టేషన్‌కి వెళుదురుగాని" అన్నారు.

నౌకరు రెండు పడక్కుర్చీలు తెచ్చి వారు మంచున్నచోట వేశాడు. ఇద్దరూ విశ్రాంతిగా కూర్చున్నారు. వంటవాడు టీపాయ్, దానిమీద టీపాట్ అమర్చి వెళ్లాడు.

వాతావరణం బావున్నది. తోటమాలి బాగా ముదిరిన గులాబి కొమ్మలు కత్తిరిస్తున్నాడు. ఆ కుదుపుకు రాలుతున్న గులాబి రేకులు క్రింద పచ్చగా పరుచుకున్న పచ్చికకు గులాబి చుక్కల అద్దకం వేస్తున్నాయి. బాదంచెట్టు కొమ్మమీద నీలిరంగు పిట్ట ఒకటి మెడని మాటిమాటికీ ముక్కుతో నొక్కుకుంటూ వుండుండీ కుహూ కుహూ లాడుతోంది.

టీ చప్పరిస్తూ రాజకీయాల గురించి తెంపు లేకుండా మాట్లాడుతున్నారు రంగారావుగారు. ఆయన కదో సరదా. మురళికి ఆ విషయాల్లో ఏమాత్రం ఆసక్తి లేకున్నా టైము గడవాలి గనక శ్రద్ధ అభినయిస్తూ వింటున్నాడు. ధ్యాస మాత్రం గడియారంమీదా, గేటుమీదే.

ఆరయింది; ఆరున్నరయింది; ఏడయింది; ఎనిమిదయింది. బిందు జాడలేదు. రంగారావుగారి ధోరణి తెగటంలేదు. మురళికి నిప్పులమీదున్నట్టుంది.

"ఎనిమిదవుతోంటే ఇంకా కాలేజీలోనే వుందం-టారా ? పోనీ నేవెళ్లి చూసిరానా ?" అని బయట పడ్డాడు తెగించి.

అప్పటికీ అతని అస్థిమితాన్ని గమనించలేదు రంగారావుగారు.

"అబ్బే ఎందుకోయ్ కంగారూ ? ఎవరితోనో కలిసి ఏ సినిమాకో వెళ్లుంటుంది. వస్తుందిలే." అని అతి చులాగ్గా సమాధానమిచ్చి మళ్లీ తన ధోరణి కంటిన్యూ చెయ్యసాగారు.

మురళికి తట్టుగాలి రేక్కొచ్చింది. అయినా తగు మనిషాయన. ఏమనగలడు ? లోలోపలే పళ్లు నూరుకుంటుండిపోయాడు.

"ఏమి తండ్రి!? అయిదు గంటలకి రావాలిసిన పిల్ల ఎనిమిదయినా ఇంటికి చేరలేదు గదా, ఇంకొక రయితే ఎంత ఆదుర్దాపడతారు ? ఎంత హడావిడి చేస్తారు ? ఈయనకా ఆరాటమే లేదు. అయ్యో ఇంకా రాలేదేమా... ఏమయిపోయిందో అన్న భయం లేదు. ఏ సినిమాకో వెళ్లుంటుందని హాయిగా చెప్పేస్తున్నాడు. పోనీ తనతో చెప్పి వెళ్లలేదని కానీ, తన అనుమతి తీసుకోలేదనిగానీ కోపమన్నా లేదు. ఎలా తిరిగినా ఏం జరిగినా పట్టించుకోక ఇలా గాలికి వదిలేయబట్టే ఆ పిల్ల అలా ఫ్రీ బర్డ్ మోస్తరు తయారయింది.

పెద్దవాళ్ల అదుపూ ఆజ్ఞలో పెరిగిన ఇంకో ఆడపిల్లయితే సమయం మించి ఇలా గంటలతరబడి

జరిగిన కథ — 7 : కలప వ్యాపారంమీద రెండు చేతులా సంపాదిస్తున్న కేశవరావ్, కామేశ్వరమ్మ గార్ల ఏకైక పుత్రుడు మురళి — హైస్కూలు మాస్టారుగా రిటైరయి, వున్న ఆస్తినంతా తెగనమ్మి ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేసేసి, కేశవరావ్ అవుట్ హౌస్‌లో అద్దెకి దిగిన రంగనాథం, రాజ్యలక్ష్మమ్మ గార్ల ఆఖరి సంతానం మీనాక్షిని మాయమాటలతో మోసపుచ్చి తన కోర్కెను తీర్చుకొంటాడు మురళి. కామేశ్వరమ్మకు ఆడపిల్ల పుడుతుంది. మీనాక్షి గర్భవతి అవుతుంది. మురళి కనిపించకుండా తప్పించుకు తిరుగుతుంటాడు. ఆతని తల్లితో ఈ విషయాన్ని రాజ్యలక్ష్మమ్మ చెప్పగా, ఆమె వీళ్లమీదే అపనిందలు వేస్తుంది. రంగనాథం కేశవరావ్ దగ్గరకు వెళతాడు. కేశవరాల్ రంగనాథానికి అభయమిస్తాడు. దాంతో ఇంట్లో కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల మధ్య ఘర్షణ జరుగుతుంది. ఇక కేశవరావ్ తన మాట వినే పరిస్థితిలో లేడని మురళికి కొంత డబ్బు ఇచ్చి, ఏవేవో చెప్పి సాగనంపుతుంది. మురళిని కేశవరావ్ వైజాగ్ మెడికల్ కాలేజీలో చేర్పించి వస్తాడు. చివరికి చేసేదిలేక మీనాక్షిలో పెరుగుతున్న పాపాన్ని రంగనాధానికి ఇష్టం లేకపోయినా రాజ్యలక్ష్మమ్మ నాటు వైద్యంతో నిర్మూలించాలనుకుంటుంది. ఆ వైద్యం మీనాక్షి ప్రాణాల్నే హరిస్తుంది. రంగనాథం దంపతులు పెద్దకొడుకు విశ్వంతో వెళ్లిపోతారు. మురళి చదువు పూర్తిచేసి హౌస్ సర్జన్ చేస్తుంటాడు. తన ఇంటి ఓనర్ మిలటరీ ఆఫీసర్ రంగారావు గారి ఏకైక పుత్రిక హిమబిందుతో పరిచయం కల్గుతుంది మురళికి. నెమ్మదిగా, తెలివిగా బిందూ అభిప్రాయాలకు అనుగుణంగా ప్రవర్తించి ఆమె మనసులో కూడా స్థానాన్ని సంపాయిస్తాడు మురళి. మురళి, రంగారావుగార్ల ఉత్తరాలు చూచుకొని సంబంధం ఖాయించేసుకు రావటానికి బయలుదేరుతారు కేశవరావు దంపతులు.

ఆలస్యం చేస్తుందా? చెప్పాచెయ్యకుండా ఎవరితో పడితే వాళ్లతో ఎక్కడికంటే అక్కడికి వెళ్లిపోతుందా?

రేపు పెళ్ళవుతుంది. అప్పుడూ ఇలాగే ప్రవర్తిస్తాననదు కద కొంపతీసి? ఇంత విచ్చలవిడిగా పెరిగిన పిల్ల రేపు ఇల్లాలుగా ఇంటికే పరిమితమయి వుండమంటే వుంటుందా? తిరిగిన కాలు నిలకడగా నిలుస్తుందా? తన నడవడి మార్చుకోవాలనంటే వింటుందా? ఏదో సామెత చెప్పినట్టు మొక్కయి వంగనిది మానయి వంగుతుందా? అలా ఒంగనినాడు, తన మాట ఖాతరు చెయ్యనినాడు తను ఏంచెయ్యాలి?" మురళి ఆలోచనలు పలువిధాల సాగుతున్నాయి

రోహిణికార్తె చివరన ఉష్ణోగ్రత హెచ్చయ్యేసుట్ట కొచ్చినట్టు అతని విసుగు, అసహనం తారాపథాన్నంటుతున్న సమయాన తొలకరిజల్లుల మృగశిర చల్లగా ప్రవేశించినట్టు, మహారాజ్ఞిలా టాక్సీ దిగింది హిమబిందు.

వీళ్లిద్దరూ తోటలోనే వుంటం చూసి పనివాణ్ణి కేకేసి కాస్త టీ తెచ్చిపెట్టమని పురమాయించి, తిన్నగా వచ్చి తండ్రి కుర్చీ దగ్గరగా పచ్చికలో చతికిలపడింది.

నాలుగు రోజులబట్టీ నీటి తడి తగలని వరిమడిలా వడలిపోయివుంది ఆమె మొహం. అలసిపోయిన కూతురి వాలకం చూశాక అప్పుడు పుట్టుకొచ్చింది, రంగారావుగారికి కలవరం.

వంగి కూతురు చెక్కిలి స్పృశిస్తూ, "వాట్ హాపెండ్ బేబీ? అలా ఉన్నావేమిటి?" అంటూ ఆదుర్దాగా పరామర్శించారు.

చెప్పులు విడిచి పక్కనపెడుతూ, "మధుసూదనరావుకి యాక్సిడెంటయింది డాడీ. హాస్పిటల్లో ఎడ్మిట్ చేసి వస్తున్నాను." అని చెప్పి మురళి వంకకి చూపు మరల్చి, "ముందు మీ ఆస్పత్రికే తీసుకువద్దామనుకున్నానుగానీ తీరామోసి మీరక్కడ లేకపోతే మా వంక చూసే దిక్కూదివాణమూ వుండదని మా ఫామిలీ డాక్టరు దగ్గరకే తీసుకువెళ్లాను." అంటూ ఒక్క గుక్కను చెప్పి, సర్వెంట్ ట్రేతో పట్టుకొచ్చిన టీ కప్పందుకుంది.

ఆమె చెప్పిన సమాచారం యొక్క తలా తోకా చిక్కలేదు ఎవ్వరికీ. వాళ్లిద్దరి క్వెశ్చన్‌మార్క్ మొహాలు చూసి అప్పుడు వివరాలు చెప్పుకొచ్చింది బిందు.

దాని సారాంశం —

కాలేజీ వదిలాక లైబ్రరీకి వెళ్లి ఆ పుస్తకం ఈ పుస్తకం తిరగేసేటప్పటికే కొంచెం ఆలస్యమయింది. తనతోపాటు వచ్చే రమా — వాణీ వాళ్లందరూ లైబ్రరీ పని లేకపోవటం మూలాన ముందే వెళ్లిపోయారు.

తొందర తొందరగా మెయిన్ రోడ్డమ్మటే ఇంటికి వస్తోంటే సెంటర్‌కి కొంచెం ఇవతల పెద్ద గుంపు. ఆలస్యమయిందన్న తొందర లోపల పనిచేస్తోనే వుందిగానీ కుతూహలమాగలేదు.


ప్లీజ్... ప్లీజ్ అంటే మాట వినిపించుకుని పక్కకి తప్పుకున్నవాళ్లకి థ్యాంక్సు చెబుతూ, తొలగనివాళ్లని నెట్టి సారీ చెబుతూ ఏలాగో దారి చేసుకుని లోపల చొరబడి చూస్తే ఏముంది? ఒక్కసారి కళ్లు తిరిగాయి. పెద్ద నెత్తురు మడుగులో పడున్నాడు మధుసూదనరావు. అతను తనకు సీనియరు. మంచి స్పోర్ట్సుమన్. తమిద్దరికీ పెద్ద చనువు లేదుకానీ పరిచయమే.


చుట్టూరా వున్నవాళ్లు అనుకుంటూంటే తెలిసింది, రోడ్డు క్రాస్ చేస్తున్నాట్ట స్కూటరొచ్చి గుద్దేసింది. నలుగురూ కూడేలోగానే మాయమయిపోయాడా మానవత్వంలేని స్కూటరువాలా.

జనలక్షణ మేలాంటిదంటే — తప్పుచేసినవాడు శిక్షకు వెరిచి పలాయనం చిత్తగించాడు సరే — ఈ మూగినవాళ్లకయినా తోటి జీవి కళ్లెదురుగా ప్రమాదానికి లోనయి వున్నాడు. వచ్చే ప్రాణం పోయే ప్రాణంగా వుంది. గంటో ఘడియో అన్నట్టున్నాడు. వెంటనే ఏ డాక్టరు దగ్గరకో తీసుకుపోదాం అన్న యోచనేలేదు.

ఎంతసేపూ అతను ఎన్ని అంగల్లో పేవుమెంటు మీదకు జేరుకుంటాడనగా స్కూటరు గుద్దేసిందనే విషయంమీద తలిసీళ్లూ, రాష్ డ్రైవింగ్ చేశాడు స్కూటరువాడిదే తప్పనీ, కాదు — అటూ ఇటూ పారజూసుకోకుండా రోడ్డు దాటబోయాడు ఇతనిదే తప్పనీ దోషారోపణ నిర్ణయంపై తర్కవితర్కాలూ, ఆ స్కూటరువాడు దొరికినట్టయితే తన్నివుండే వాళ్లమనీ, కీళ్లు విరిచేసేవాళ్లమనీ, అంటూ లేనిపోని ప్రతాపాలూ, ప్రగల్భాలూ, "అమ్మో ఎంత రక్తమో!" "పాపం ఏ తల్లి గన్నబిడ్డో!" అనే పై పై సానుభూతి వాక్యాలు పలకడం మినహా







తమ ప్రస్తుత కర్తవ్యమేమిటో, బాధ్యత ఏమిటో గుర్తు తెచ్చుకున్న పెద్దమనిషి ఒక్కడూ లేడక్కడ.

పైగా ఎవరో ఒక ముసలాయన, "పోలీసుల్ని పిలిస్తే మంచిది. నే ఫోను చేసి వస్తానుండండి" అని రెండడుగులు అటు వేశాడో లేదో 'పోలీసు' అన్న శబ్దం వినగానే తుపాకీ శబ్దానికి చెదిరి లేచిపోయే చెట్టుమీది పిట్టల్లా ఇటు మూడు వంతుల జనం, "పోలీసులతో చిక్కులు పడలేం. ఎందుకొచ్చిన తంటా మనకు." అనుకుంటూ సన్నసన్నగా అక్కణ్నించి జారుకోడం మొదలుపెట్టారు.

మిగిలిన ఒకరిద్దరూ అటో కాలూ ఇటో కాలూగా ఊగిసలాడుతున్నారు.

ఇది ఇట్లా వుండగా వెళ్లిన ముసలాయన ఎంతకీ తిరిగిరాడు; ఆలస్యమయ్యేకొద్దీ ఇతని పరిస్థితి మరీ విషమిస్తుందేమో? పోలీసులొచ్చి, వాళ్ల తతంగమంతా ముగించుకొని, ఇతన్ని ఆస్పత్రికి చేరేసేవేళకి ప్రాణం వుంటుందో వూడుతుందో... అన్న ఆలోచన కలిగి బిందు ఇక చూస్తూ వూరుకో లేకపోయింది.

అక్కడున్నవాళ్లతో పోలీసువాళ్లొచ్చి అడిగితే ఫలానీ డాక్టరుగారి డిస్పెన్సరీకి పంపమని చెప్పి టాక్సీలో అతన్ని తమ ఫామిలీ డాక్టరు దగ్గరికి చేర్చింది.

డాక్టరుగార్ని రిక్వెస్టు చేసి వెంటనే పరీక్ష చేయించింది. "ప్రాణ భయం లేదుగానీ దబ్బున తీసుకొచ్చి మంచి పని చేశావన్నా" డాయన.

అప్పటికి స్తిమితం చిక్కింది. ఆలోచిస్తే తన క్లాసుమేటు సుధ ఎప్పుడో మాటలసందున మధుసూదనరావు ఇల్లు తమ ఇంటి దగ్గరేనన్నట్టు చెప్పడం గుర్తొచ్చింది. సుధ ఇల్లు తనకు తెలుసు. వాళ్లకు ఫోను కూడా వుంది. ఫోను నెంబరు తనకు తెలియదు. కానీ వాళ్ల నాన్నగారి పేరూ, ఉద్యోగమూ తెలుసు. డైరక్టరీ వెతికి నెంబరు సంపాదించి సుధకి ఫోను చేసింది. ఆమె ద్వారా మధుసూదనరావు ఎడ్రసు తెలుసుకుని డాక్టరుగారి పనివాడిచేత అక్కడికి కబురు పంపించింది. వాళ్లూ ఆఘమేఘాలమీద వచ్చేశారు.

ఇంత జేస్తే డాక్టరంకుల్ అంటాడు గదా... "ఆ ముసలాయనెవరో పోలీస్ రిపోర్టు చేస్తాడన్నావ్

కాలంకరిచాక

కదా? వాళ్లొచ్చారంటే స్టేట్‌మెంట్లూ, సాక్ష్యాలూ, కోర్టూ దిబ్బా దిరుగుండం అంటారు. ఆ రిస్కు ఆడపిల్లవి నువు పడలేవ్. మంచిదీ కాదు. ఇంటికి వెళ్లిపో బేబీ. వాళ్లొచ్చి అడిగితే నేనేదో చెబుతాలే." అంటాడు.

పిచ్చి కాకపోతే కోర్టులో అయితేనేమి, చిత్రగుప్తుడి ఎదరగా అయితేనేమి చేసింది చేసినట్టూ చూసింది చూసినట్టూ చెప్పడాని కెందుకింత భయపడ్డం? అయినా ఏదో పెద్దవాడు; మన మంచికంటూ చెప్పినప్పుడు మొండితనంగా కాదనటం బావుండదు. ఎటూ తాను చెయ్యగలిగిం దంతా చేసింది కదా. ఇకనక్కడ తన అవసరమూ లేదు. డాక్టరుని మరోసారి రిక్వెస్టుచేసి జాగ్రత్తగా చూడమని చెప్పి వచ్చేసింది.

అదీ సంగతి —

"మంచిపని చేశావు." అన్నారు రంగారావుగారు; అదే మాట మురళి కూడా అన్నాడు. కానీ ఆ అనటంలో భేదమున్నది. ఒకరన్నదానిలో నిజమైన మెప్పుదల వుంటే, ఇంకొకరన్నదానిలో "మహగొప్ప పని చేసేవులే" అన్న వెటకారం వుంది; వెక్కిరింపు వుంది; కొంచెం నిందా అయిష్టతా కూడా వున్నాయి.

కొందరుంటారు; తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్లు అంటే నమ్మేవాళ్లు. అది తెలివితక్కువ కాదు. అమాయికత్వం. అందరూ మనబోటివాళ్లే అనుకునే వెర్రిబాగులతనం. అలాటివాళ్లే ఈ తండ్రీ కూతుళ్లు.

మురళి అన్న మాటలో శ్లేష, వ్యంగ్యం వాళ్ల కర్థం కానేలేదు.

ఆ తరవాత సాగిన మామూలు సంభాషణలో మురళి ముక్తసరిగా, ముభావంగా వుండిపోవటం మాత్రం బిందు కనిపెట్టింది.

రంగారావుగారు రాత్రిపూటల భోజనం చేయరు. తేలిగ్గా టిఫిన్‌తో సరిపెడతారు. అందు కోసమాయన లోపలికి లేచివెళ్లారు. బిందుకి గూడా భోజన సమయమే. కానీ, "ఆకలంతగా అవటం లేదు. మీరు కానిస్తూ వుండండి. వస్తాను." అని చెప్పి తండ్రిని పంపేసింది. ఆయన వెళ్లాక భీష్మించుకున్నట్టుగా కూర్చున్న మురళిని అప్పుడు పలకరించి కదిలించింది. "ఏమిటలా వున్నారు?" అని.

ఇక తన అయిష్టాన్ని దాచుకోవటం చేతకాలేదు మురళికి.

"అక్కర్లేని పనులన్నీ నెత్తినేసుకుంటావ్ దేనికి? అతన్నీకు చుట్టమా పక్కమా? చూచిన వాళ్లేమను కుంటారనన్నా ఆలోచించవేం? ఇద్దరూ ఒక కాలేజీ స్టూడెంట్లేనయ్యె. అంతలేసి అభిమానం ఒలకబోస్తూ తీసికెళ్లిందంటే ఇద్దరిమధ్యా ఏదో వుండే వుంటుందని నీ వెనకాలే రేపు నవ్వులు మొదలుపెడతారు తెలుసునా?" అన్నాడు అక్కసుగా.

తలమీద మొత్తినట్టుగా దిమ్మెత్తిపోయింది బిందుకి. అప్పటికప్పుడు మొహం చేదు తిన్నట్టయి పోయింది. కాస్సేపు ఏమీ మాట్లాడకుండా కుదుట పడుతూ ఉండిపోయి, ఆపైనని దానంగా, "పైవాళ్ల సంగతలా ఒదిలేయండి. మీరేమనుకుంటున్నారో చెప్పండి ముందు." అన్నది అతన్నే పరీక్షగా చూస్తూ.

ఒక్క క్షణం సందిగ్ధంలో పడినా నిబ్బరంగానే చెప్పాడు మురళి కూడా.

"నువ్వేమనుకున్నా సరే బిందూ! నలుగురూ మన్ని చూసి హేళనగా నొసలు ఎగరేసేటట్లు చేసే పని — అది మంచిదయితే అవుగాక... దాన్నించి తప్పించుకుపోవటమే తెలివితేటలు గల పని నా ఉద్దేశ్యం.

నే చెబుతున్నా విను. మీ నాన్నకంటి దృక్కోణం నించే నువ్వూ చూడ్డం అలవాటు చేసుకోవడంబట్టి నీకు ఏళ్లయితే వచ్చేయి కానీ లోకజ్ఞానం అలవడలేదు.

ఆదర్శం, మానవత్వం గట్రా పెద్ద పెద్ద పదాలు పుస్తకాల్లో చదవటానికీ, ఉపన్యాసాల్లో వినటానికీ ఐతే గొప్పగా వుంటాయి తప్ప ఆచరణలో బావుండవు. సాధ్యం కూడా కావు.

రేపు నేను సంఘంలో ఒక డాక్టరుగా గౌరవ స్థానంలో నిలబడబోతున్నాను. నాకు నువ్వు గృహిణివి కాబోతున్నావు. ఆ మాట దృష్టిలో వుంచుకోవాలి నువ్వు. ఇంకా వెనకటి మోస్తరే స్నేహాలూ, తిరుగుళ్లూ, కేర్‌లెస్‌గా ఎవరేమను కుంటే నాకేమని నీ ఇష్టమొచ్చినట్టల్లా చేసెయ్యడం లాంటివి నీకేగాక నాకు గూడా తలవంపులు తెచ్చి

పెడతాయి. ఇలాంటి పద్ధతులు ఇకనుంచయినా మానుకోవాలి నువ్వు. నాకు గిట్టవిలాంటివి" అన్నాడు మందలింపుగా.

వచ్చే ఆవేశాన్నాపుకుంటూ నిశ్చలంగా అతన్నే చూసింది బిందు.

"ఎవరికో జడిసి చెయ్యాలనుకున్న పని సరియైనదనిపించినా మానుకోవటం పిరికి తనమనిపించుకుంటుంది. ఇష్టంలేని పని అయిష్టంగా ఒకరి వత్తిడిమీద చెయ్యటం ఆత్మద్రోహమవుతుంది. మురళిగారూ! నాకు చేతకాదది. మా నాన్నగారి బుద్ధులు జీర్ణించుకోబట్టే ఇప్పుడిలా ప్రవర్తిస్తున్నాననీ, రేపు మీ ఇష్టాలు ఒంట బట్టించుకుని ఇంకొకలా మారిపోగలననీ మీరు భ్రాంతి పెట్టుకోకండి. ఎవరే పాఠం చెప్పినా అది కంఠతాపట్టి వారి డిటోగా తయారయే స్టేజి దాటిపోయాన్నేను. మంచేదో చెడుపేదో నిలకడగా ఆలోచించగల వయసు వచ్చింది నాకు. నా పద్ధతులూ, అభిరుచులూ స్థిరపడిపోయాయి. అవిక మారవు. ఒకవేళ మారినా నా మనస్సుకు తోచి నా ఇష్టప్రకారం మారతానేమోగానీ ఒకరి శాసనానికీ, అధికారానికీ లొంగి మాత్రం మారేది కల్ల.

నన్ను చేసుకోబోయే ముందే మీరివన్నీ బాగా ఆలోచించుకోవటం చాలా మంచిది. ఆ తర్వాత విచారించి ప్రయోజనంలేదు" ఇలా చెప్పి బిందు ఏదో జ్ఞాపకమొచ్చినట్టు చివాలున లేచి నుంచుని, "సారీ. డాడీ ఒక్కరే ఉన్నారు లోపల. వెళ్లొస్తాను" అంటో విసవిస నడుస్తో ఇంట్లోకి వెళ్లిపోయింది.

చీకటి బాగా అలుముకుపోయింది. మురళి ఒక్కడూ కూర్చున్నవాడు కూర్చున్నట్టుగానే వుండిపోయాడు. పరిస్థితి ఇలా ఎదురు తిరుగుతుందనుకోలేదతను. ఘోరపరాభవం జరిగినట్టుగా వుందతనికి. బిందు చూపించిన పెలుసుతనాన్ని తలుచుకుని "ఏమి దుందుడుకుతనం! ఎంత తలబిరుసూ" అని పదే పదే అనుకోసాగాడు.

బిందు అన్నదనేకాక, "ఇంత ధిక్కారం చేసే పిల్లని ముడిపెట్టుకుని ముందు ముందు ఏమి సుఖపడగలమూ" అన్న మీమాంస తలెత్తింది.

ఈ బెల్‌బాటమ్‌లూ, లుంగీలూ, ఈ మగ స్నేహాలూ, తిరుగుళ్లూ పెళ్లయింతరవాతనైనా మానదన్నమాట ... అన్నమాట ఏమిటి ... ఉన్న మాటే! అందుకు ఒప్పదల అయితేనే ముగ్గులోకి దిగాలి.

అసలు పెళ్లాం మనగా ఎలావుండాలి? మొగుడనే వాడి ఆధిక్యాన్ని అన్నివేళలా ఏ విధమైన మినహాయింపులూ లేకుండా విధేయతగా మన్నించాలి ... ఫస్టు పాయింట్ అది. రెండో పాయింట్ — అతనే దైవంగా తానో పూజారిణిగా అర్చించాలి. 'నేను' అన్న ఉనికినే మరచిపోయి కేవలం అతని నీడయిపోవాలి. దాదాపు ఇలాంటి లాటి ఇంక ఎన్నో సుగుణ లక్షణాలు కలిగి వుండాలి. అలాటి ఆడపిల్ల అర్ధాంగి అయితే మగవాడు సుఖపడతాడు.

అంతేగానీ నువ్వెంతని ఎదిరించి, ఎడ్డెమంటె తెడ్డెమని అడ్డం తిరిగే పొగరు బోతుని కట్టుకుంటే ఆ సంసారం నరకమే.

పోనీ ఈ నిర్ణయమూ గట్టిగా నిలవటం లేదు. ఆమెలో అతనికి వెగటు కలిగించే అంశాలన్నీ కప్పెట్టేస్తూ హిమబిందు యొక్క సౌందర్యం కళ్లముందు తటిల్లతలా మెరసి చేతికందిన అదృష్టాన్ని చేజార్చుకోకుమని ప్రలోభపెడుతోంది. ఎంత తీవ్రంగా తర్కించినా ఆతని ఆలోచనలు ఓ కొసకిరావటంలేదు. నిట్టూర్చి లేచిపోయాడు మురళి. కృష్ణపక్ష దశమినాటి చీకటితోట అందాన్ని మింగేసింది. తొమ్మిదిన్నర గంటలు అయిన సూచనగా రంగారావుగారి బంగళాలో వాల్ క్లాక్ ఒక్క గంట కొట్టింది.

ఎందుకనో లంఖణాలు చేసినంత నీరసంగా వున్నట్టనిపిస్తోంది. మెస్‌కి వెళ్లి భోంచేసే ఓపిక గూడా లేదనిపించింది. పైగా భోజన సమయం మించడం బట్టేమో ఆకలి కూడా చచ్చిపోయింది. మెల్లగా గదికి చేరుకుని మంచానికి అడ్డం పడ్డాడు. మురళి.

మర్నాడు దబదబ మన్న తలుపు చప్పుడుకు మెలుకువ వచ్చింది మురళికి

నిద్ర అనేది మానవులకో వరం. శారీరక రుగ్మతలకు ధన్వంతరిలా మానసిక వేదనలకు ప్రశస్తమైన ఔషధమివ్వగల వైద్యుడు నిద్ర.

రాత్రి తీవ్ర సంఘర్షణా రాడిపితో అతలాకుతలమైన మనస్సు గాఢ నిద్రానంతరం కలక తీరి ప్రశాంతంగా వుంది.

లేచి తలుపు తెరిచాడు. ఎదురుగా హిమబిందు తలుపు తేరుస్తూనే తుఫానులా లోపలికి దూసుకొచ్చింది. నిద్రమత్తు వదలని కళ్లతోవున్న మురళిని చూసి "ఖర్మ" అన్నట్టు మునివేళ్లతో నుదురు కొట్టుకుంది.

"బావుంది. ఇంకా నిద్రోతున్నారా? ట్రయిన్‌కి టైమయిందని తెలీదూ... ఊ ఊ... కానివ్వండి— కానివ్వండి." తరుముతున్నట్టన్నది.

తేరిపారచూశాడు మురళి. తెల్లటిచీర, కాషాయ రంగు బ్లౌజ్, హిమస్నాతయైన దేవ పారిజాతంలా వుంది బిందు. రాత్రి జగడం తాలూకు కల్మషం రేఖా మాత్రంగానైనా కనిపించటంలేదా మొహంలో.


మురళి హృదయం రెపరెప లాడింది. కళ్లు నులుముకునే వంకను ఆమెను వదలమన్న చూపుల్ని విడదీసి బింకాన్ని కూడదీసుకో ప్రయత్నించాడు కుదిరిందికాదు. అతనెలా వున్నాడో ఏమిటో ఏమీ పట్టించుకోకుండా ప్రవాహంలా చెబుతున్న బిందు కబుర్లకి ఊ కొట్టక తప్పలేదు.


"ఒట్టి పసిపిల్లతంతు." అనుకున్నాడు మురళి. పావుగంటలో తెమిలి టాక్సీ ఎక్కారు.

స్టేషన్లో కాబోయే కోడల్ని చూసి రెప్ప వాల్చడం మరిచిపోయింది కామేశ్వరమ్మ. ఎన్నాళ్లనించో పరిచయమున్న దానిలా పెద్దవారి నిద్దరినీ పలకరించి పసిదాని బుగ్గలు పుణికి ముద్దుచేసింది హిమబిందు. వసంతలక్ష్మి అన్న వెనక్కి చేరుకున్నది సిగ్గుసిగ్గుగా.

కొడుకుతో కలిసి వచ్చినందుకే "సిగ్గు శెరం లేవా ఏం ఈ పిల్లకూ..." అనుకుంటూ అంకిళ్లు నొక్కుకుంటున్న కామేశ్వరమ్మ పాత చుట్టంతో మాట్లాడుతున్న ధోరణిలో కేశవరావుగారితో మాటాడుతున్న హిమబిందుని చూసి, "ఔరా కలి కాలం!" అని విసుస్తపోయింది.

కేశవరావుగారికి మాత్రం హిమబిందు ఎంతగానో నచ్చింది. 'దీపంలాంటి పిల్ల. ఏ ఇంట తిరుగాడితే ఆ ఇంటికే వన్నె వస్తుంది' అనుకుని మురిశాడాయన.





పెట్టె బేడా మోయించుకుని స్టేషన్ ఇవతలకు వచ్చారు. కేశవరావుగారు రిక్షాల్ని మాట్లాడబోతుంటే వారించి టాక్సీని పిలిచింది బిందు.

"అబ్బో డాబుసరి తక్కువున్నట్టు లేదే ... !" అనుకుంటూ పెదవి విరిచింది కామేశ్వరమ్మ.

దారిలో కూడా బిందుయే ఎక్కువగా కేశవరావుగారితోనూ, వసంతతోనూ కల్పించుకుని సంభాషిస్తోంది. మురళి అన్య మనస్కంగా వుండి పోయేడు.

అతనికి బిందు ధోరణి విడదీయలేని చిక్కు ముడిలా తోస్తోంది.

రాత్రి అంతా ఖరాఖండీగా మాట్లాడిన ఆ గంభీర రూపానికీ, ఇప్పుడీ పసిపిల్లతో సాటి పసిపిల్ల లాగ కళ్ళు విప్పారి చేతులు బారజాపి చూపిస్తే సముద్రం అంతుంటుందని వసంతతో గొప్పలు చెబుతున్న చిలిపి రూపుకీ కొన్ని యోజనాల వార అవుపడుతోంది.

'ఏమిటో ఈ పిల్లని అవగాహన చేసుకోవటం చాలా కష్టమయిపోతోంది.' అనుకున్నాడు మురళి.

వులుకూ వులుకూ బిందుకేసే చూస్తూ ముభావంగా వున్న కొడుకుని చూసి కామేశ్వరమ్మ వేరొకలా అర్థం చేసుకున్నది. 'ఈ నెరజాణ నా కొడుకుని బాగానే బుట్టలో వేసుకుంది సుమా!' అని.

ఇంటికి చేరుకున్నారు. వెళ్ళటంతోటే అవబోయే వియ్యంకుడు ఎదురొస్తాడనీ, మర్యాదలూ గట్రా హంగామాగా జరపటంలో ఉక్కిరి ఉక్కిరి అయి పోతారనీ ఎదురు చూసింది కామేశ్వరమ్మ.


రంగావుగారు ఎదురురాలేదు గానీ లోపలికి వెళ్ళాక సాదరంగా పరామర్శించారు. సర్వ సాధారణమైన ఆతిధ్యానికి లోటురానివ్వకుండా స్నానం పానం వగయిరాలు నౌకర్లకు పురమాయించి దగ్గరుండి శ్రద్ధగానే జరిపించారు. మురళి ఆసుపత్రికి వెళ్ళిపోయినా బిందు వారికోసం కాలేజీకి ఆ వేళటికి శెలవు పెట్టి ఇంట్లోనే వుండిపోయింది కూడా.

కానీ అంతటితోనే కామేశ్వరమ్మకి తృప్తి కలిగితే ఇకనేం ? అలక్ష్యం చేసినట్టు లేదుగానీ వారు తమ రాకకి తాను కోరుకున్నంత — మగపెళ్ళివారికి ఇవ్వ వలిసిన ప్రత్యేకమైన ప్రిఫరెన్సు ఇచ్చినట్లు కనబడ లేదు ఆమెకి.


అడుగడుగునా ఏవో లోపాలు ఆమెని నిరుత్సాహపరుస్తూనే ఉన్నాయి.

రంగారావుగారు ఆడపిల్ల తండ్రి అయుండీ తామంటే అగ్గగ్గలాడినట్టుండటంలేదు. వియ్యాల వారు అననే భయభక్తులతోనయినా ఆ మిలటరీ శీవీ, ఆఫీసరు హుందాతనం పోనిచ్చుకోటంలేదు. పదిమాటలడిగితే ఒక్కమాట జవాబు. అందులోనూ తొణికిసలాడే దర్పం. శరణన్నవాడిని కరుణిస్తున్న వాడిలా ఎప్పుడూ మొహాన తాండవించే మందహాసం. అందులో కూడా వుట్టిపడే రాజసం. అడుగులకు మడుగులొత్తుతాడని ఆశించిన వియ్యంకుడి తీరు అలావుంది.


డిటర్జెంట్
వలన దుస్తులు కేవలం స్వచ్ఛమవుతాయి



రానిపాల్
వలన అవే దుస్తులు ధగధగ తెల్లగా అవుతాయి



అందువలన ప్రతి సారి డిటర్జెంట్‌తో ఉతికిన తరువాత దుస్తులను రానిపాల్ కలిపిన నీటిలో ముంచండి



రానిపాల్-సర్వోత్తమ తెలుపు కోసం



రానిపాల్
నూలు దుస్తులకు



రానిపాల్-ఎస్
సింథెటిక్ మరియు మిశ్రమ దుస్తులకు

ఈ సైజులలో లభించును : రానిపాల్-1 గ్రామ్,
25 గ్రాములు, 100 గ్రాములు. రానిపాల్-ఎస్-20 గ్రాములు

Shilpi SGCD 4/82 Tel

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి–హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగానీ, యితర రచనలుగాని త్రిప్పి పంపబడాలని కోరుకునేవారు– వారి స్వంత చిరునామాగల తగినన్ని తపాలాబిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై విచారణ కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కానీ–తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివరంగా వ్రాయండే. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు.. ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్ పై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పద్మ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పద్మ "ప్రతు"లన్న— కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

కాలం కరిచాక

ఇక కాబోయే కోడలి వరస ఇంతకంటే అధ్వానం.

రాగానే నిక్షేపంలాంటి ఆ చీర ఊడబీకి పారేసి మగరాయుళ్లా ఓ లుంగీ, ఎత్తులు కనబడేలా ఓ గౌనులాంటిదీ వేసుకు తయారయింది. రామ రామ ... చూడ్డానికే సిగ్గయింది. "ఇదేవిటమ్మాయీ" అని మందలింపుగా అనబోతే, "ఇంట్లో ఉన్నప్పుడు ఇదే కంఫర్టబుల్‌గా వుంటుందండీ" అంటుంది. అక్కడికి ఈ చీరలు కట్టుకునే మేమంతా ఆ సంగతెరియకే ఈ ఏడు గజాల బట్టలో మగ్గిపోతున్నట్టు. అక్కడికీ ఒచ్చే తట్టు గాలి దిగమింగి, "అమ్మాయీ ఇలాంటి బట్టలు ఏ బరితెగించిన బజారు ఆడవాళ్లో వేసుకుంటారు తప్ప సాంప్రదాయకమైన ఇంట్లో పెరిగిన ఆడపిల్లలు వేసుకోతగ్గవి కావమ్మా. నా మాట విని లక్షణంగా ఆ చీర కట్టుకురా" అని నచ్చజెప్పజూసింది. విన్నదా? అబ్బే – నల్లబడ్డ మొహం పక్కకి తిప్పకుని, "సారీ అండీ! మీ అభిప్రాయం నేనొప్పుకోలేను" అంటూనే లేచ్చక్కాపోయింది.

మెత్తని చెప్పుతో కొట్టినట్టయి మనస్సుకి ఎంతో కష్టమనిపించింది. తనకెంత తోస్తే అంతే తప్ప పెద్దవాళ్లనీ, మాట మన్నింపనీ ఏమీ లేదన్న మాట! ఎంత అవినయం! ఎంత మొండితనం!

అంతేనా ఓ అణుకువలేదు; ఓ వందనంలేదు. ఎనిమిదేళ్ల కూన ఆ వసంతతోపాటు ఒకటే గెంతులు; పకపకలు; ఇకఇకలూనా –

మావగారూ అంటే తలుపు చాటుకు తప్పకునే రోజులు కావన్నమాట నిజమేగానీ మరీ ఎదురుగుండా కుర్చీమీద కాలిమీద కాలేసుక్కూర్చుని వాదనలు చెయ్యటమా –

ఇరవయ్యేళ్ల కూచి చంటిపిల్లలా తండ్రి దగ్గర మారామా –

ఇలా వాళ్ల ప్రతి చేష్ట విపరీతంగా, విడ్డూరంగా, అప్రియంగా అనిపించాయి ఆవిడకి.

అసలు రహస్యమేమిటంటే తాము ధనికులమన్న హాజం ముందునించీ వుందావిడకి. ఎరువు వేసిన మొక్కలా ఏడాది ఏడాదీ బలిసిపోతున్న సంపదతో పాటు అదీ లావయిపోయింది.


అయితే వారి అయిశ్వర్య చిహ్నాలు బ్యాంకు ఎక్కౌంటులోనూ, ఆమె ఒంటినున్న నగలలోనూ, చీరలలోనూ మటుకే కనిపిస్తుంది.

రంగారావుగారి ఐశ్వర్యం అలాకాదు. ఆయనకి సంపాదించినది సార్థకం చేసుకోవటం బాగా తెలుసును ఇద్దరు మనుషుల సేవకు నలుగురు పనివాళ్లను పోషిస్తున్న ధారాళం; శోభనీయంగానే కాక వెలలేనివిగా కూర్చుకున్నవారి విలువను నిరూపించేవిగా ఇంట్లో ఏ మూల చూసినా మిరిమిట్లు గొలిపేలా వెలిగిపోతున్న వస్తుసామాగ్రి; వారి ప్రతిమాటలో, నడకలో, చూపులో మందహాసంలో ప్రతి కదలికలో తొంగిచూసే గొప్పదనం ఇవన్నీ కామేశ్వరమ్మ సుపీరియారిటీ కాంప్లెక్సుమీద గొప్ప దెబ్బతీశాయి.

(ఇంకా వుంది)

చిటపటచినుకులు

ప్రభురామ్



(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

వారఫలం

23-7-1982 శుక్రవారం మొదలు 29-7-1982 గురువారం వరకు

మేషం:— గ్రహచారంలో కొన్ని మార్పుల వలన మీ వృత్తి ఉద్యోగాలలో, వ్యాపార, వ్యవసాయరంగాలలో నూతన విధాన అభివృద్ధి సంభవం. స్త్రీలకు: అధిక విద్యకు అవకాశాలు, ధన రాబడిలో అభివృద్ధి కనిపిస్తుంది.

వృషభం:— బాగా శ్రమిస్తే, అనేక విధాల మేలు చేకూరగలవారం. నూతన మిత్రుల సంపర్కం, నూతన వస్తు సేకరణకు అవకాశం, వ్యవసాయంలో అభివృద్ధి సాధింప నున్నారు. స్త్రీలకు: సంఘ కార్యానుకూలత, పత్రికా గౌరవం సంభవం.

మిథునం:— మీతో భాగస్వాములుగా ఉన్న వారో, పరిచితులో మిత్రులో వివాద పడ నున్నారు. సులభంగా నెరవేర గలదనుకొన్న ఒకానొక వ్యవహారం మీకు వ్యతిరేకంగా నెరవేరనున్నది. స్త్రీలకు: కృషి ఫలించడం, సభా గౌరవం సంభవం. ధనాదాయానికి అనుకూలవారం.

కర్కాటకం:— దూర ప్రాంతాలకు వెళ్లాలనే ప్రయత్నం కొందరకు, వ్యవసాయపు పనులలో నిమగ్నులు కావటం కొందరకు, కళాసాహిత్యరంగాలలో ప్రగతి సాధించుట కొందరకుచెప్పదగిన అంశాలు. స్త్రీలకు:అనుకొనని ప్రయాణాలు, క్రొత్త వ్యవహారాలలో జోక్యం చెప్పదగిన అవకాశాలు.

సింహం:— మీ వలన యిటీవల మేలు పొందిన వారు, లేక డబ్బు చేరవేసికొన్న వారు,ఉపకారం చేయటానికి బదులు అపకారం తలపెట్టనున్నారు. గ్రహించి మెలగండి. మెరిసేదంతా బంగారం కాదు! స్త్రీలకు: సాహితీరంగములోమేలు, వృత్తిలో అభివృద్ధి గలవారం.

కన్య:— ఎలాంటి పరిస్థితులలో కూడా మీకు అపకారం జరుగని వారం. వ్యాపారంలో అభివృద్ధి చెప్పదగిన సమయం. చాల మందికి వ్యవసాయ రంగంలో క్రొత్త సమస్యలు సామరస్యముగా పరిష్కారం కానున్నవి. గ్రహించాలి. స్త్రీలకు: ఇంట శుభ కార్యానుకూలతకు, కొందరకు ప్రయాణాలకు అనుకూలత చెప్పదగిన వారం.

తుల:— అనుకొనేది ఒకటి అయ్యేదొకటి. అన్ని విషయాలు అస్తవ్యస్తంగా జరుగుతాయి. పోగొట్టుకొన్న వస్తువులు యిక దొరికే మార్గం లేదు. విరోధి వర్గం ఈ వారం తలలెత్తే మార్గాలుంటాయి. కొంతగో కొంత మేలన్నట్లు ఆదాయానికి లోపం లేదు. స్త్రీలకు: అన్నివిధాల మేలే!

వృశ్చికం:— మాటకు మన్నన, సభాగౌరవం పత్రికా గౌరవానికి అవకాశం, కొందరకు క్రీడా రంగంలో సదవకాశాలు లభ్యం కావటం, నూతన వ్యాపార లబ్ధి చెప్పదగిన అంశాలు. స్త్రీలకు: ఉన్నత విద్యావకాశాలు, ధనాదాయం, కుటుంబానందం సమకూడే వారం.

ధనుస్సు:— పేరు ప్రతిష్టలు తెచ్చికొనే సన్నివేశాలు, లాభం చేకూరే అవకాశాలు,బంధువుల మూలంగా ఏదో మేలు చేకూరటం,వ్యవసాయ వ్యాపార రంగాభివృద్ధి మీకు చేకూర గల వారమే. స్త్రీలకు: దూర దేశ ప్రయాణానుకూలతకు, బంధువుల మూలంగా మేలు చేకూరే అవకాశానికి లోపం రాదు.

మకరం:— మీతో చాలమంది విద్యా వైజ్ఞానిక వ పా రచనా విధానాలలో పోటీపడేవారుంటారు అనవసరంగా దగ్గర చేరే స్తోత్ర పాటకులుంటారు. ఎలాగైనా అందవలసిన డబ్బు వారాంతానికి అందుతుంది. స్త్రీలకు: కళా సాహిత్య రంగాలలో మీకు సదవకాశాలు లభించే వారం. ఆదాయమున్నది.


కుంభం:— నటనా విధానంలో, కథాకాలక్షేపాదులలో, చిత్రరంగ వేష ధారణలో మీకు మంచి అవకాశాలు చిక్కుతాయి. శ్రమిస్తే ఫలితమున్నది. మీ వ్యాపార విస్తరణ కార్యక్రమం కొద్ది మార్పులతో సాగిపోనున్నది. స్త్రీలకు: అధిక గౌరవం, ఆదరణ లభించే మార్గం గలవారం.

మీనం:— ధన వసతికి ఏ విధంగా లోపం లేదు. వస్తు వాహన వసతి కొందర విషయంలో, నూతన వ్యాపారానుకూలత కొందర విషయంలో, శుభ కార్యాలోచనలు కొందర విషయంలో చెప్పదగిన అంశాలు బంధువర్గం వారు హటాత్తుగా యింటికి రానున్నారు. వ్యయం అధికమే. స్త్రీలకు: కుటుంబానందం, హాయి, కళా రంగానుకూలత లభ్యం. ఆరోగ్య లోపం లేదు.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి*

వనితలకు మనవి

కొత్తరకం వంటలు
క్లుప్తంగా రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలవుతుంది —సం:



"తుమ్ కౌన్ హై ?"

"మై ఆంధ్రా హూఁ"

"నేనూ ఆంధ్రుణ్ణే !" అని నవ్వాడు, రామపాదం.

ఆ నవ్వులో విషాదరేఖ కూడా తొంగి చూస్తోంది.

"ఏ జిల్లా ?" అన్నాడు ప్రభాకరశాస్త్రి.

"కృష్ణాజిల్లా."

"కాటికాపరి వృత్తికి, అక్కడ నుంచి ఇక్కడకు రావాలా ?"

"కాశీలో మరణిస్తే ముక్తి కదా !" అన్నాడు రామపాదం.

"ముక్తి కోసమే వారణాసి చేరావా ?"

"అల్లాగూ అనుకోవచ్చు ! అదంతా ఒక గాథ !"

"వినవచ్చునా ?"

"మీకేమీ పనిలేదా ?"

"ఇది కూడా ఒక పనే అనుకో !"

రామపాదం నవ్వి ఆసన శుద్ధిగా కూర్చున్నాడు.

"ఆ గాథ మా ముత్తాతల నాటిది ! ఆయన పేరు ప్రభాకరశాస్త్రి ! అదేమిటి ఆశ్చర్యంగా చూస్తున్నారు ?"

"ఏమీలేదు—కానీ ?" అన్నాడు శాస్త్రి.

"మా ముత్తాత బ్రాహ్మణుడెల్లా అయాడనా మీ ఆశ్చర్యం ?"

శాస్త్రి అతని వంకే చూస్తున్నాడు.

"నేను బ్రాహ్మణుణ్ణి కాదులెండి ! ఆయన ఒక పంచమ స్త్రీని వలచాడు. భార్య ఉన్నా, ఆమెతో సంబంధం పెట్టుకున్నాడు!"

"అల్లాగా !"

"కావడానికి ఆయన వేద పండితుడే ! అల్లా సంబంధం పెట్టుకున్నవాళ్ల గాథలు, పురాణాల్లో కూడా ఉన్నాయి !"

"సరే !"

"ఆయనకు చేసుకున్న పెళ్లానికి ఇద్దరు కొడుకులు ఉన్నా, వలపు చెడ్డది కదా ! ఆ హరిజన స్త్రీ పరమ సౌందర్యవతి కనుక, ఆయనను ఆకర్షించింది."

"ఆ స్త్రీకి అంతకు ముందు పెళ్లి అయిందా ?"

"జటిలకు పెళ్లి కాలేదు, శాస్త్రిగారి సంపర్కం వల్ల ఆమెకు కడుపు వచ్చింది. ఆ కులం వారు ఆమెను వెలివేశారు."


"శాస్త్రిగారిని, ఆయన కులం వాళ్ళు వెలివేయలేదా ?"

"అది రహస్య వ్యాపారం కనుక వేయడానికి వీలులేకపోయింది. వారిద్దరూ ఎప్పుడూ పట్టుబడడం జరుగలేదు. జటిల తనకు కడుపు ఎవరి వల్ల వచ్చిందో చెప్పలేదు. ముసుగు వేసి ఎవరో మీద పడ్డారని బొంకింది.

ఆ వెలి పోవాలంటే 'కులతప్పు' క్రింద ఆమెకు 'కులపెద్ద'లు జరిమానా వేసి కట్టమన్నారు. "దాని కలవి కాకపోయినప్పుడు, పాపం ! ఆడదేమి చేస్తుంది ? ఏదో గ్రహపాటు జరిగిపోయింది"అని వారు ఆమెను కనికరించారు. ఆ సొమ్ముతో వారంతా కల్లు త్రాగేసి వెలి తీసేశారు."

స్వయంగా మీకు చాలినంత లభిస్తున్నదని నమ్మకంగా మీరు చెప్పుకోగలరా?





చాలా మంది తల్లులు తమ తమ ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి ఏది మంచిదో అది చాలినంత లభిస్తుందో లేదో స్పష్టంగా చెప్పలేరు.

అందుచేతనే వారు హార్లిక్స్‌ను నమ్ముకున్నారు

హార్లిక్స్ రోజూ క్రమం తప్పకుండా తీసుకున్నట్టయితే మీ కుటుంబానికి పుష్టికరమైన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది.

ఎందుచేతనంటే, చిక్కటి పాలు, మాల్టెడ్ బార్లీ గోధుమ పుష్కలంగా హార్లిక్స్‌లో ఉన్నాయి. అవే ప్రధాన పోషకాహారానికి మూలం

హార్లిక్స్‌ను నిత్యం తీసుకోవటం ఎంతో మంచిది. మీ మనసులోని అన్ని చింతలనూ తొలగిస్తుంది.



'మా డాక్టరుగారు హార్లిక్స్‌ని సిఫారసు చేసినప్పటినించి మా కుటుంబమంతా రోజూ హార్లిక్స్ తీసుకునేట్టు అలవాటు చేశాను.

మీరు కూడా మీ కుటుంబానికి హార్లిక్స్ ఇస్తున్నారా?"

హార్లిక్స్-మంచి పుష్టికరమైనది

HTD-HMM-7042

"అంతటితో ఆ సంబంధం సమసి పోయిందా ?" అన్నాడు శాస్త్రి.

"లేదు, జటిలమ్మ శాస్త్రిగారి యింటికి పని కోసం వెళ్లినట్లుగా వెడుతూ ఉండేది. వీధి పోవిట్లో కూర్చొని పనులు చేసేది"

"ఆయన వాళ్ల యింటికి వెళ్లేవాడు కాదా ?"

"వెళ్లేవాడు! ఎల్లా వెళ్లేవాడంటే— ఇల్లా, ఇంతకుముందు చెప్పానుకదా — కొంత కాలం ఆమెను వెలివేశారని! ఆ వెలి వేసి ఎపుడు ఆమె దూరంగా వేరే గుడిసె వేసుకుని అందులో ఉండేది. వెలి పోయిన తర్వాత కూడా ఆమె తన సమాజంలోకి వెళ్లకుండా అక్కడే ఉండిపోయింది. శాస్త్రి గారే గుట్టుగా అక్కడకు వెడుతూ ఉండే వారు—నరమానవుడి కంట పడకుండా!"

"ఆమె చుట్టాలకు కూడా యీ రహస్యం తెలియదా ?"

"చాలాకాలం వరకూ తెలియదు. ఆమె అన్న పెద్ద భూత వైద్యుడు. అతనికి రహస్యంగా తనకాయన మీద మనస్సున్నదనీ, తన యిష్టప్రకారమే అల్లా జరిగిందనీ చాలా కాలానికి చెప్పేసింది. ఆయన జోలికిపోవద్దని కాళ్ల పట్టుకుంది—జటిలకు కొడుకు పుట్టిన తర్వాత చెప్పింది. తిరిగి పెళ్లి చేసుకోనంది. ఆ అన్న కూడా 'వెలి' పోయినది కదా అనీ, వ్యవహారం సమసిపోయింది కదా—అనీ, ఊరుకున్నాడు. ఆమె మీద జాలి కూడా కారణమే."

"భూత వైద్యుడా !"

"అవును, మా కులం వారి శాబరం పోరినట్లుగా, మిగతా కులాల వారికి పోరదు"

"ఎందుచేత ?"

"అర్జునుడికి పాశుపతాస్త్రం ఇచ్చే సందర్భంలో శివుడు శబరుడయాడు. పార్వతి కిరాత స్త్రీ అయింది. ప్రమథ గణాలు కూడా కిరాతులయారు. ఆ ప్రదేశంలో కిరాతులు అమ్మగారి దగ్గరా, అయ్యవారి దగ్గరా అనేకమంత్రాలు నేర్చుకున్నారు. అనాచారంతో ఉన్న వాళ్లకి దేశ భాషలో చెప్పారు.

తెలుగులో ఆ మంత్రాలను కోయలు నేర్చుకున్నారు. అవి రామబాణాలల్లే పని చేస్తాయి. శబరుల మంత్రాలు శాబరాలు;

రామపాదం

ఆడవాళ్లు చేసే ప్రయోగం ఇంకా ఉగ్రంగా ఉంటుంది."

"అవి, మీ కెల్లా వచ్చినై ?"

"మాదీ వైదికాచారం కాదుగా! మేమూ శబరులవంటి వారమే! ఆ మంత్రాలు మాకు నోరు తిరుగుతై, తేలు కుట్టిందనుకో, కుట్టినవాడు వస్తాడు. నీకు కుట్టలేదు — వాడికి! అని అంటామనుకో! కుట్టినవాడి నొప్పి పోయి ఎవడి వంక చూపించామో వాడికా బాధ కలుగుతుంది. వాడు ఏడుస్తాడనుకో! నీకు కాదు ఆ గోడకు అంటే, ఆ గోడ పెచ్చు ఊడి కింద బడుతుంది! మంత్రాల పత్తా—అల్లా ఉంటుంది."

"అసలు ఈ మంత్రాలన్నీ నిజమంటావా?" అన్నాడు శాస్త్రి.

"ఏమిటీ ?" అని రామపాదం శాస్త్రి వంక తీక్షణంగా చూశాడు. అతడేమి ఉచ్చరించాడో తెలియదు. శాస్త్రి వెంటనే కడుపు నొప్పితో గిల గిల లాడి పోయాడు.

వెంటనే రామపాదం నవ్వి అతని వంక జాలిగా చూచి, ప్రయోగం ఉపసంహరించాడు.

"తెలిసిందా, నా తడాఖా ? ఇది చాలా చిన్నది. కొన్ని ప్రయోగాలు చాలా చిత్రంగా ఉంటాయి. ఒక మాంత్రికుడు మధ్యవాణ్ణి ఫలానా వాడితో ఫలానా మాట నేను చెప్పానని చెప్పిరమ్మంటాడు.

అది ప్రయోగం అన్నమాట! అతణ్ణి సాధనంగా మాంత్రికుడు ఉపయోగించుకున్నాడు. అది ప్రయోగమని ఆ మధ్యవాడికి తెలియదు. అమాయికంగా చెప్పడానికి వెడతాడు. ఆ మధ్యవాడు ఆ మాటలు ఉచ్చరించిన వెంటనే అవతలివాడు చస్తాడు.

అవతలవాడు మాంత్రికుడయితే ఏమి చేస్తాడో తెలుసా ? ఆ మాంత్రికుడు చెప్పమన్నాడనే మాట పూర్తికాక ముందే, దానిని చెప్పనీయకుండా ఆ మధ్యవాడి మూతి మీద కొడతాడు దానితో అది ఆగిపోతుంది వాడు రక్షింపబడతాడు మధ్యవాణ్ణి ఇల్లాంటి రాయబారాలు తీసుకురావద్దని, మందలించి పంపించేస్తాడు !"

"సరే! ఈ విషయం తేలేది కాదు — వదలివేయి !"

"ఎల్లా వదలివేస్తాను ! నీకు కడుపు నొప్పి వచ్చిందా ? లేదా ? ఇల్లాంటి క్షుద్ర విద్యలు మహమ్మదీయులలో కూడా ఉన్నాయి."

"అల్లాగా ! తర్వాత కథ ఏమిటి ?"

"ఏముంది ! జటిల అన్న 'దయ్యాల పోతు' అని చెప్పాను కదా ! అతడు ప్రభాకర శాస్త్రి భార్యకు ప్రయోగం చేశాడు. ఆయమ్మ 'కలరా' వచ్చి చచ్చిపోయింది.

"ఎందుకు చేసినట్లు ?"

'జటిలకు కొడుకు పుట్టాడు కదా! శాస్త్రి గారి ఆస్తి అంతా కాజేయాలని ఆమెకు బుద్ధి పుట్టింది. ఆయన స్వకుల వంశం అంతా నిర్మూలం అయితే తన కొడుకుకు ఆ ఆస్థి అబ్బుకోవాలని దురూహ!"

"శివ శివా !"

"ఆ ప్రయోగం సంగతి శాస్త్రిగారి పెద్ద కొడుకు పసికట్టాడు. ఆ చిహ్నాలేవో అతనికి గోచరించాయి. ఎవరు ప్రయోగం చేసి వుంటారా— అని ఆలోచించాడు. ఆచూకీ తీసుకున్నాడు. తన తండ్రికి జటిలతో ఉన్న పొత్తును తెలుసుకోగలిగాడు. జటిల అన్న, ఈ పని చేసి వుంటాడని నిర్ణయించుకొని, ఆ విద్య తెలిపిన వాళ్ల దగ్గర ధృవపరచుకున్నాడు.

గ్రంథాలయం

కదలని కాగితమ్మీద
చలనంలేని అక్షరంలా నిల్చుంది
అల్మార
గదిలో ఓ మూల—
తల మీద
పంతాల ముడిగుండాలు తిరుగుతున్నాయి
అల్మారా గుండెలో
నేత్రాలు నిదురోతున్నాయి
నేత్రాల పుటలు విప్పితే
కళ్ల ఊటల వెనుక
గత చరిత్రవు గనులు బయటు పడతాయి
కానీ,
అల్మారా మౌనం
దాని ముందున్న నేనూ మౌనం
మౌన వీణమీద
నిశ్శబ్ద రాగాలు
గాలిలో గదంతా అల్లుకుపోతున్నాయి.

— కందుకూరి శ్రీరాములు

బయట పడ్డాడు. తండ్రితో ఆ పిల్లి పొత్తే తన తల్లి చావుకు కారణమని వాదించాడు. శాస్త్రి నమ్మలేదు. తన పద్ధతి మార్చుకోలేదు. తండ్రి దారికి రాడని తెలిసి తన తమ్ముణ్ణి కృష్ణానది అవతల ఉన్న అమ్మమ్మగారింట్లో అప్పగించి వేశాడు.

తాను ఆ యింట్లోనే వేరే పొయ్యిపెట్టుకున్నాడు. తండ్రిని 'యాగి' చేయడం ప్రారంభించాడు. దానితో జటిలమ్మ బ్రతుకు బయట పడింది. శాస్త్రిగారి సావిట్లోకి జటిలమ్మ రావటం 'బంద్' అయింది. జటిలమ్మ గుడిసెలోకి మరి శాస్త్రిగారు అడుగు పెట్టడానికి వీలులేక పోయింది.

జటిల కనబడ్డప్పుడల్లా చుఱ చుఱా చూడడం ప్రారంభించాడు. జటిలకు కోపం వచ్చింది. ఒక రోజున లక్ష్యం లేకుండా నడి బజారులో అతన్ని రాచుకుపోయింది విసురుగా.

అతనికి కోపం వచ్చింది. ఆ రాపిడికి క్రింద బడి లేచాడు. ఒళ్లు తెలియలేదు. అమాంతంగా జటిలను ఎత్తుకున్నాడు. దగ్గర ఉన్న కృష్ణానదిలో విసిరేశాడు. అక్కడ సుడి గుండం వుంది. గిరగిరా తిరిగి మునిగిపోయి శవం మాత్రం పైకి లేచింది.

"హరిహరీ! స్త్రీ హత్య!" అన్నాడు, శాస్త్రి.

అంతటితోకథ పూర్తి కాలేదు. 'దయ్యాల పోతు' వెంటనే వచ్చాడు. ఆవేశంతో గొడ్డలి తీసుకుని అతని తల నరికి కృష్ణలో పార వేశాడు.

"శివ శివా! బ్రహ్మహత్య !"

"జటిల ఆసించినట్లు గా శాస్త్రిగారి ఆస్తి జటిల సంతానానికి దక్కలేదు. ఇక శాస్త్రిగారి అటు తాను ప్రేమించిన స్త్రీ, ఇటు పెద్ద కొడుకూ పోయేసరికి, విరక్తి కలిగి హిమాలయాలకు తపస్సుకు పోయాడు.

శాస్త్రిగారి చిన్న కొడుకు కృష్ణ అవతల ఉన్నాడు జటిల అన్న ప్రయోగం నది దాటి వెళ్లదు. తాను నది దాటి వెళ్లి ప్రయోగం చేద్దామా– అనుకుంటే, చెల్లెలు పోయిన శోకంలో కొంత కాలం అది సాధ్యం కాలేదు. తర్వాత పోలీసులు చుట్టుముట్టి కేసుపెట్టి అతనిని శిక్షించారు. శిక్షించక ముందే చేద్దామనుకుంటే, తాను ప్రయోగం చేసి శాస్త్రిగారి భార్యను చంపిన విషయం అంతకు ముందే అల్లరి అయింది కదా! దానిని వారు ఎవరి చేతనైనా తిప్పించుకోవచ్చు! అందుచే ఆ పని జరుగలేదు. జటిల సంతానం మాత్రం దుష్ఫలితాన్ని అనుభవిస్తోంది."

"అదెల్లా ?"

"అకాల మరణం పొందిన శాస్త్రిగారి పెద్దకొడుకు బ్రహ్మరక్షస్సు అయ్యాడు. జటిల సంతానం మీద విరుచుకు పడ్డాడు! ఎల్లాగంటే, ఒక మగపిల్లవాడు పుట్టగానే ఆ బిడ్డ తల్లిని పొట్టను పెట్టుకుంటాడు!"

"బిడ్డనే చంపి నిర్వంశం ఎందుకు చేయడు ?"

"అల్లా చేసినా అదొక పక్షమే! కాని చేయడు! ఎందుకు చేయడో మనకు తెలియదు. చచ్చిపోయిన వాళ్ల ఊహలు మన ఊహలకంటె భిన్నంగా ఉంటాయి! అందులో బ్రహ్మరక్షస్సు! ఒక్కమాటు నిర్వంశం చేయడం ఇష్టంలేక, ఆ సంతానాన్ని కొంత బ్రతుకనిస్తూ వేధించాలని ఉద్దేశం కావచ్చు!

ఇలా, మగబిడ్డ పుట్టిన వెంటనే తల్లి చచ్చిపోవడానికి, బ్రహ్మరక్షస్సే కారణమని, హిమాలయాలలో నుంచి వచ్చిన ఒక యోగి మా అయ్యతో చెబుతూ ఉండగా విన్నాను. ఆయన సిద్ధపురుషుడట! అందుచేత నేను పెళ్లి చేసుకోవడమే మానివేశాను!"

"కాశీ ఎందుకు చేరినట్లు ?"

"కాశీ చేరితే అయినా కర్మం తప్పుతుందేమోనని, మా అయ్య ఆశపడ్డాడు. కాని తప్పలేదు."

"ఆ హత్య జటిల సంతానం చేసింది కాదుకదా!"

"హత్య కాకపోవచ్చును కాని, శాస్త్రిగారి భార్య మరణానికి అన్నను ప్రోత్సహించింది జటిలమ్మే కదా! అసలు మూడింది అక్కడే కదా!"

"అల్లాగే, శాస్త్రిగారి పెద్దకొడుకు చేసిన స్త్రీ హత్య కూడా శాస్త్రిగారి వంశాన్ని వెంటాడుతోందేమో!"

"కావచ్చు! శాస్రిగారి రెండవ కొడుకు సంతానం ఉందని విన్నాను. మీ మాటను బట్టి చూస్తే, మీరు శాస్త్రిగారి బ్రాహ్మణ సంతానంలో వారు కారు కదా ?"

"అవును"

"అయితే, మీ వంశాన్ని జటిల ఎల్లా బాధిస్తోంది ?"

"జటిల పిశాచ మయింది. ఆ బ్రాహ్మణ సంతానంలో ఎవరికో ఒకరికి పిచ్చి ఎక్కుతుంది! వాళ్లు దానిని బాగు చేసుకుంటూ ఉంటారు. పిశాచం బ్రహ్మరాక్షస్సు అంత తీవ్రమయినది కాదు కదా!"

"ఎంత పీడించినా ఆ ఆస్తి తన కుటుంబానికి చెందుతుందనే ఆశలేదు కదా!"

"నిజమే! దానికి 'లా' తెలియదు కదా! దాని కేదో ఒక భ్రాంతి ఉంటుంది. లేదా, ఒక కక్ష ఉంటుంది. పెద్దకొడుకు తనను చంపిన వాడు కదా! అతనినేమీ చేయలేదు. బ్రహ్మ రక్షస్సుకు పిశాచం లోకువే కదా!"

"మీరు ఇక్కడకు ఎందుకు వచ్చినట్లు?"

"దాని సంతానం ఫలానాచోట ఉన్నదని



దేన్నైనా ఉపాయం వుందంటే చిన్నీ.. ఆయనొచ్చే సరికి ఇట్లా చుట్టుకుని - 'చీరలన్నీ వేసి ఆరిన్నెలు లేసుకున్నా' నంటే సరి- పరిగెత్తుకెళ్లి కొత్తచీరలు తెచ్చేస్తారు.....





రామపాదం

నాకొక జ్యోతిష్కుడు చెప్పాడు. జ్యోతిశ్శాస్త్ర బలం వల్ల అల్లా చెప్పడం కష్టం! అయినా అది నిజమో కాదో తేల్చుకోవడానికి వచ్చాను. నిజమయింది.''

''మీకు ఆ చెప్పిన ఆయన ఇంకొక విషయం కూడా చెప్పి వుండాలి. ఆ సంతానం ఉన్నంత కాలం మీకు పిశాచ పీడ తప్పదని! అవునా?''

ప్రభాకరశాస్త్రి శిరఃకంపనం చేశాడు.

''నాతో రండి!'' అని రామపాదం, శాస్త్రిని గంగ ఒడ్డుకు తీసుకు వెళ్లాడు.

''మీ పేరు?''

''ప్రభాకరశాస్త్రి!''

''అయితే ఆ పేరే వన్నమాట!''

''మన మిద్దఱం భిన్న కులాల వాళ్ల మయినా, మన వంశానికి మూల పురుషుడు ఒక్కడే! కలియవలసిన యోగ మునుది. కలిశాం.''

''నేను కాపలా వుండే శ్మశానం దగ్గఱకు, నేను వెనుక మా నాన్నగారితో మాట్లా డానని చెప్పానే— ఆ సిద్ధ పురుషుడు వచ్చి, ఇవాళ నాకు మృత్యువున్నదని, కొద్ది దినాల క్రితం చెప్పి వెళ్లాడు!''

''అదేమిటి?'' అన్నాడు శాస్త్రి ఆశ్చర్య పడుతూ.

''నాకు ఆశ్చర్యం కలిగింది. ఇంత త్వరలో నాకు మృత్యువు ఎల్లా వస్తుందా— అని! జటిల వంశంలో నేనొక్కడినే మిగిలాను. నా ఒక్కడి కోసం ఆ జటిల మీ కుటుంబాన్ని బాధించడం న్యాయం కాదు.

నేనామె పైశాచిక జన్మను నివృత్తి చేయలేను. నేను గతిస్తే ఆమెకా భ్రాంతి పోయి మిమ్మల్ని పీడించడం మాను కుంటుందని ఇప్పుడే తోచింది. తర్వాత ఆమె కాజన్మ కూడా పోవచ్చు!

అందుచేత నేను మీ కుటుంబానికి మేలు చేయదలచుకున్నాను. నా మృత్యువు వల్లనే మీకా మేలు జరుగుంది''అన్నాడు రామపాదం.

''ఆ పని చేయవద్దు!'' అన్నాడు, శాస్త్రి ఏడుస్తూ.

''అల్లా అనకండి, ప్రభాకరశాస్త్రిగారూ? నాకు కాశీలో మృత్యువు కలుగుతోందంటే, అది సామాన్యమయిన విషయమా! కేవలం ముక్తి! అందరూ శరీరపాతం అంత తేలికగా చేయగలరా!''అని, రామపాదం గబగబా ఒక పడవమీదికి వెళ్లిపోయి, గంగా నదిలో ''హరహరా'' అని దూకేశాడు.

శాస్త్రి తెల్లబోయి, తిరిగి అతడు తేలుతా డేమోనని చూశాడు తేలలేదు. నిట్టూర్చాడు.

ఏడ్చాడు, రామపాదం కోసం !

వెంటనే గంగాస్నానం చేశాడు.

కాశీ విశ్వేశ్వర దర్శనం, విశాలాక్షి దర్శనం చేశాడు.

కాలభైరవ దర్శనం చేశాడు.

జ్యోతిష్కుడు చెప్పినది, నిజమో కాదో, తేల్చుకోవాలనే ఆసక్తితో వచ్చాడు కాని వేరు అభిప్రాయం ఏమీలేదు.

రామపాదానికి ఆ దినాన, మృత్యువున్నదని శాస్త్రికి తెలియదు.

ఆ మృత్యువు తన వారి కుపకారకంగా వస్తుందని తెలియదు. రామపాదం త్యాగాన్ని మనస్సులో ప్రస్తుతించాడు అతనికి సాక్షాత్తు ముక్తి వస్తే మంచిదే! లేదా ఉత్తమ లోకాలయినా కలుగుతవనుకున్నాడు.

జ్యోతిష్కుడీ విషయం ఎల్లా చెప్పగలిగాడా అని ఆశ్చర్యపడ్డాడు. బహుశః అతడు ఉపాసకుడు కూడా కావచ్చుననుకున్నాడు.

తండ్రి నాట, మళ్లీ ఇటీవల రామపాదానికి దర్శన మిచ్చిన ఆ సిద్ధపురుషు డెవరయి ఉంటాడు. అతడు వీరి దగ్గరకు రావడానికి హేతు వేమిటి ? అని ఆలోచించాడు.

ఆ సిద్ధపురుషుడు ప్రభాకర శాస్త్రిగారు కాదు కదా !

అయితే ఆయన 'జటిల' పిశాచ జన్మ నివృత్తి చేయలేడా ?

చేయడానికిష్టము లేదేమో !


బ్రహ్మరక్షస్సు వీరిని బాధించకుండా వారించలేడా ?

అదీ ఇష్టంలేదేమో ! ఎవరి కర్మ వారను భవించవలెనేమో !

అతడు ఇంతకాలం జీవించి ఉంటాడా ? తపశ్శాలులూ, సిద్ధపురుషులూ వందలాది సంవత్సరాలు ఉండవచ్చును కదా !

ఆయనలో కూడా దోషం ఉన్నది కదా ! ఆ దోషాన్ని తపోగ్ని వల్లా, వైరాగ్యం వల్లా కాల్చివేసుకున్నాడేమో !

అన్నీ ''ఏమో !'' లుగా ఉన్న ఊహలు. ఏమయినా రామపాదం ఉత్తముడు ! తన కుటుంబానికి ఉపకారం చేసినవాడు !



రంగ్... రంగ్... రంగ్...!

అర్ధరాత్రి...

గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

బొంబాయి మహానగరం నడిబొడ్డున... ఇరవై అంతస్థుల బిల్డింగులో, పన్నెండవ నెంబరు ఫ్లాటులో... తన గదిలో... కాలు గాలిన పిల్లిలా... అట్నుంచి ఇటు - ఇట్నుంచి అటు అవిరామంగా తిరుగుతున్నాడు కృష్ణ శర్మ.

అతని మనసంతా అస్తవ్యస్తంగా వుంది. ఏదీ పాలు పోవటం లేదు స్వంత గ్రామానికి ట్రంక్‌కాల్ బుక్ చేశాడు. ఇంకా కలవలేదు.

క్షణక్షణానికీ పెరిగిపోతున్న 'టెంక్షన్'తో మాటిమాటికి ఫోన్ వైపు చూస్తున్నాడు.

తెల్లారితే తండ్రి తద్దినం! ఆయన స్వర్గస్తుడై సరిగ్గా ఏడాది అయ్యింది.

మొదటిసారి సాంవత్సరీకాలు!

కృష్ణకి ఊహ తెలిసే నాటికే తల్లి గుండె జబ్బుతో మరణించింది. భార్య పోయాక రామశర్మ మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. తల్లి తండ్రి తనే అయి కళ్ళల్లో ఒత్తులు వేసుకుని అల్లారు ముద్దుగా కృష్ణని పెంచి పెద్ద చేశాడు. ఒక్కగా నొక్క కొడుకు అని ఏ చిన్న లోటూ రానీకుండా అతి గారాబంగా పెంచి ఉన్నత విద్యావంతుడ్ని చేశాడు. కొడుకుకి "తండ్రి" అన్న మనిషి ఏంత చెయ్యగలడో అంతా చేశాడు!

తండ్రి సుశిక్షణలో, ఆరోగ్యవంతమైన వాతావరణంలో పెరిగిన కృష్ణ అనతి కాలంలోనే ఉన్నత పదవిని అలంకరించాడు.

"ఇంక వీడికి పెళ్ళిచేసి ఒక ఇంటివాడ్ని చెయ్యాలి" అన్న సంకల్పంతోవున్న రామశర్మ జ్వరపడి తలవని తలంపుగా కన్ను మూశాడు.

ఆయన మరణించి సరిగ్గా ఏడాది!

ఆ తరువాత కృష్ణ ఉద్యోగరీత్యా స్వగ్రామం వదిలి "పూనా" వెళ్ళాడు. ఈ మధ్యనే కొద్ది నెల్ల క్రితం బొంబాయి రావాల్సి వచ్చింది.

బొంబాయికి వచ్చినప్పట్నుంచి కంపెనీ వ్యవహారాలు తలమునకలుగావున్నాయి. వూపిరి తీసే సమయం కూడా దొరకటం లేదు. ఉన్నత పదవి మొయ్యలేని బాధ్యత అయ్యింది. పైగా వూరికి కొత్త. వచ్చి మూడు నెల్లు అవుతున్నా ఆట్టే తెలుగు కుటుంబాలుకూడా పరిచయం అవ్వలేదు.

కాని...

విన్న టిందుకో... ఫైల్సులో మునిగి పోయి వున్న క్షణంలో హఠాత్తుగా తండ్రి జ్ఞాపకానికి వచ్చాడు. సిక్స్‌సెన్సు తట్టి లేపినట్లు.. తెల్లారితే ఆయన సంవత్సరీకాలు అన్న విషయం కూడా మెరుపులా జ్ఞప్తికి వచ్చింది.

కంగారుగా "డైరీ" తెరిచి కాయితాలు తిరగేశాడు.

నిజమే, రేపే తద్దినం పెట్టాల్సిన రోజు!

కృష్ణ గుండె గతుక్కుమంది.

తండ్రి దీనవదనం కళ్ళముందే నిలిచి పిండంకోసం చెయ్యిచాచి "ఆకలి" అన్నట్లు తోచింది.

కృష్ణ గుండె కలచివేసినట్లయింది.

అతని కళ్ళ నిండా గిరున నీళ్ళు తిరిగాయ్.

అప్పట్నుంచి అతనికీ స్థిమితం లేకుండా అయ్యింది. ఇంత సంపాదించుకొంటూ కన్న తండ్రికి పిండం పెట లేడా?

తండ్రి చివరి క్షణాలు జ్ఞాపకం వచ్చాయి. తనని భుజాలమీద ఎత్తుకుని గారం చేసిన తండ్రి - తనని అల్లారుముద్దుగా పెంచి, ఈ రోజు నాలుగు వేల నెలసరి ఆదాయం సంపాదించగలిగే స్తోమత్తుకి తెచ్చిన తండ్రి!

గతం... ఆయన ఆఖరి క్షణాలు జ్ఞాపకం వచ్చాయి.

హఠాత్తుగా జ్వరపడి, అప్పుడే వాతం కమ్మి చావుకట్టులా చాపమీద పడివున్న



రామశర్మ... మృత్యువు ఒడిలో దైన్యంగా వున్నాడు.

మినుకు మినుకు మంటూ కొట్టుకునే దీపం గాలికి రెపరెప లాడినట్లు ఆయనలో ప్రాణం...

కొడుకు చేతిని పట్టుకుని గుండెలమీద పెట్టుకున్నాడు

"నాయనా కృష్ణా! నీకు పెళ్ళి చేసి మనవడ్ని చూసుకుని మరీపోదామనుకున్నాను. కాని భగవంతుడి పిలుపు వచ్చింది. నాయనా! ఈ ఆఖరి క్షణాల్లో నేను నిన్ను కోరేది ఒక్కటే..."

"... ... ..."

"నేను పాత తరానికి చెందినవాడ్ని. ఏటా నాకు సంవత్సరీకాలు పెట్టటం మర్చిపోక. నా బూడిద, అస్థికలు... కనీసం మూడు నదుల్లో అయినా కలుపు. వింటున్నావా? నాకు... పిత్రు... దే..." ఆయాసం ఎక్కువైంది రామశర్మకి.

వాక్యం పూర్తి కాకుండానే ఆయన కళ్ళు శాశ్వతంగా మూతలు పడిపోయ్యాయి 'హంస' ఎగిరిపోయింది

'నాన్నదంతా చాదస్తం... మూర్ఖత్వం'' అని తరచూ అనుకున్నే కృష్ణకి కూడా ఆ క్షణంలో తండ్రిని చూస్తే ఎంతో బాధ అనిపించింది.

తను బతికి ఉన్నన్నాళ్ళూ తండ్రి కోరిక తీర్చాలి అనుకున్నాడు

అప్పటికే కృష్ణ పూనాలో ఉద్యోగంమీద వున్నాడు. ఆ తరువాత వూళ్ళో పొలాలు వ్యవసాయం అంతా కౌలుకి ఇచ్చి తిరిగి పూనా వెళ్ళాడు.

నిన్నటిదాకా అన్నిటికి ''మేరుపర్వతంలా'' తండ్రి వున్నాడు. కాని ఇప్పుడు కృష్ణ ఒంటరివాడు ఆ సంగతి తల్చుకుంటే కృష్ణ గుండె చల్లగా అయ్యేది

కాని ఈ బొంబాయి వచ్చాక అన్ని మర్చి పొయ్యాడు. ఆకలి, దప్పిక కూడా తీర్చుకో లేనంత బిజీ! కంపెనీ వ్యవహారాలు తలమున కలుగా వున్నాయి.

కాని... నిన్న సాయంత్రం హఠాత్తుగా ఏదో అదృశ్య శక్తి వెన్నుతట్టినట్టు జ్ఞాపకం వచ్చింది, తండ్రికి తెల్లారితే సంవత్సరీకాలు పెట్టాలి అని!

అంతే!

అతని గుండె ఆగినంత పని అయ్యింది. చప్పున రాస్తున్న కలాన్ని ప్యాడులో గుచ్చి తల పట్టుకున్నాడు!

''ఎంత పొరపాటు జరిగిపోయింది! ఇప్పుడెలా? ఈ విషయం రెండు రోజుల ముందు జ్ఞాపకం వస్తే ఎంత బాగుండేది? తనదెంత బుద్ధి తక్కువ? అసలు సంవత్స రీకాలు ఎలా పెట్టాలో తెలియదు. తాను బొంగరంలేని బ్రహ్మచారి తను. పరిచ యమ్మలు లేరు. వూరికి వెళ్ళే సమయం కూడా లేదు! ఇప్పుడెలా?... ఏం చెయ్యాలి? ఒక్క పూట కంటే ఎక్కువ సమయంలేదు. ఇటు మాడబోతే ''పన్నుల అధికారాలు'' సర్‌ప్రైజ్ చెకింగ్ చేశారు?

ప్రాణం పోతున్నా ఆఫీసు వదిలేటు లేదు! నెత్తిమీద బాధ్యత! ఇప్పుడెలా? ఏంచెయ్యాలి?''

కృష్ణ తల వేడెక్కి పోతోంది.

అక్కడికి ఒకటి రెండు తెలుగు కుటుం బాలు సేకరించి ఫోన్ చేశాడు కలవలేదు!

చివరి క్షణాల్లో తండ్రి కోరిక!

ప్ర

తీర

''పెం

శాంతి

కోసం

హఠాత్తు

వున్న తరు

ఆ విషయం

సిక్స్ సెన్సు

కృష్ణకి మ...

ఇంటికి వచ్చి రూమ్ తలుపు తెరుస్తూ వుంటే అతనికి మెరుపులా ఒక ఆలోచన తట్టింది

అంతే!

చప్పున ఫోన్ ఎత్తి స్వంత గ్రామానికి ట్రంక్‌కాల్ బుక్ చేశాడు! లైట్‌నింగ్ కాల్ కావటం చేత...అదృష్టంకొద్దీ తొందరగానే అవతల్నుంచి ''శాస్త్రి''గారి గొంతు వినిపించింది.

తన సంగతి అంతా వివరంగా శాస్త్రి గారికి చెప్పి...

''శాస్త్రిగారూ! మీరు మొదట్నుంచి మా కుటుంబ పురోహితులు. రేపు ఎలాగైనా ఈ కార్యక్రమం కూడా మీరే ఫోను ద్వారా నాచేత


...ణ

కోరికని కాదనలేక పొయ్యాడు.

''రామశర్మ ఎలాంటి మనిషి? సంప్ర దాయమే ఊపిరిగా బతికాడు కదా? కాని... అతని కడుపున ఇలాంటి కొడుకు!? హు... కలికాలం! కలికాలం...'' నొచ్చుకొంటూనే కృష్ణ కోరిక ప్రకారం ఫోనులో ఆదినం పెట్టించడానికి ఒప్పుకున్నాడు శాస్త్రిగారు. అప్పటికిగాని కృష్ణ మనస్సు శాంతించలేదు. తన మతిమరుపుని, తనని తనే నిందించు కున్నాడు!

* * *

ఆ మర్నాడు ఉదయం చీకట్లు విడ కుండానే ఫ్యాక్టరీ గొట్టం కూతవిని నిద్ర మంచంమీంచి లేచాడు కృష్ణ.



సంధియుగం

శాస్త్రిగారు ప్రస ప్రకారం స్నానం చేసి ధోవతి కట్టుకుని "స్టౌ" మీద చిన్న గిన్నెతో అన్నం వండాడు.

ఉదయం ఎనిమిది గంటలు దాటుతుంటే వున్నంతలో అన్నీ సిద్ధం చేసుకుని 'లైట్‌నింగ్ కాల్' బుక్ చేశాడు!

పదినిమిషాలో కాల్ కల్సింది.

కాని రాత్రిలా ఈసారి శాస్త్రిగారి గొంతు వినిపించలేదు.

ఆయన బావమరిది ముక్తసరిగా రెండే రెండు మాటలు మాట్లాడాడు!

"తెల్లవారు ఝామున మూడు గంటల ప్రాంతంలో శాస్త్రిగారు స్వర్గస్తులయ్యారని" విషాదంగా చెప్పి ఫోన్ క్రెడిల్ చేశాడు

కృష్ణ నిర్వేరపోయ్యాడు! అతని ఆపాదమస్తకం ఒణికింది. షాక్ తిన్నట్టు కొద్ది క్షణాలసేపు కొయ్యబారి పోయాడు!

"అరె! ఏమిటి ఇంత హఠాత్‌మ్మరణం! రాత్రి ఒంటిగంట తరువాత నాతో మాట్లాడాడు కదా? కనీసం అనారోగ్యం అని కూడా చెప్పలేదే? ఇంతలో ఏమైంది? మృత్యువు అలా ఎలా ముంచింది?" అబ్బుర పడుతూ నిస్పృత్తువగా కుర్చీలో కూలబడ్డాడు కృష్ణ!

* * *

కాని —

శాస్త్రిగారి చావుకి పరోక్షంగా తనే కారణం అన్న సంగతి కృష్ణ గ్రహించలేక పోయాడు!

రాత్రి —

కృష్ణ ... "ఫోను ద్వారా తండ్రి సంవత్సరీకాలు జరిపించాలి..." అని అడిగి నప్పుడే శాస్త్రిగారి గుండె దిగజారి పోయింది.

కాని ...

శాస్త్రిగారికి ఆ వెంటనే తన ఒక్కగానొక్క కొడుకు శంకర శాస్త్రి కలకత్తాలో ఉద్యోగం చేస్తున్న సంగతి జ్ఞాపకం వచ్చి మనసు చెదిరింది.

"అయితే ... నేను చచ్చిపోతే... రేపు... ఆ శంకిగాడు కూడా ఈ కిష్టిగాడిలాగే ... ..."

అంతే!

మరునిమిషం శాస్త్రిగారి గుండె ఆగిపోయింది!

వంటలు



చింతచిగురు పులిహోర

కావలసిన వస్తువులు. బియ్యము – 1 కె జి, చింతచిగురు – పావు కే. జి., నూనె – 100 గ్రా, మినపప్పు – 1 స్పూను, శెనగబేడలు – 1 స్పూను, ఆవాలు – 2 స్పూను, ధనియాలు – 1 స్పూను, మెంతులు – 1 స్పూను. ఎండుమిరప కాయలు – తగినంత, పసుపుపొడి – 1 స్పూను, వేరు శెనగపప్పు – ఒక కప్పు, కరివేపాకు – కొద్దిగా, సాల్ట్ – తగినంత.

చేయు విధానము: ముందుగా బియ్యాన్ని కడిగి పొడి పొడిగా అన్నం వండుకోవాలి. వండిన అన్నాన్ని ఒక బేసిన్‌లోకి చేర్చాలి. 1 స్పూను ఆవాలు, ధనియాలు, మెంతులు వాటిని ఎర్రగా వేయించి గుండ కొట్టాలి. అరకప్పు వేరు శెనగపప్పు, 10 ఎండుమిరప కాయలు, కొద్దిగా ఉప్పు చేర్చి దానిని వేరుగా గుండకొట్టాలి పొయ్యిమీద బాణలి పెట్టి 1 స్పూను నూనెవేసి కాగాక పసుపు పొడి వేసి దించి అన్నంలోకి చేర్చాలి తిరిగి మిగిలిన నూనె వేసి దోరగా ఎండుమిరపకాయలు, మినపప్పు, శెనగబేడలు, ఆవాలు, కరివేపాకు వేసి వేగనిచ్చి అన్నంలో కలపాలి చింత చిగురును శుభ్రపరచి బాణలిలో వేసి బాగా మగ్గనిచ్చి అన్నంలో వేయాలి మిగిలిన వేరు శెనగపప్పు, కొట్టి వుంచుకొన్న పొడులు, తగినంత ఉప్పు వేసి అన్నము మొత్తము బాగుగా కలిసేట్లు బాగా కలపాలి ఇది ఎంతో రుచిగా వుంటుంది.

– బి రాజేశ్వరి

కాలిఫ్లవర్ ఖైమా

కావలసిన వస్తువులు: కాలిఫ్లవర్ – 200 గ్రా; ఖైమా – 250 గ్రా, మంచి నూనె 50 గ్రా, పెద్ద వుల్లిపాయలు – 5, పచ్చిమిర్చి – 5, ఉప్పు – 2 స్పూన్స్, కారం – 3 స్పూన్స్, చిటికెడు పసుపు, మసాలాపొడి, అల్లం ఉల్లిపాయలు నూరినది కొద్దిగా.

తయారుచేయు విధానము : ముందుగా కాలిఫ్లవర్ నీటిలో శుభ్రపరచి నీరు వడిచేలా చూడాలి తర్వాత చిన్న చిన్న ముక్కలుగా కోయాలి స్టౌమీద గిన్నె పెట్టి నూనె పోయాలి నూనె కాగిన తర్వాత పెద్ద ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి దోరగా వేయించాలి. అందులోనే పసుపు, అల్లం వేసి కలపాలి తర్వాత శుభ్రపరచిన ఖైమా వేసి కలిపి మూత పెట్టి సన్నని సెగ మీద పది నిముషాలు ఉడకనివ్వాలి. తర్వాత కాలిఫ్లవర్ వేసి ఉప్పు, కారం వేసి కలపాలి. కొద్దిగా నీరుపోసి ఉడకనిచ్చాక మసాలా వేసి దించుకోవాలి (కూరలో నీరు ఎక్కువగా పోస్తే రుచి వుండదు)

–కె సుభద్ర

పనసతొనల హల్వా

కావలసినవి : (గింజలు తీసేసినవి) 1 కేజి – పనసతొనలు, పావుకేజి బెల్లం లేక పంచదార, 2 సోలలు – నీళ్ళు, 100 గ్రా. మైదాపిండి, పావుకేజి – నెయ్యి, 50 గ్రా. కిస్‌మిస్, 50 గ్రా. జీడిపప్పు, 10 గ్రా. ద్రాక్ష. 6 ఏలకులు.

చేయు విధానం : పనసతొనల్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి, నీళ్ళుపోసి వుడకబెట్టాలి. గుజ్జులా అది వుడికాక బెల్లం లేక పంచదార అందులోవేసి బాగా తీగపాకం వచ్చేంతవరకు కలపాలి. మైదాపిండి కూడా ఇందులోనే వేసి వుండ కట్టకుండా బాగా కలపాలి కిస్‌మిస్, ద్రాక్ష, జీడిపప్పు నేతిలో దోరగా వేయించి, పాకంలో వేసేసి, ఏలకగుండ కూడా వేసి, నెయ్యి కాచి పాకాల మిశ్రమంలోపోసి కలపాలి. తర్వాత ఒక పళ్ళానికి కొంచెం నెయ్యి రాసి, అందులో అది గుమ్మరించేయాలి. ఒక గంట పోయాక ఆరాక దీసి చాకుతో నలుచదరంగా ముక్కలు కోసుకోవాలి. ఒక టిన్‌లో వేసి మూత పెట్టుకోండి. వీటి రుచి చాలా బాగుంటుంది. ఇవి పది రోజులు నిల్వవుంటాయి.


– ధరణీ ప్రగడ సుధాలహరి

ఫ్రూట్ హల్వా

కావలసిన వస్తువులు :– మామిడిపండ్లు మూడు, పనస తొనలు పది, అరటిపండ్లు ఆరు, చక్కెర 200 గ్రా, పాలు ఒక కప్పు, తగినన్ని జీడిపప్పు, ఎండు ద్రాక్ష, ఏలక్కాయలపొడి

తయారుచేయు విధము :– మామిడి పండ్లను, అరటిపండ్లను, పనస తొనలను సన్నని ముక్కలుగా తరగాలి. ఈ ముక్కలను ఒక పాత్రలో వేసి గరిటతో బాగా నలుపుతూ కలపాలి దీనికి పాలు, చక్కెర పోసి పొయ్యిపై పెట్టి గరిటతో కలుపుతూ వుండాలి. కొంత సేపటికి మిశ్రమం గట్టిపడటం ప్రారంభమవుతుంది. అప్పుడు నేతిలో వేయించిన జీడిపప్పు, ఎండుద్రాక్ష వేసి కలపాలి. తర్వాత హల్వావలె అయ్యాక ఏలక్కాయల పొడి వేసి బాగా కలిపి దించేయాలి. ఈ హల్వా చాలా రుచిగా వుంటుంది, బలవర్ధకమైనది.

– గార్లసరస్వతి.





గీత

ప్రతాప రవిశంకర్

ఆ రోజు మధ్యాహ్నం పోస్టులో ఒక ఉత్తరం వచ్చింది. పోస్ట్‌మేన్ చేతిలోనించి ఆ ఉత్తరాన్ని శారదే అందుకున్నది. ఆ సమయంలో తండ్రి ఇంట్లో లేడు. ఎక్కడికో వెళ్లాడు. తల్లి వంట గదిలో వున్నది.

గోడ దగ్గర మామిడిచెట్టుకింద నిలుచునే ఆ ఉత్తరాన్ని చదివింది శారద.

'మీ అమ్మాయితోపాటు అన్ని విధాలా మీ సంబంధం మాకు నచ్చింది. త్వరలో ముహూర్తాలకు ఏర్పాటు చేయండి.'

ఇలా వున్నది ఆ ఉత్తరంలో—

చదివిన తర్వాత శారద గుండె చిన్నగా అదిరింది. ఒక్క క్షణం ఆమెకేమీ అర్థం కాలేదు. ఒక రకంగా ఇది శారదకు సంతోష కరమయిన వార్త. అదే వార్త ఆమెకు బాగా విచారాన్ని కూడా కలిగించింది.

ఆశ్చర్యం!

ఓ వైపు వెలుగు—మరోవైపు చీకటి...

శారద—ఇరవైయేళ్ల వయసులో బంగారు రంగులో వున్నది. అందంతో పాటు ఆకర్షణ కూడా కలిగి వుంది. బియ్యే చదువుతోంది. అన్నీ వున్నాయి.

అందుకే ఆమె పెళ్లికొడుకు పంకజ రావుకు బాగా నచ్చింది. శారద ఒక్కర్తే కావటం వల్ల ఆమె తండ్రి ఇవ్వచూపిన కట్నం కూడా పంకజరావు తండ్రికి బాగా వచ్చింది.

అందుకే గ్రీన్ సిగ్నల్‌తో ఆ ఉత్తరం వచ్చింది.

మరో పరిస్థితుల్లో ఐతే— ఆ నిజం— నిజంగా తనకు తెలియకుండా వున్నట్లయితే శారద ఈ ఉత్తరం చదివి ఇలా దిగులుగా, భయంగా, బాధతో ఇలా ఉత్తరం చేత పట్టుకుని మామిడి చెట్టుకింద శిలలా నిల్చునేది కాదు.

ఒక్క పుదుట్ను ఇంట్లోకి పరుగు తీసేది...

భవిష్యత్తు గురించి వూహలతో ఏవో లోకాల్లో రంగురంగుల కలల్లో విహరించేది.

కాని దురదృష్టం...

ఆమెకు ఏడుపు వస్తోంది...

తల్లి బయటకు వచ్చి ఆ ఉత్తరం గురించి అడిగినప్పుడు బలవంతాన దుఃఖాన్ని అణగద్రొక్కుతూ చెప్పింది ఎక్కడినించో—

ఒక్క క్షణం ఆమె ముఖం సంతోషంతో వెలిగి ఆ తర్వాత ఆరిపోయింది.

అవును. అందర్లోనూ ఒక్కటే బాధ. ఆ నిముషంలో ఆమె తండ్రి అక్కడే వున్నా అటువంటి ఫీలింగ్‌నే కనబరిచేవాడు.

తల్లి మళ్లీ వంటగదిలోకి వెళ్లిపోయింది.

శారద అక్కడినించి కదల్లేదు. చేతిలో ఉత్తరాన్ని వదల్లేదు. వీస్తున్న గాలికి ఆమె చేతిలో ఉత్తరం అటూ ఇటూ కదులుతోంది—ఆమె మనసులో ఆలోచనల్లాగే...

ఎప్పుడో—

రెండేళ్ల క్రితం ఓ వ్యాధి గురించి డాక్టరు దగ్గరకు వెళ్లింది శారద.

అపడు ఆ డాక్టరు శారదను క్షుణ్ణంగా పరీక్షచేసి చెప్పిన విషయం శారద గుండెలమీద కొట్టిన ఇనుపదెబ్బ కాక మరేమిటి?

అంతా శూన్యమనిపించింది

"నిజమా డాక్టర్!" ఎప్పటికో అడిగాడు శారద తండ్రి.

"అవును. పిల్లలు పుట్టే అవకాశమే లేదు. వెరీఅన్‌లక్కీ"

ఆ తర్వాత మరో డాక్టరు.

ఏ డాక్టరు దగ్గరకు వెళ్లినా ఒక్కటే రికార్డు.

గుండె రాయి చేసుకున్నది శారద.

పెళ్లి చేసుకోకుండా వుంటే? పెళ్లి పిల్లల కోసమేనా? ఇలాంటివే ఎన్నో అనుమానాలు...

చెట్టుకు ఆనుకుని నిల్చున్నది శారద...

ఆలోచనలు ఆమెలో గజిబిజిగా కదులుతున్నాయి.

ఇప్పుడేమిటి చెయ్యడం?

తనలో వున్న లోపం ఆ పెళ్లికొడుక్కి తెలీదు.

తెలిస్తే? తనని చేసుకోటానికి ఒప్పుకుంటాడా? ఒప్పుకోక పోవచ్చు. జీవితంలో తన భార్యకు పిల్లలు పుట్టరనే విషయం తెలిసి ఎవరయినా పెళ్లి చేసుకుంటారా?

తల్లి—తండ్రి ఎప్పుడో తనకు వార్నింగ్ ఇచ్చారు. తను ఎటువంటి పరిస్థితుల్లోనూ తనని చేసుకోబోయే మనిషికి తన లోపం గురించి తెలియజెయ్యకూడదు.

వెయ్యి అబద్ధాలాడి ఓ పెళ్లి చెయ్యాలి.

తర్వాత తన గురించి తెలిస్తే?

అప్పటి కథ అప్పుడే...

ముందు తమ కూతురి పెళ్లి జరగాలి...

ఆలోచిస్తుంటే శారద అంతరంగం గట్టిగానే ఎదురు తిరిగింది.

ఏమయినా ఇది అన్యాయం!

తనక్కాబోయే భర్తను తను మోసం చెయ్యలేదు. తన లోపం ఆయనకు ముందుగానే తెలియజేయాలి.

ఓ నిర్ణయానికి వచ్చింది శారద.

మనవి

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

— సంపాదకుడు

గిఫ్ట్

తన ఫ్రెండ్ ఇంటికివెళ్తున్నట్టు తల్లితో చెప్పి పోస్టాఫీసుకు వెళ్లింది ఆమె. అక్కడి నించే పెళ్లికొడుక్కి తన గురించి వివరిస్తూ ఉత్తరం రాసింది.

ఇంటికి వచ్చేసరికి తండ్రి వచ్చాడు...

ఆ ఉత్తరాన్ని చదివి ఎంతో సంతోషాన్ని కనబరిచాడు.

"నాకు బాధగానే వుంది శారదా... ఒక్క కూతురివి. ఈ కారణంగా నీకు పెళ్లిచెయ్యకుండా జీవితాంతం ఇలాగే వుండటం మేము చూడగలమా ? పిల్లలు దేవుడిచ్చే వరం. ఆ వరాన్ని దేవుడు నీకు ఇవ్వలేదు— ఐనా ఎలాగైనా నీ పెళ్లి చెయ్యటం మా బాధ్యత. ఈ విషయంలో నువ్వు ఇంకేమీ మాట్లాడవు కదూ."

తండ్రి ఇలా అన్న తర్వాత శారద ఏమీ చెప్పలేక పోయింది.

ఆ రోజునే శారద తండ్రి పంకజరావు తండ్రికి ఉత్తరం రాశాడు.

*　　*　　*

శారద పేరుతో ఉత్తరం వచ్చింది. అప్పుడు కూడా ఆమె తండ్రి ఇంట్లో లేదు. తల్లి వంట గదిలో వున్నది.

కవరు విప్పింది శారద.

'డియర్ శారద ... మీ నిజాయితీ నన్ను ఎంతగానో ముగ్ధుడిని చేసింది. మీకు పిల్లలు పుట్టక పోతేనేం ? ఎవర్నయినా పెంచుకుని మన పిల్లలాగే ప్రేమించవచ్చు. ఏమయినా నాకు మీరే కావాలి. పిల్లలు లేకపోయినా మీ వల్ల నా జీవితం సుఖమయం అవుతుందని నమ్ముతున్నాను. మీరే నా లైఫ్ పార్టనర్.'

పంకజరావు ఉత్తరం శారదను ఆశ్చర్యపరచింది బాగానే...

అతను ఇలా ఉత్తరం రాస్తాడని ఆమె కొంచెం కూడా వూహించలేదు. అందువల్లనే ఆమె అతనిపట్ల గౌరవాన్ని మరింత పెంచుకుంది.

> **వయసుతో పనిలేదు !**
>
> సెక్సుకు వయసుతో పని లేదని, వృద్ధాప్యంలో సెక్సు సాధ్యమేకాక, కోరదగినదని పశ్చిమ జర్మనీ గైనకాలజిస్టు ఉల్ఫ్‌గాంగ్ క్రైరక తెలియచేశారు. వృద్ధాప్యంలో సెక్సు లేకపోవడానికి కారణం కోరిక లేకకాదు, ఇద్దరి మధ్య అవగాహన లేకపోవడమేనని ఆయన తెలియజేశారు. వృద్ధాప్యంలో సెక్సు [illegible]ంతోష ప్ర టనకు, ఆత్మ స్థైర్యానికి చిహ్నమని, యిద్దరూ 60 లేక 70 సంవత్సరములు పైబడిన వారైనా ఫర్వాలేదని ఆయన తెలియచేసారు. అంతేగాక, గుండె జబ్బులున్న వాళ్ళు కూడా లైంగిక క్రియల్లో పాల్గొన వచ్చునని ఆయన తెలియచేశారు.

ఇప్పుడు శారద హృదయం బాగా తేలికయింది

మరో మనిషిని—తన జీవితాన్ని పంచుకునే వ్యక్తిని వంచిస్తున్నాననే భావనలేదు.

కొన్ని రోజులకు — పంకజరావుతో శారద పెళ్లి జరిగింది...

మొదటి రాత్రి శారద తన భర్తపట్ల కృతజ్ఞతను ఇలా వెల్లడించుకున్నది :

'మీకెలా కృతజ్ఞత తెలియ జేసుకోవాలో తెలీడంలేదు. నా దృష్టిలో మీరు దేవుడు. నాలోవున్న లోపం తెలిసి కూడా నన్ను చేసుకున్నారంటే నిజంగా అది నా అదృష్టం.'

శారద ఈ డైలాగ్స్ చెప్పినప్పుడు పంకజరావు గిల్టీగా ఫీలయ్యాడు. అతని తల వాల్చుకు పోతున్నట్టు అనిపించింది కూడా — తన భార్యకు వున్న నిజాయితీ తనకు లేదని అనుకున్నాడు. కనీసం అప్పుడయినా తన లోపాన్ని ఆమెకు చెప్పకపోవటం అన్యాయమనే అనుకున్నాడు. ఏమయినా— ఇద్దరిలో వున్న లోపమూ ఒక్కటే !

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna

హైదరాబాద్ నోట్ బుక్

తిరుమల రామచంద్ర

ప్రాంతీయ భాషలలో చెక్కులు :

ఇకమీద బ్యాంకు చెక్కులూ, డ్రాఫ్టులూ ప్రాంతీయ భాషలోనే వుంటాయి. ఐదవ తరగతి తెలుగు చదివినవారు కూడా ఎలాటి ఇబ్బందీ లేకుండా, ఎలాటి మోసానికీ గురికాకుండా లావాదేవీలు జరుపవచ్చు. భారత రిజర్వు బ్యాంకుకు సంబంధించిన అధికార భాషా సాధన సంఘం జూన్ 21వ తేదీన ఇక్కడ జరిపిన 17 వ సమావేశంలో ఈ నిర్ణయం చేసింది. ఈ సమావేశానికి భారత రిజర్వు బ్యాంకి ప్రధానాధికారి శ్రీయు. కె. శర్మ అధ్యక్షత వహించగా దేశంలోని 28 జాతీయ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఆతిదేయంగావున్న ఆంధ్ర బ్యాంకు చెయిర్మన్ శ్రీ కె.జి.కె. మూర్తి ప్రసంగిస్తూ, రాష్ట్రంలోను, ఇతరత్రానువున్న ఆంధ్ర బ్యాంకి శాఖా కార్యాలయాలలో హిందీని విస్తరింప చేయడానికి తీసుకున్న చర్యలను వివరించారు. తమ బ్యాంకు ఋణ పత్రాలను, చెక్కు బుక్కులను ఇతర పత్రాలను హిందీలోను, తెలుగులోను ఇది వరకే ప్రచురించిందని ఆయన తెలిపారు. కేంద్ర ఆర్థికశాఖ హిందీ అధికారి శ్రీ వి. డి. శర్మ ఆంధ్ర బ్యాంకులో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన బ్యాంకు ఉద్యోగులకు నగదు బహుమతులు మాత్రమేకాక ఇతర ప్రోత్సాహకర సౌకర్యాలూ వుండగలవన్నారు.

డొనేషన్ల నిషేధం వుత్తరువు :

జూన్ 23, 24 తేదీలలో జరిగిన రాష్ట్ర జిల్లా విద్యాధికారుల సభ ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ ప్రసంగిస్తూ, విద్యా సంస్థలు క్యాపిటేషన్ ఫీజు, డొనేషన్లు స్వీకరించడాన్ని నిషేధిస్తూ త్వరలో ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయ నున్నామని తెలిపారు. ఈ ఉత్తర్వు వచ్చేలోగా ఏ విద్యాసంస్థయినా డొనేషన్లు, క్యాపిటేషన్‌ఫీజు వసూలు చేసినట్టు రుజువయితే వడ్డీతో సహా వాపసు చేయిస్తామని ఆయన గట్టిగా చెప్పారు. రాష్ట్రంలో తొలి ఆశ్రమ డిగ్రీ కళాశాల ఈ విద్యాసంవత్సరంనుంచి అవతరించనున్నదని, ఇంటర్ మీడియేట్ రెండసంవత్సరం పరీక్షా ఫలితాలలో రాష్ట్రం మొత్తంమీద ప్రథమస్థానం సంపాదించిన విజయపురి సౌత్ జూనియర్ కళాశాలనే ఆశ్రమ డిగ్రీ కళాశాల స్థాయికి పెంచుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో ఒకఆశ్రమ పాటశాలను కొత్తగా ఈ విద్యా సంవత్సరంనుంచి ప్రాంభించనున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలోను సామాజిక విద్యా కేంద్రం స్థాపిస్తామని, ఈ కేంద్రంలో చదువుకొన్నవారు విద్యార్థులకు స్వచ్ఛందంగా విద్యా బోధ చేయవచ్చని విద్యామంత్రి డాక్టర్ కేశవరావు తెలిపారు.


ఉపాధ్యాయుల, విద్యాధికారుల సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయుల, విద్యాధికారుల, శాసనసభశాసన మండలి ప్రతినిధులతో ఒక సంయుక్త మండలిని నియమించనున్నట్లు ఆయన తెలిపారు. డొనేషన్ల విషయం రుజువు కావడమంటే గగనమే. ఈ సందర్భంలో ఒక ప్రాచీనోదంతం జ్ఞాపకం వస్తున్నది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శ్రీ అవినాశలింగం చెట్టియార్ విద్యామాత్యులుగా వున్న రోజులు. మద్రాసుఉత్తర భాగం ఆంధ్రరాష్ట్రంలో చేరాలని తెలుగువారు ఆందోళన జరుపుతున్న సమయం. తెలుగువారు హక్కులను మొగ్గలోనే తుంచి వేసే పద్ధతిని అనుసరించింది అప్పటి మద్రాసు మంత్రివర్గం. తెలుగువారికి ప్రభుత్వ విద్యా సంస్థలు సీట్లు ఇవ్వవద్ద'ని సంస్థల అధినేతలకు మూజువానీగా ఉత్తరువులుజారీఅయ్యాయి. అందువల్ల అధినేతలు సీట్లు అయిపోయాయని అంటూ అభ్యర్థుల దరఖాస్తులను తీసుకోడానికి నిరాకరించేవారు. దరఖాస్తుల నమోదే వుండేది కాదు. విద్యామంత్రేమో విధాన సభలో తెలుగువారి నుంచి దరఖాస్తులు రాలేదంటూ ప్రకటనలు చేసేవారు. ఈవిధంగా పకడ్‌బందీగా జరిగేది వ్యవహారం. దీనికి రుజు వేమిటి? అప్పుడు ప్రతి తెలుగు తల్లి దండ్రులూ అనుభవించిన బాధ ఇది. ఎలా రుజువు చేయగలరు ? తెలివి తేటలు మితిమీరిన ఈకాలంలో రుజువులు, ప్రమాణాలు సంభవంగాదు. కనుక చట్టాలు, జీ.వో.లు రుజువు ప్రూపుగా ఉండాలి.

శ్రీ ఎన్. టి. ఆర్. రాష్ట్ర పర్యటన :

తెలుగుదేశం పార్టీ ప్రతినిధి జూన్ 24 న పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్ టి.రామారావు మూడు రోజులపాటు రాయలసీమ జిల్లాలో జరిపిన పర్యటన విజయవంతంగా సమాప్తమైందని అన్నారు. పర్యటన ముగించి జూన్ 24 న వారంతా హైదరాబాదు తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో పోలీసులు చక్కని ఏర్పాట్లు చేశారనీ, రాయలసీమ ప్రజలు శ్రీ రామారావుకు బ్రహ్మాండమైన స్వాగత సత్కారాలు జరిపారని ఆయన తెలిపారు. కడపలో 300 మంది ముస్లింలు తెలుగుదేశంలో చేరారని, అనంతపురం జిల్లాలో అనుకున్న దానికంటే కొన్ని గంటలు ఆలస్యంగా శ్రీ రామారావు కార్యక్రమం ప్రారంభమయినా, జనం విసుగులేక వేచి వున్నారని, అనంతపురంలో జరిగిన ప్రజల ప్రదర్శనం ఈమధ్య జరుగలేదని ఆయన అన్నారు. శ్రీ సుంకు ఒలరాం శ్రీ రామారావుకు 15 వేల రూపాయల నిధి సమర్పించడమే కాక, వికలాంగుల సహాయానికి 10 వేల రూపాయల నిధిని ఏర్పాటు చేశారు.

సంజయ వనం :

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం జూన్ 23 న గాంధీ భవన్‌లో జరిగిన సంజయ ద్వితీయ వర్థంతి సభలో ప్రసంగిస్తూ, నాగార్జునసాగర్ సమీపంలో 35 ఎకరాల భూమిలో సంజయ స్మారకవనం ఏర్పాటు చేసా మన్నారు. శ్రీ సంజయ గాంధీ గొప్ప దూర దృష్టి గలవారని, ప్రభుత్వంలోని లోపాలను ఇందిరా యువజన కాంగ్రెస్



గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు తిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది. —సం.

హైదరాబాద్ నోట్ బుక్

నభ్యులు ఎత్తిచూపాలని సూచించారని ముఖ్యమంత్రి అన్నారు. యువకులు రాజకీయాలలో ఐక్యం చేసుకోక సంజయగాంధీ ఆదర్శాల సాధనకు ప్రయత్నించాలని ఆయన కోరారు. కేంద్ర పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ ఎన్.డి. తివారీ ప్రసంగిస్తూ, శ్రీ సంజయ గాంధి మాటలకన్నా చేతలకు ప్రాధాన్య మిచ్చే వారని, దేశాన్ని దుర్బలం చేసే దురాచారాలను రూపు మాపవలసిందిగా ఆయన యువకులను ఉద్బోధించారని, ప్రకృతి సంపదను కాపాడాలని కూడా ఆయన ఆశించారని శ్రీ తివారీ అన్నారు. ఇందిరా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు ప్రసంగిస్తూ, సంజయ వనానికి 50 ఎకరాల భూమి కావాలన్నారు. కేవలం వాగ్దా



ఇటీవల విజయవాడలో శ్రీ నాట్యకళా నిలయం ప్రారంభోత్సవ సందర్భంగా అంబ ప్రార్థన, తిల్లానా, అర్ధనారీశ్వర (నృత్య రూపకంలో పార్వతిగా) నృత్య ప్రదర్శన చేసే మోమెంటో నందుకున్న చి. పి. వి. కాత్యాయనీదేవి.

నాలు పనికి రావని ప్రజలు గ్రహించాలని, భూమి దురాక్రమణదారులైన మంత్రులపై తగిన చర్య తీసుకొని పార్టీ ప్రతిష్ఠను కాపాడాలని ఆయన కోరారు. శాసనసభ్యులు ఎన్నికలకు ముందు వోట్ల కోసం తమ నియోజకవర్గాలకు వెళ్ళడం కాక, తరచు తమ నియోజకవర్గంలో పర్యటించాలని ఆయన కోరారు. ఇందిరా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరావు, మంత్రులు శ్రీయుతులు బాగారెడ్డి, వెంకటస్వామి, అగిసెం వీరప్ప మున్నగు వారూ శ్రీ సంజయ గాంధీని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ ఘౌస్ మహమ్మద్ మృతి :

ఒకప్పుడు జాతీయ టెన్నిస్ ఛాంపియన్ శ్రీ ఘౌస్ మహమ్మద్ ఏప్రిల్ 22న మరణించారు. ఈయన చాలా కాలంగా వ్యాధిగ్రస్తులై ఉన్నారు. ఈయన వయస్సు 70 సంవత్సరాలు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈయన చికిత్స కోసం ప్రధాని జాతీయ సహాయనిధి సహాయం చేసింది. ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి పది వేల రూపాయలు విరాళమిచ్చింది. రామనాథన్, కృష్ణన్, విజయ అమృతరాజులు టెన్నిస్ రంగంలో ప్రవేశించకముందు టెన్నిస్‌లో భారతదేశమంతటా మారు మ్రోగిన పేరు ఘౌస్ మహ్మద్‌ది. నిజానికి భారత దేశాన్ని ప్రపంచ టెన్నిస్ రంగానికి ఎక్కించిన ఘనత ఘౌస్ మహమ్మద్‌ది. 1930 దశకంలో వింబుల్డన్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు వచ్చిన తొలి భారతీయుడు ఘౌస్ మహ్మద్. ఈయన వింబుల్డన్ పోటీలలోను, డేవిస్‌కప్ పోటీలలోను నైపుణ్యంతో ఆడేవాడు. జాతీయస్థాయిలో ఈయన బ్యాక్‌హాండ్ చాల ప్రశంస పొందింది. ఘౌస్ మహ్మద్ భారత టెన్నిస్ సువర్ణారుణోదయాన్ని ఆలపించిన తొలి వైతాళికుడు. కాలం గడిచిన కొద్దీ భారతదేశం టెన్నిస్ రంగంలో గడిస్తున్న వైభవాన్ని తిలకించిన అదృష్టవంతుడు. ఘౌస్ ఉల్లాసంగా కాలం గడిపే వ్యక్తి. అలాటివాడు దీర్ఘ వ్యాధి గ్రస్తుడయ్యాడు. ఈయన మరణం వల్ల గొప్ప క్రీడాకారునే కాక, సహృదయుణ్ణి, జీవితాన్నే క్రీడగా భావించే తత్త్వవేత్తను కోల్పోయాము. ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎస్ ఇంద్రసేన్‌రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ ఘౌస్ మహమ్మద్ మరణానికి సంతాపం ప్రకటించారు.

ఉపశ్రుతి :

ఈ కబ్జాల వ్యవహారం చివరకు గజశ్రద్ధ అవుతుందేమోనండీ!—అన్నారు ఒక ప్రజా సేవకుడు నాతో. ఏమిటది?—అన్నాను. మా నాన్నగారు ఒక కథ చెప్పేవారు. ఏనుగు ఇంత పెద్దది గదా! ఇది ఆసనం విడిస్తే ఏ వూళ్ళు కొట్టుకు పోతాయో అని భయపడ్డారట జనం. అలాటిదేమీ జరుగకపోగా తుస్సుమన్నదట ఏనుగు. దానికే గజశ్రద్ధ అని నామధేయం—అన్నాడు ఆ ప్రజా సేవకుడు.


సోమేశ్వర్
సీట్లకోసం పాట్లు
యిటు మా వారి సీటు కోసం- అటు మా బాబిగాడి స్కూలు సీటు కోసం- ఒకటే హైరానా పడుతున్నాం! పిన్నిగారూ!!
అతికష్టం మీద- అమ్మని చలవ వల్ల మీకు సీటు దొరుకు-తుంది గానీ.. స్కూలు సీటు మీ వాడి మడుకు..
మన్న సుబ్బారావ్ పార్టీ యిస్తున్నాడు! లాటరీ గానీ తగిలిందేవిటి...?!
అదేం కాదు వాళ్ళ పిల్లాడికి స్కూల్లో సీటు- దొరికిందిట
రికమండ్ చేస్తేగానీ మీ వాడికి సీటు రాదంటున్నారు... యింతకూ మీ వాడు ఏం చదువుతున్నాడు...?
ఆ...ఎల్. కే. జీ... సార్!
అసలే నా సీటే వుంటుందో వూడుతుందో తెలియని పరిస్థితిలో నేవుంటే- మీవాడి స్కూలు సీటు రికమండేషన్ కోసం వచ్చారా?
మన బాబి గాడికి స్కూల్లో సీటు ముందు వస్తుందో- మీకు ఆ పార్టీలో ముందు సీటు- దొరుకుతుం-దో చూద్దాం



కావాలి నాకపుడు టోస్టెడ్
పొగాకు కమ్మదనం.

టోస్టెడ్ రుచి ఇపుడు మరింత
మృదువు. నాకలాగే ఇష్టం మరి!



ప్రపంచమంతటా లక్షలాది మంది ఆనందించే టోస్టెడ్ పొగాకు కమ్మని రుచిని మీరుకూడా ఆస్వాదించండి. ఇప్పుడు ఘాటు లేకుండా మరింత మృదువుగా చేయబడి మీ పొగ-త్రాగే ఆనందం కోసం చార్‌మీనార్ ఫిల్టర్‌లో మేళవించబడింది.

చార్‌మీనార్ ఫిల్టర్

CHARMINAR
FILTER

STATUTORY WARNING:
CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

చట్టబద్ధమైన హెచ్చరిక:
సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం

మెయిన్ డీలరు : బత్తిని రాఘవయ్య ఒంగోలు 523301

Contract-CF-4 AC-TL